www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 21-12-2024 | సంపుటి : 21 | సంచిక : 93 | పేజీలు : 12 + 12, వెల : రూ. 7/-

Published from , Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

త్వరలోనే ఉచిత బస్సు

## ప్రయాణ సౌకర్యం

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**అమరావతి :** త్వరలో మహిళలకు ఉచిత బస్ సదుపాయం కల్పిస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రకటించారు. ప్రజలకు అందుబాటులో ఏపీఎస్ఆర్టీసీ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని వ్యాఖ్యానించారు.

➤ మిగతా 2వ పేజిలో..

## ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేయనున్న ఫిజిక్స్ వాలా, టీబీఐ

- మంత్రి నారా లోకేశ్ నివాసంలో ఒప్పందాలపై సంతకాలు
- ఉన్నత విద్య ఆధునీకరణకు టీబీఐతో ఒప్పందం



**అమరావతి :** అధునాతన సాంకేతిక ఆవిష్కరణల కేంద్రంగా ఎదిగేందుకు అడుగులు వేస్తున్న ఆంధ్రప్రదేశ్ లో డీప్–టెక్ ను అభివృద్ధి చేయడంలో భాగంగా ఏపీ ప్రభుత్వం రెండు ప్రధాన సంస్థలతో కీలక ఒప్పందాలు చేసుకుంది. రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఈ రెండు ఒప్పందాలు జరిగాయి. ఫిజిక్స్ వాలా ఎడ్యుటెక్ కంపెనీ తన పరిశ్రమ భాగస్వామి అమెజాన్ వెబ్ తో కలిసి ఆంధ్రప్రదేశ్ లో ఏఐ–ఫోకస్డ్ ఫస్ట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్ ... యూనివర్సిటీ ఆఫ్ ఇన్నొవేషన్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది.

➤ మిగతా 2వ పేజిలో..

11 మంది సజీవ

## దహనం

- రాజస్తాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం
- గ్యాస్ ట్యాంకర్‌ను ట్రక్కు ఢీకొనడంతో పేలుడు
- అగ్నికి ఆహుతి అయిన 40 వాహనాలు



➤ మిగతా 2వ పేజిలో..

శబరిమల మండల పూజకు

## ఏర్పాట్లు పూర్తి

- డిసెంబరు 26న సన్నిధానంలో ప్రత్యేక పూజ
- భారీగా భక్తులు వచ్చే అవకాశం!



## జేపీసీకి జమిలి బిల్లు

లోక్‌సభలో తీర్మానం ఆమోదం



**న్యూఢిల్లీ:** ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహించే అంశంపై రూపొందిన జమిలి బిల్లును పార్లమెంటరీ స్థాయి సంఘానికి పంపాలని శుక్రవారం లోక్‌సభ తీర్మానం పాస్ చేసింది. సభను నిరవధికంగా వాయిదా

➤ మిగతా 2వ పేజిలో..



సెంటు భూమి కబ్జా చేసినా

# తాట తీస్తాం

భూములు కబ్జా చేయకుండా కొత్త చట్టం తెచ్చాం

- భూ కబ్జాలు, మోసాలు, బెదిరింపులు చేస్తే కఠిన శిక్షలు
- రెవెన్యూ సదస్సులో సీఎం చంద్రబాబు హెచ్చరిక
- ధాన్యం సేకరణలో తేడాలు రావద్దని సూచన

సెంటు భూమి కబ్జా చేసినా తాట తీస్తాం.. జాగ్రత్తగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. కృష్ణా జిల్లా ఈడ్పుగల్లులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సీఎం మాట్లాడారు. ఇతరుల భూములు కబ్జా చేయకుండా కొత్త చట్టం తెచ్చామని, భూ కబ్జాలు, మోసాలు, బెదిరింపులు చేస్తే కఠిన శిక్షలు ఉంటాయని స్పష్టం చేశారు. 'మీ తాత, తండ్రుల కష్టార్జితం మీకే దక్కాలి. కబ్జా చేయాలనుకున్న భూమి కనిపిస్తే చాలు.. జైలు గుర్తుకు రావాలి. తప్పుడు సర్వేలు జరిగాయని లక్షల మంది ఫిర్యాదు చేశారు. సర్వే వల్ల సెంటు, రెండు సెంట్ల భూమి పోయిందని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. భూమి గురించి వచ్చే ప్రతి ఫిర్యాదునూ పరిష్కరిస్తాం. భూమి కొలతల్లో తేడాలు, సర్వే నెంబర్లలో తేడాలు పరిష్కరిస్తాం. వారసుల పేర్లు సరిగా ఉండేలా చూస్తాం. అన్నీ సరిచేసి మీకు పట్టాదారు పాస్‌బుక్ ఇస్తాం. పట్టాదారు పాస్‌బుక్‌లో క్యూఆర్ కోడ్ ఇస్తాం. అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నాం.

2

**విజయవాడ, (నినాదం న్యూస్) :**ఇప్పటి వరకు 95,200 పిటిషన్లు వచ్చాయి. జనవరి 9 వరకు రెవెన్యూ సదస్సులు జరుగుతాయి. సదస్సుల్లో ఇప్పటి వరకు 3లక్షల మంది పాల్గొన్నారు' అని సీఎం తెలిపారు. ఇదిలావుంటే ధాన్యం సేకరణలో ఎక్కడా తప్పు జరగడానికి వీల్లేదని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. గంగూరు, ఈడ్పుగల్లు గ్రామాలకు వెళ్లారు. గంగూరు రైతు సేవా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. తేమశాతం నిర్ధరణ చేసే మిషన్ పనితనంపై ఆరా తీశారు. సిబ్బంది, రైతులు, అధికారులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఐవీఆర్ఎస్ ద్వారా రైతుల నుంచి తానే అభిప్రాయాలు సేకరిస్తానని చెప్పారు. అధికారుల నుంచి తనకు కావాల్సింది డాక్యుమెంటేషన్ కాదని పేర్కొన్నారు. రైతులకు సేవ చేసే విషయంలో ఇంప్రూవ్‌మెంట్ కనిపించాలని చెప్పారు. ఎక్కడ తప్పు జరిగినా కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. తేమ శాతం, ఇతరత్రా అంశాల్లో కచ్చితత్వం ఉండాలని ఆదేశించారు. రైతులకు ఐవీఆర్ఎస్‌పై స్వయంగా అవగాహన కల్పించారు.. దాని ద్వారా ఫీడ్‌బ్యాక్ పంపాలని సూచించారు. తేమశాతంలో సేవాకేంద్రం వద్ద ఎంత రీడింగ్ వస్తే మిల్లు వద్ద కూడా అంతే రీడింగ్ రావాలని..

## ఆకస్మిక తనిఖీలు చేస్తా..

- బియ్యం అక్రమ రవాణాను అరికడతాం
- బియ్యం స్మగ్లింగ్, రీసైక్లింగ్‌పై కఠినంగా ఉంటాం
- త్వరలో రైతులకు అందుబాటులోకి సైలోస్ సిస్టమ్
- ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడి





గిరిజన గ్రామాలకు

# మహర్దశ

- డోలీ బాధల నుంచి విముక్తి
- పలు గ్రామాలకు రోడ్డు సౌకర్యం
- రూ.36.71 కోట్ల వ్యయంతో, 39.32 కి.మీ. మేర రోడ్లు
- శంకుస్థాపన చేసిన డిప్యూటి సిఎం పవన్
- గిరిజన ప్రాంతాల్లో పర్యటించి సమస్యలపై చర్చ

**పార్వతీపురం:** గిరిజన ప్రాంతాలకు మహర్దశ దక్కింది. తరచూ డోలీలో ప్రయాణించే ప్రమాదం నుంచి బయటపడనున్నారు. రాష్ట్ర ప్రజల కష్టాలు తీరాలని తిరుపతి కొండ ఎక్కినప్పుడు మొక్కుకున్నానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు నియోజకవర్గం మక్కువ మండలం పనసభద్ర పంచాయతీ బాగుజోల గ్రామంలో ఆయన పర్యటించారు. గిరిజన ప్రాంతాల్లో స్వయంగా పర్యటించిన పవన్.. ప్రధాన మార్గం నుంచి బాగుజోల గ్రామానికి నడిచి వెళ్లారు.. గిరిజనుల కష్టాలను స్వయంగా చూసి తెలుసుకున్నారు.. గిరిజనులకు డోలీ మోతలు తప్పేలా కొత్త రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు.. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అనంతరం నూతన రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. కూటమి ప్రభుత్వం గిరిజన గ్రామాల్లో సుమారు

➤ మిగతా 2వ పేజిలో..

## అంబేడ్కర్‌ను అవమానించింది కాంగ్రెస్

- ఇప్పుడేమో లేని ప్రేమ ఒలకబోస్తోంది
- మంత్రి సత్యకుమార్ ఘాటు విమర్శలు

**విజయవాడ:** అంబేడ్కర్‌ను అవమానించిన కాంగ్రెస్ ఇప్పుడు డ్రామాలు ఆడుతోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. దేశంలో కాంగ్రెస్ చేసినన్ని అరాచకాలు ఇంకెవ్వరూ చేయలేదన్నారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా రాజ్యాంగ బద్ధంగా పార్లమెంట్ సమావేశాలు జరుగుతాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రతిపక్షాలు పార్లమెంట్‌లో సమయాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు ఉన్నట్టుండి రాజ్యాంగం, అంబేద్కర్ మీద ప్రేమ పుట్టుకు వచ్చిందని విమర్శించారు. శుక్రవారం విజయవాడలో మంత్రి సత్యకుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. రాజ్యాంగంలో 24వ సవరణ తీసుకువచ్చి ప్రజలకు ఉన్న ప్రాథమిక హక్కులు హరించే విధంగా కాంగ్రెస్ పాలన చేసిందని అన్నారు. రాజ్యాంగాన్ని

➤ మిగతా 2వ పేజిలో..



మహిళల సంక్షేమం కోసమే

## చట్టాలు

- భర్తలను బెదిరించడానికి కాదు
- కుటుంబానికి బలమైన పునాదిగా వివాహ వ్యవస్థ
- సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:** వివాహ వ్యవస్థను హిందువులు పవిత్రమైనదిగా, కుటుంబానికి బలమైన పునాదిగా భావిస్తారని సుప్రీంకోర్టు పేర్కొంది. అది వ్యాపార సాధనం కాదని తెలిపింది. మహిళల సంక్షేమం కోసమే ప్రభుత్వాలు కఠినమైన చట్ట నిబంధనలను రూపొందించాయని వ్యాఖ్యానించింది. అంతే కానీ భర్తలను



2

బంగాళాఖాతంలో కొనసాగుతున్న

## తీవ్ర అల్పపీడనం

- ఉత్తర- ఈశాన్య దిశగా వాయుగుండంగా కదిలే అవకాశం
- రానున్న 24 గంటల్లో భారీ వర్షాలు



**అమరావతి:**పశ్చిమ మధ్య- ఉన్న నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. రానున్న 12 గంటల్లో ఉత్తరం వైపు కదులుతూ పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. తదుపరి 24 గంటల్లో

➤ మిగతా 2వ పేజిలో..

విద్యార్థులతో సరదాగా

## కాసేపు...

- కాలేజీ డేస్.. వ్యక్తిగత విషయాలు పంచుకున్న నారా భువనేశ్వరి
- విద్యార్థుల ముఖాముఖిలో నారా భువనేశ్వరి



**కుప్పం:**ఏపీ సీఎం చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి విద్యార్థులతో ముఖాముఖి సందర్భంగా ఇచ్చిన సమాధానాలలో కాసేపు సరదాగా, కాసేపు సీరియస్‌గా, ఇంకాసేపు గంభీరంగా ఆమె చాలా అంశాలు ప్రస్తావించారు. మిమ్మల్ని చూస్తుంటే నాకు నా కాలేజ్ డేస్ గుర్తుకొస్తున్నాయి. నేనూ మీలాగే సరదాగా ఉండేదాన్ని. కానీ చదువుకుంటుండగానే నాకు చంద్రబాబుతో పెళ్లయిపోయింది. ఆ వయసులో నాకు ఏమీ తెలియదు. అయినా నామీద నమ్మకంతో నా భర్త చంద్రబాబు హెరిటేజ్ ఎండీని చేశారు. ఛాలెంజ్‌గా తీసుకుని పనిచేశా. ఇప్పుడీ స్థితికి చేరుకున్నా. ఎవరైనా సరే, కష్టపడనిదే విజయం ఊరికే రాదు. నా హీరో చంద్రబాబు. ఆయన విజనరీ నాకు ఆదర్శం. భార్యాభర్తల్లో ఎవరైనా ఎదగాలంటే ఎవరో ఒకరు

➤ మిగతా 2వ పేజిలో..

కొరియర్‌లో

## డెడ్‌బాడీ

పశ్చిమగోదావరి జిల్లాలో కలకలం



2

**పశ్చిమగోదావరి:** పశ్చిమగోదావరి జిల్లాలో ఓ పార్సిల్ కలకలం సృష్టించింది. సాధారణంగా పార్సిల్‌లో ఏమైనా వస్తువులు వస్తాయి కానీ పశ్చిమగోదావరి జిల్లాలోని ఉండి మండలం గండిలో మాత్రం

# గిరిజన గ్రామాలకు మహర్దశ

రూ.36.71 కోట్ల వ్యయంతో, 39.32 కి.మీ. మేర నూతన రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు.. తద్వారా 55 గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. 2017 పోరాట యాత్ర సమయంలో గిరిజన ప్రాంతాల్లో పర్యటించినప్పుడు కొన్ని సమస్యలు చూశానని పవన్ తెలిపారు. తాగునీరు, రహదారులు లేక గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.500 కోట్లతో రుషికొండ ప్యాలెస్ కట్టారు గానీ.. ఇక్కడ రోడ్లు మాత్రం వేయలేకపోయారని వైకాపా పాలనను విమర్శించారు. గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పవన్ అన్నారు. కూటమి ప్రభుత్వం వద్ద డబ్బు లేకపోయినా గిరిజన ప్రాంతాల్లో రహదారులు నిర్మిస్తున్నట్లు చెప్పారు. సుందరమైన జలపాతాలు ఉన్న ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసుకోవాలన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పర్యటనలో ఉన్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. తన అభిమానులకు స్వీట్ వార్నింగ్ ఇచ్చారు..అయితే, ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతుండగా.. ఓజీ.. ఓజీ.. అంటూ ఆయన అభిమానులు నినాదాలు చేశారు.. వెంటనే వారికి స్వీట్ వార్నింగ్ ఇచ్చిన ఆయన.. ఓజీ.. ఓజీ.. అని అరవకండి.. నన్ను పని చేసుకోనివ్వండి అని సూచించారు.. నేను డిప్యూటీ సీఎంను అయినా.. ఇంకా సీఎం సీఎం అని అరుస్తున్నారు.. ఇది సరైంది కాదని హితవు చెప్పారు.. ఇక, తిరుబాటును, భాషను నేర్పించిన నేల ఇది.. మీరు సినిమాల మోజులో పడి? హీరోలకు జేజేలు కొట్టడం కాదు.. మీ జీవితాల మీద దృష్టి పెట్టండి అని సూచించారు.. ఇక, మాట్లాడితే అన్నా మీసం తిప్పు.. మీసం తిప్పు అంటారు.. నేను మీసం తెప్పితే రోడ్ల పడవు చాతీ మీద కొట్టుకుంటే రోడ్లు పడవు.. నేను ప్రధాని, ముఖ్యమంత్రి దగ్గరకు వెళ్లి చెబితే రోడ్లు పడతాయి.. అందుకే నన్ను పని చేయనివ్వండి అంటూ విజ్ఞప్తి చేశారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. 2019లో నన్ను గెలిపించలేదు? పరీక్షించారు నిలబడతాడో లేదో అని.. అది మంచిదే అన్నారు.. రోడ్ల నిర్మాణంలో క్వాలిటీ ఉందో మీరు చెక్ చేస్తూ ఉండాలి.. గొడవ పెట్టుకోండి అని సూచించారు.. డోలిలో గర్భిణీలు చనిపోతే నా చెల్లి, అక్క చనిపోయినంత బాధపడే వాడిని అంటూ గుర్తుచేసుకున్నారు పవన్ కల్యాణ్..

## త్వరలోనే ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం

ద్వారకా బస్ స్టేషన్‌లో ఏపీఎస్ఆర్టీసీ డోర్ డెలివరీ సర్వీస్‌ను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... కార్గో సర్వీస్‌ను డోర్ డెలివరీ ప్రారంభించటం సంతోషంగా ఉందని చెప్పారు. గ్రామాల నుంచి నగరాలకు అనుసంధనం చేసే ఘనత ఏపీఎస్ఆర్టీసీ సొంతమన్నారు. ప్రజలకు సేవ చేసే సిబ్బంది మరింత చేరువ కావటానికి డోర్ డెలివరీ సేవలు ప్రారంభించినట్లు తెలిపారు. సంస్థలో పని చేసే వారికి మంచి ఫలితాలు అందించేందు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. భారత్ దేశంలో నంబర్ వన్‌గా ఏపీఎస్ఆర్టీసీను నిలబెడతామని చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో మంచి బస్సులను ప్రయాణికుల కోసం సిద్ధం చేశామన్నారు. కొద్ది రోజుల్లో 500 కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ప్రయాణికుల భద్రతకు ఏపీఎస్ఆర్టీసీ ముందు ఉంటుందని అన్నారు. కష్ట నష్టాలు ఉన్న ఏపీఎస్ఆర్టీసీ నడుస్తూనే ప్రజలకు సేవ చేస్తూ ఉంటుందని వివరించారు. జగన్ ప్రభుత్వంలో ఆర్టీసీ భూములు అన్యాక్రాంతం జరిగాయని ఆరోపించారు. ఆక్రమణలకు గురైన ఏపీఎస్ఆర్టీసీ భూములు వెనక్కి తీసుకుంటామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

# కొరియర్‌లో డెడ్‌బాడీ

ఓ పార్సిల్‌లో మృతదేహం వచ్చింది. ఇది చూసిన వారు తీవ్ర భయాందోళలనకు గురయ్యారు. వివరాల్లోకి వెళ్తే.. గండిలో పార్సిల్‌గా ఓ వ్యక్తి డెడ్ బాడీ వచ్చింది. జగనన్న కాలనీలో ఇంటిని నిర్మిస్తున్న సాగి తులసి అనే మహిళకు ఈ పార్సిల్ వచ్చింది. ఇంటి సామగ్రితో పాటు పార్సిల్‌గా ఓ వ్యక్తి డెడ్‌బాడీ రావడంతో తీవ్ర సంచలనంగా మారింది. ఈ పార్సిల్ రాజమండ్రి క్షత్రియ పరిషత్ నుంచి వచ్చినట్లు సమాచారం. సాగి తులసి నిర్మిస్తున్న ఇంటికి సామగ్రిని రాజమండ్రి క్షత్రియ పరిషత్ నిర్వాహకులు సరఫరా చేస్తుంటారు. ఆ మహిళకు ఇంటి సామాన్లను ఓ ఆటో డ్రైవర్ తీసుకుని వచ్చాడు. ఆ తర్వాత అతను తులసికు ఫోన్ చేసి ఇంటికి సంబంధించిన వస్తువులు వచ్చాయని ఫోన్ చేసి తెలిపాడు. సదరు మహిళ ఆ సామాన్లను తీసుకుంది. శుక్రవారం ఉదయం ఆ వస్తువులను తెరవగానే ఒక్కసారిగా షాక్‌కు గురి అయింది. ఆ పార్సిల్‌లో వ్యక్తి మృతదేహం చూసి భయపడిపోయింది. అక్కడున్న స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఈ పార్సిల్ ఎలా వచ్చిందనే దానిపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. అసలు ఈ పార్సిల్ ఎక్కడి నుంచి వచ్చింది. పార్సిల్ తెచ్చిన సదరు వ్యక్తి కదలికలపై సైతం పోలీసులు నిఘా పెట్టారు. ఆవ్యక్తిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. అయితే ఈ పార్సిల్‌పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# అంబేడ్కర్‌ను అవమానించిందే కాంగ్రెస్

కాంగ్రెస్ పార్టీ భ్రష్టు పట్టించిందని విమర్శించారు. రాజ్యాంగం రచించేటప్పుడు అంబేద్కర్‌ని అవమానపరిచేలా కాంగ్రెస్ పార్టీ కార్టూన్స్‌ని విడుదల చేశారన్ని ÷ర్ అయ్యారు. అంబేద్కర్‌ని నెహ్రూ చాలా విధాలుగా అగౌరవపరిచారన్నారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ని ప్రత్యక్ష ఎన్నికల్లో ఓడించారని చెప్పారు. 'అంబేద్కర్ పోటీ చేసినప్పుడు బీజేపీ అభ్యర్థిని పోటీకి దించకుండా ఆయన్ని బీజేపీ గౌరవించింది. అంబేద్కర్ స్మారకాన్ని నిర్మించటానికి నెహ్రూ అడ్డుపడ్డారు. అంబేద్కర్ సేవలకు భారతరత్న ఇవ్వకుండా నెహ్రూకు మాత్రం ప్రకటించుకున్నారు. అంబేద్కర్ సేవలు గుర్తించి బీజేపీ భారతరత్న ఇచ్చి గౌరవించింది. అంబేద్కర్ నడయాడిన ఐదు ప్రదేశాల్లో పంచ తీర్థ్ కార్యక్రమంతో బీజేపీ శ్రీకారం చుట్టింది. ఏపీలో కూడా కొత్త పిచ్చగాళ్ళు తయారయ్యారు. పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం అయ్యింది. అసత్య ప్రచారాలతో కాంగ్రెస్ మనుగడ కోల్పోతుంది. కాంగ్రెస్ తప్పు తెలుసుకుని అసత్య ప్రచారాలు చేయటం మానుకుంటే మంచిది. జమిలి ఎన్నికలు ఈ దేశానికి కొత్త కాదు. గతంలో చూసుకుంటే దేశంలో ఒకేసారి ఎన్నికలు జరిగాయి' అని మంత్రి సత్యకుమార్ తెలిపారు. 'వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి 2027లో జమిలి ఎన్నికలు వస్తాయని అని చెప్పి పార్టీ నాయకులని కాపాడుకుంటున్నారు. పార్టీలో నుంచి ముఖ్యమైన నాయకులు బయటకు వెళ్లిపోతున్నారని వారిని కాపాడుకునేందుకు జగన్ 2027లో జమిలి వస్తాయని చెబుతున్నాడు. వైసీపీ పార్టీ ఖాళీ అవ్వకుండా కాపాడుకునేందుకు అలాంటి వ్యాఖ్యలు చేస్తున్నాడు. జమిలి ఎన్నికలపై కమిటీ వేశారు. కమిటీ అభిప్రాయాల మేరకు ఎప్పుడు జరుగుతాయో తెలియచేస్తారు. పార్లమెంట్‌లో బలం ఉంటే బిల్లు పెట్టాలని రూల్ లేదు. జమిలి ఎన్నికల వల్ల ప్రజాధనం ఆదా అవ్వడంతో పాటు దేశ అభివృద్ధి నిరంతరంగా కొనసాగుతుంది. రాష్ట్రాల్లో ఏదొక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పాలన పరంగా సంక్షేమ పథకాలు అమలు చేయటంలో ఇబ్బందులు ఎదురుకోవాల్సి వస్తుంది' అని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. దళితులను ఉద్ధరించిన విధంగా, దళితుల కోసం కాంగ్రెస్ పుట్టినట్లుగా కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్నారని బీజేపీ ఎస్సీ రాష్ట్ర అధ్యక్షుడు దేవానంద్ విమర్శలు చేశారు. అంబేద్కర్ రెండు సార్లు పోటీ చేస్తే కాంగ్రెస్ ఓడించి అనేక విధాలుగా ఇబ్బందులకి గురిచేశారని మండిపడ్డారు. అంబేద్కర్ నడియాడిన ప్రాంతాల్లో బీజేపీ అంబేద్కర్ కోసం చాలా కార్యక్రమాలు చేసిందని దేవానంద్ గుర్తుచేశారు.

## బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం

ఉత్తర– ఈశాన్య దిశగా వాయుగుండంగా కదిలే అవకాశం ఉందని, దీని ప్రభావంతో ఉత్తర, కోస్తా జిల్లాలో భారీ వర్షాలు పడతాయని తెలిపారు. రానున్న 24 గంటల్లో ఏపీలోని కాకినాడ, అల్లూరి, అనకాపల్లి, విశాఖ, మన్యం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు.తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు గరిష్ఠంగా 60 కిలోమీటర్లు వేగంతో గాలులు వీచే అవకాశం ఉందన్నారు. రానున్న రెండు రోజులుపాటు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేశారు. కళింగపట్నం నుంచి మచిలీపట్నం వరకు ఉన్న అన్ని పోర్టులలో 3వ నెంబర్ ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. గడిచిన 24 గంటలలో విజయనగరం జిల్లా మెంటాడలో 6 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైంది. 'పశ్చిమ మధ్య– ఉన్న నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. దీని ప్రభావం ఉత్తర కోస్తా జిల్లాల్లో ఉంటుంది. ఉత్తర ఆంధ్రలోని కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయి. తీరం వెంబడి గంటకు 40–50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం కూడా ఉంది. ఈ నేపథ్యంలో మత్స్యకారులు ఎవరూ చేపల వేటక వెళ్లొద్దని హెచ్చరిస్తున్నామని ఇన్‌ఛార్జ్ డైరెక్టర్, విశాఖ వాతావరణ కేంద్రం శ్రీనివాస్ తెలిపారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్?లో కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గ రైతులు తీవ్రంగా నష్టపోయారు. నర్సీపట్నంతో పాటు గొలుగొండ, నాతవరం, రోలుగుంట, కోట ఉరట్ల, మాకవరంపాలెంలో వరి పొలాలు నీటమునిగాయి. వర్షానికి పొలాల్లో కుప్ప పెట్టిన వరి తడిసిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# సెంటు భూమి కబ్జా చేసినా తాట తీస్తాం

కానీ దానిలో మార్పు ఉంటే చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా జిల్లా గంగూరులో రైతు సేవాకేంద్రాన్ని సీఎం చంద్రబాబు, మంత్రులు నాదెండ్ల మనోహర్, కొల్లు రవీంద్ర శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సేవ కేంద్రంలో ఓ రైతుతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. రైతు నుంచి ధాన్యం ఎలా సేకరిస్తారో సీఎంకు సేవాకేంద్రం సిబ్బంది చూపించారు. ధాన్యం తాను ఎలా అమ్ముతున్నది సీఎం చంద్రబాబుకు రైతు ఆకునూరి సాంబశివరావు వివరించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది పంట చాలా బాగా పండిందని రైతు వెల్లడించారు. మిషన్ కోత వల్ల రూ. 5, 6 వేలు ఎకరానికి ఈ ఏడాది కలిసి వచ్చిందని రైతు తెలిపారు. దీనికి దిగుబడి పెరగడం కూడా కారణమని రైతు సాంబశివరావు తెలిపారు. గడ్డిని బయోఫ్యూయల్ ఎ÷–లాంట్ వాళ్లు తీసుకుంటే మరో రూ.5వేలు వరకూ వస్తుందని రైతు తెలిపారు. గతంలో మనుషులు కోస్తే ఎకరానికి రూ. 6వేలు కోతకు, మరో రూ. 6వేలు కుప్ప వేయడానికి అయ్యేదని రైతు తెలిపారు. తౌలకానికి మరో రూ. 3 వేలు ఖర్చు అయ్యేదని అన్నారు. ఈ లెక్కన అన్ని కలుపుకుని మనుషుల ద్వారా వ్యవసాయం చేస్తే రూ. 25వేలు దాకా ఖర్చు వచ్చేదని చెప్పారు. ధాన్యం డబ్బుల్లో కోత లేదు.. డబ్బులు కరెక్టుగానే వస్తున్నాయని చెప్పారు. ఇప్పుడు ఉన్న వ్యవస్థ బాగానే పనిచేస్తోందని అన్నారు. కోత మిషన్లు బయటనుంచి వస్తున్నాయని వివరించారు. ప్రోక్యూర్మెంట్‌కు షెడ్యూలింగ్ మొత్తం ఒకటిగా లేదా... వేర్వేరుగా పంట కోత కోస్తే పార్ట్ షెడ్యూలింగ్ ఇస్తామని సీఎం చంద్రబాబుకు సేవాకేంద్రం సిబ్బంది వివరించారు. రైతుకు దిగుబడి ఎంత వస్తుందో కూడా నమోదు కావాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఎవరి దగ్గరైనా బాగా పంట పండితే సాగు పద్ధతులు ఏంటో తెలుసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. వరి పంట వేసే రకం తినగలిగేది అయి ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. టెక్నాలజీని ఉపయోగించుకొని ఏ గ్రామంలో ఎంత ప్రోడెక్టివిటీ వచ్చిందో చెప్పాలని అన్నారు. ధాన్యం తేమశాతాన్ని ఎలా గణిస్తారో స్వయంగా సీఎం చంద్రబాబు పరిశీలించారు. సీజన్ ముందు అన్ని మిషన్లను తేమ విషయంలో క్యాలిబ్రేట్ చేస్తామని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు.

**ఆకస్మిక తనిఖీలు చేస్తా..**

ఏపీ సీఎం చంద్రబాబుకృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం గంగూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తర్వాత, రైతులతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. భవిష్యత్తులో ధాన్యం సేకరణ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు చేస్తానని వెల్లడించారు. "గోనె సంచులు ఎక్కడ నుంచి వెళ్లాయో అనే దానిపై కచ్చితంగా ఉంటాం. బియ్యం అక్రమ రవాణాను అరికడతాం. బియ్యం స్మగ్లింగ్, రీసైక్లింగ్ విషయంలో కఠినంగా ఉంటాం" అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. రైతులు ఏ మిల్లులో ధాన్యం అమ్ముకోవాలనుకుంటే ఆ రైస్ మిల్లులో అమ్ముకోవచ్చని, రైతు అనుకూలతను బట్టి తనే ఎంచుకునే సదుపాయం కల్పిస్తామని చెప్పారు. దళారీ వ్యవస్థపై కచ్చితమైన చర్యలుంటాయని, దళారీ వ్యవస్థ ఉండేందుకు వీల్లేదని స్పష్టం చేశారు. త్వరలో సైలోస్ సిస్టమ్ కూడా రైతులకు అందుబాటులోకి తీసుకుని రావాలని చూస్తున్నాము. సైలోస్ సిస్టమ్ అందుబాటులోకి వస్తే రైతులు కావాల్సిన సమయంలో పంటను అమ్ముకునే అవకాశం ఉంటుంది. దీంతో నిల్వ పెట్టిన ధాన్యానికి ఎక్కువ రేటు వస్తుంది. ఎంటీయూ 1262 గత ఏడాది కృష్ణా జిల్లాలో 3,582 మెట్రిక్ టన్నులు దిగుబడి ఇస్తే.. ఈ ఏడాది 32,859 మెట్రిక్ టన్నులు దిగుబడిని ఇచ్చింది. ఇతర జిల్లాల్లోనూ ఈ పంట దిగుబడి ఎక్కువగా ఉంది... అని చంద్రబాబు వివరించారు. రైతుల ఖర్చు తగ్గించాలి, ఆదాయం పెంచాలి అనేదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఏ సీజన్ లో, ఎలాంటి పరిస్థితుల్లో ఎలాంటి పంటలు వేస్తే లాభదాయకంగా ఉంటుందో రైతులకు వివరిస్తామని అన్నారు. ముఖ్యంగా, పంట చేతికొచ్చాక మార్కెటింగ్ ఎలా చేసుకోవాలో రైతులకు అవగాహన కలిగిస్తామని చెప్పారు. ధాన్యానికి సంబంధించి తేమ శాతం, ఇతరత్రా అంశాల్లో కచ్చితత్వం ఉండడం అవసరమని చంద్రబాబు స్పష్టం చేశారు. గోనె సంచుల పంపిణీలో రైస్ మిల్లులు పొరపాట్లు చేస్తున్నాయని వెల్లడించారు. ఈ నేపథ్యంలో, 5 కోట్ల గోనె సంచులు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. గతంలో మార్కెట్ కమిటీల్లో డ్రైయర్లు ఏర్పాటు చేశామని, తేమ ఎక్కువగా ఉన్న చోట్ల డ్రైయర్లు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. 1,713 రైస్ మిల్లులకు గాను 394 మిల్లుల్లో మాత్రమే డ్రైయర్లు ఉన్నాయని వివరించారు. ధాన్యం నిల్వ చేసుకునేందుకు రైతుకు అవకాశం ఉండాలని భావిస్తున్నామని తెలిపారు. హార్వెస్టర్ యంత్రాలు వచ్చాక రైతులు సంతోషంగా ఉన్నారని, ఎక్కువ దిగుబడికి కారణాలేంటి అనే అంశాలు పరిశీలిస్తున్నామని చెప్పారు. ఇటీవల డ్రోన్ల ద్వారా పురుగుమందుల పిచికారీ ఎక్కువవుతోందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. పంట పొలాల్లో నీరు నిల్వ లేకుండా అధికారులు పర్యవేక్షిస్తుండా లని సూచించారు.గతేడాది కంటే ఈ ఏడాది, ఈ సమయానికి 40 శాతం ఎక్కువగా ధాన్యం కొనుగోళ్లు జరిగాయని చంద్రబాబు వెల్లడించారు. ఇప్పటికే 3.20 లక్షల మంది రైతుల నుంచి 21.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, రైతులకు 48 గంటల కంటే ముందే ధాన్యం డబ్బులు చెల్లిస్తున్నామని స్పష్టం చేశారు.

# విద్యార్థులతో సరదాగా కాసేపు...

త్యాగం చేయాలి తప్పనిసరిగా. ఆయన నాకిచ్చే సమయం ఉదయం 8.30 గంటలకు. తర్వాత ఆయన తన బాధ్యతల్లో మునిగిపోతారు. ఏదైనా అవసరమై ఫోన్ చేయాలన్నా, పీఏకి చేయాల్సిందే. ఆయన ఫోన్ ఎత్తరు. నేను లోకేశ్ విషయంలో చాలా స్ట్రిక్ట్. నన్ను హిట్లర్ అని పిలిచేవాడు. తన స్నేహితులకు కూడా అలాగే చెప్పేవాడు. చంద్రబాబు రాష్ట్రంకోసం, ప్రజలకోసం పనిచేస్తుంటే సింగిల్ మదర్‌గా పెంచానేమో, లోకేశ్‌ను చాలా క్రమశిక్షణలో పెట్టేదాన్ని. నాడు, నేడు రాజకీయాల్లో ఒక తేడా ప్రధానంగా కనిపిస్తోంది. ఒకప్పుడు లీడర్‌కు అనుచరులు పూర్తి విశ్వాసంగా ఉండేవారు . నేడు ఆ విశ్వాసం, బాధ్యత తగ్గిందనిపిస్తోంది. లోకేశ్ బాబు ప్రజలకు న్యాయం చేస్తాడు. నేను హామీ ఇస్తున్నా. నేను సినిమాలు చాలా తక్కువ చూస్తా. బాలయ్య మూవీలో ఏది నచ్చిందంటే చెప్పలేను. చూసినంతలో సమరసింహారెడ్డి నచ్చిందని చెప్పవచ్చు. డైలాగ్స్ నాకు రావు. అయినా వచ్చినంత చెబుతాను. ఒకేవైపు చూడు, మరోవైపు చూడబాక అనే డైలాగ్. ఏ విషయంలోనైనా ఫోకస్డ్‌గా ఉండాలి. అప్పుడు విజయం వరిస్తుంది. అదే ఈ డైలాగ్‌లో చెప్పారేమో. నేను హైలెవల్ పర్ఫెక్షనిస్టుగా ఉండాలనుకుంటా. అంటే ఏ చిన్న లోపమూ కనిపించకూడదు. ఈ క్రమంలో చాలా అలసిపోతా. ధ్యానం నా స్ట్రెస్ బస్టర్. ఉదయం, సాయంత్రం మెడిటేషన్ చేస్తా. ఇంకా మనవడున్నాడు నాకు. వాడితో టైం స్పెండ్ చేస్తే కూడా ఒత్తిడి తగ్గిపోతుంది. వాడికి అయిదు సంవత్సరాలు వచ్చేవరకు నా మాట వినేవాడు. ఇప్పుడు నేను ఏం చెప్పినా వినడంలేదు. నాతో ఫైటింగ్ ఎక్కువ. ఎందుకొచ్చిన గొడవని వాడి మాట వినడం అలవాటు చేసుకున్నా. నాకు మ్యాథ్స్ ఇష్టం లేదు. హిస్టరీ ఇష్టం. చంద్రబాబు ఎకనామిక్స్ పీజీ చేశారు. ఆ సబ్జెక్టు కూడా ఇష్టం లేదు. చాలా డ్రై సబ్జెక్టు. ఆయన ఎలా మ్యానేజ్ చేశారో. నాకు మొదట్లో కుక్స్ లేరు. నేనే వంట చేసేదాన్ని, డ్రైవింగ్ కూడా నేనే. మా ఆయనకు డబ్బులు సేవ్ చేసేదాన్ని. ఇప్పటికి కూడా నేను 20–30 మందికి వంటచేసి వడ్డించగలను. అయితే లోకేశ్ చిన్నప్పుడు నామీద ఒకటే కంప్లయింట్ చేసేవాడు. ఎవరైనా అడిగితే మా అమ్మ ఏమీ చేయలేదు. ఒట్టి రసమన్నం పెడుతుంది అనేవాడు. నేను ఇల్లు ఊడుస్తుంటే బెడ్ కిందనుంచి బర్గర్ల బాక్స్‌లు బయటపడేవి. వాడికి బర్గర్లు, స్నాక్స్ అంటే అప్పట్లో చాలా ఇష్టం. ఫ్రెండ్స్‌తో తెప్పించుకునేవాడేమో. ఇప్పటికీ లోకేశ్‌తో ఆ విషయం గురించి చెప్పి, నవ్విస్తుంటా. నాకు బహుమతుల మీద ఆశలేదు. ఆయనను ఎప్పుడూ వాటిని గురించి అడగను. అయితే మా ఫ్రెండ్ హజ్బెండ్ ఒకరు మ్యారేజ్ యానివర్శరీకి ఆవిడకు డైమండ్ రింగ్ కొని ప్రజంట్ చేశారట. నాకు చెప్పింది. నేను కూడా మాయానివర్శరీకి డైమండ్ రింగ్ కొనమని అడిగాను. నువ్వే ఒక డైమండ్, నీకు ఇంకా వేరే డైమండ్ ఎందుకన్నారు.

## ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేయనున్న ఫిజిక్స్ వాలా, టీబీఐ

ఈ మేరకు ఏపీ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకుంది. మరోవైపు, రాష్ట్రంలో ఉన్నత విద్యను ఆధునీకరించేందుకు టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ తో ఏపీ ప్రభుత్వం మరో ఒప్పందం చేసుకుంది. ఉండవల్లి నివాసంలో నారా లోకేశ్ సమక్షంలో ఫిజిక్స్ వాలా, టోనీబ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు వేర్వేరుగా ఏపీ ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకున్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటయ్యే ఇన్నోవేషన్ విశ్వ విద్యాలయం అకడమిక్ ఎక్సలెన్స్, ఇన్నోవేషన్స్ ను ఏకీకృతం చేసే దిశగా పని చేస్తుంది. పరిశోధన, విద్య, ఉపాధిలో కీలక సవాళ్లను పరిష్కరించడంపై దృష్టిసారిస్తుంది. హబ్–అండ్–స్పోక్ మోడల్‌ను అనుసరించి ఇన్నోవేషన్ యూనివర్సిటీ సెంట్రల్ హబ్‌గా పనిచేస్తుంది. దీని ద్వారా విభిన్న నేపథ్యాలు, ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు సమకాలీన, హైబ్రిడ్ విద్య అందుబాటులోకి వస్తుంది. ఆన్‌లైన్, వ్యక్తిగత అభ్యసన అనుభవాలను ఇంటిగ్రేట్ చేస్తారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... కృత్రిమ మేధ (ఏఐ)లో ఏపీ యువతను నెం.1గా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా ఈ ఒప్పందాలు జరిగాయని అన్నారు. అధునాతన ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లడం, అందుకు ఏపీ యువతను సన్నద్ధం చేయడమే తమ లక్ష్యమన్నారు. పరిశ్రమల డిమాండ్, ప్రమాణాలకు అనుగుణంగా స్కిల్ డెవలప్ మెంట్ పై యూనివర్సిటీ ఆఫ్ ఇన్నోవేషన్ దృష్టిసారిస్తుందని చెప్పారు. అధునాతన సాంకేతికత, విద్యను ఏకీకృతం చేయడానికి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్ కృషి చేస్తుందని చెప్పారు. ఏఐలో అభివృద్ధి చెందుతున్న సాంకేతిక, నెక్ట్స్ జనరేషన్ నైపుణ్యాలకు మార్గం సుగమం చేస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత విద్య వ్యవస్థను ఆధునీకరించేందుకు టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్ తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవగాహన ఒప్పందం)పై సంతకం చేసింది. ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా ఏపీ విద్యార్థులను తీర్చిదిద్దడం ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యం. అంతర్జాతీ యంగా విద్యావ్యవస్థలో వస్తున్న మార్పుల కు అనుగుణంగా ఏపీ ఉన్నత విద్యలో చేయాల్సిన మార్పులపై టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్ ప్రభుత్వానికి సలహా ఇస్తుంది. ఇందుకు అవసరమైన సమగ్ర రోడ్ మ్యాప్ ను అభివృద్ధి చేయడంలో సహకరిస్తుంది.

# శబరిమల మండల పూజకు ఏర్పాట్లు పూర్తి

**శబరిమల:** శబరిమల అయ్యప్ప మండల పూజకు సన్నాహాలు పూర్తైనట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఏడీఎం అరుణ్ నాయర్ అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో అయ్యప్ప దర్శనం కోసం వచ్చే భక్తులకు ఏర్పాట్లపై సమీక్షించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జీఎస్‌వో ఉమేశ్ గోయల్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ జీ విజయన్, శబరిమల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బీ మురారి బాబు సహా పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. మండల పూజ సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. నవంబరు 16న ప్రారంభమైన మండల పూజ సీజన్, డిసెంబరు 26న సన్నిధానంలో జరిగే ప్రత్యేక పూజతో ముగియనుంది. ఈ క్రమంలో తొలుత అయ్యప్ప స్వామిని 'తంకా అంకి'తో అలంకరించిన తర్వాత, పవిత్రమైన బంగారు వస్త్రాన్ని ఉత్సవ ఊరేగింపుతో ఆలయానికి తీసుకొస్తారు. తర్వాత మండల పూజ నిర్వహిస్తారు. తంకా అంగీ దీపారాధన, మండల పూజ సందర్భంగా డిసెంబర్ 22 నుంచి అయ్యప్ప దర్శనానికి భక్తులు భారీగా వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. విద్యాసంస్థలకు సెలవులు కావడం వల్ల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. భక్తులు ప్రశాంతంగా అయ్యప్పను దర్శించుకునేలా ఏర్పాట్లు చేశాలని ఏడీఎం అధికారులను ఆదేశించారు."రానున్న రోజుల్లో శాఖల మధ్య సమన్వయం పెంపొందించుకోవాల్సిన అవసరం ఉంది. మండల పూజలు, తంకా అంగీ ఊరేగింపు సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వివిధ శాఖల ప్రతినిధులు బాగా పనిచేయాలి. చాలా అప్రమత్తంగా ఉండాలి. మండల పూజ, మకరవిళక్కు సమయంలో రద్దీని తగ్గించడానికి నిష్క్రమణ మార్గాలు అన్ని సమయాల్లో తెరిచి ఉంచాలి. అదనపు భద్రత కోసం సన్నిధానం వద్ద ఎన్డీఆర్ఎఫ్ బృందాన్ని మోహరించాలి. సన్నిధానం వద్ద మొబైల్ ఫోన్ల వినియోగాన్ని నిషేధించాలి. ఈ నిబంధన అమల్లో ఉన్నా చాలా మంది ఉల్లంఘిస్తున్నారు. అందుకే పలు భాషల్లో ఎలక్ట్రానిక్ డిస్‌ప్లేలు పెట్టాలి. రద్దీని దృష్టిలో ఉంచుకుని హోటళ్లలో గ్యాస్ సిలిండర్లను నిల్వ చేయకుండా నిరోధించాలి. బుధవారం సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులు వాడిన 22 మందిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. మరోవైపు, 12వ మలుపు వద్ద లైటింగ్ సమస్యను పరిష్కరించినట్లు కేఎస్ఈబీ అసిస్టెంట్ ఇంజనీర్ పేర్కొన్నారు. వృద్ధులు, చిన్నారుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామని అధికారులు తెలిపారు.

### జేపీసీకి జమిలి బిల్లు..

వేయడానికి ముందు రెండు బిల్లులను జేపీసీకి పంపేందుకు తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించింది. న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అయితే రెండు రోజు ల క్రితం జమిలి ఎన్నికల బిల్లుకు లోక్‌సభలో ఆమోదం దక్కిన విషయం తెలిసిందే. అయితే పార్లమెంటరీ స్థాయి సంఘంలో ఉండే సభ్యుల వివరాలను పంపించాలని రాజ్యసభను మంత్రి కోరారు. సంయుక్త పార్లమెంటరీ స్థాయి సంఘం కమిటీలో మొత్తం 39 మంది ఎంపీలు ఉంటారు. దాంట్లో 27 మంది లోక్ సభ, 12 మంది రాజ్యసభ సభ్యులు ఉండనున్నారు. మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్, పీపీ చౌదరీ, ప్రియాంకా గాంధీలు లోక్‌సభ నుంచి ఆ కమిటీలో ఉన్నారు. జమిలి ఎన్నికలకు సం బంధించిన రెండు బిల్లులపై జేపీసీలో చర్చిస్తారు. ఓ బిల్లు కోసం మాత్రం రాజ్యాంగ సవరణ అవసరమని నిపుణులు చెబుతు న్నారు.

## మహిళల సంక్షేమం కోసమే చట్టాలు

వేధించి, బెదిరించి, శిక్షించి, ఆస్తిని దండుకోవడానికి కాదని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం గురువారం స్పష్టం చేసింది. భార్యను క్రూరంగా హింసించారని, వేధింపులకు గురిచేశారని, అత్యాచారం చేశారనే ఆరోపణలన్నింటినీ ప్యాకేజీగా కూర్చి నేర శిక్షాస్మృతిలోని సెక్షన్ల ప్రకారం భర్త, అతడి కుటుంబ సభ్యులపై కేసులు పెడుతున్నారని ధర్మానం పేర్కొంది. తీవ్ర మనస్పర్థలతో విడివిడిగా నివసిస్తున్న దంపతుల వైవాహిక బంధాన్ని రద్దు చేస్తూ ధర్మాసనం పలు వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో భార్యకు శాశ్వత భరణం కింద రూ.12 కోట్లను నెలలోగా చెల్లించాలని భర్తను ఆదేశించింది. అతడిపై నమోదైన క్రిమినల్ కేసులను కొట్టివేసింది. భార్య తరఫున గట్టిగా బేరసారాలు చేసేందుకు భర్త, అతని కుటుంబ సభ్యులపై తీవ్రమైన నేరారోపణలు చేయటం కూడా పరిపాటిగా మారిందని ధర్మాసనం ఆక్షేపించింది. ఈ డిమాండ్లలో అత్యధికంగా ఆర్థికపరమైనవే ఉంటున్నాయని ధర్మాసనం తెలిపింది. గృహ హింస ఫిర్యాదులతో రంగంలోకి దిగే పోలీసులు కూడా భర్త తరఫు బంధువుల్లో వృద్ధులను, అనారోగ్యంతో ఉన్నవారిని కూడా అరెస్టు చేసి బెయిల్ రాకుండా చేస్తున్నారని, ఈ ఘటనలన్నీ గొలుసుకట్టు మాదిరిగా ఉంటాయని పేర్కొంది. తన భర్తకు రూ.5 వేల కోట్ల ఆస్తులున్నాయని, అతడి తొలి భార్యకు రూ.500 కోట్లను భరణంగా ఇచ్చారు కనుక తనకూ అదే స్థాయిలో చెల్లించాలన్న పిటిషనర్ వాదనలను ధర్మాసనం తోసిపుచ్చింది. కుటుంబ కోర్టు నిర్ణయించిన రూ.12 కోట్ల భరణాన్ని ఖరారు చేసింది. విడాకులు తీసుకున్న తర్వాత మాజీ భర్తకు వ్యాపారంలో నష్టాలు వచ్చి దివాలా తీస్తే మాజీ భార్య వచ్చి ఆ కష్టాల్లో ఏమైనా భాగం పంచుకుంటుందా? అని ధర్మాసనం ప్రశ్నించింది.

### 11 మంది సజీవ దహనం..

జైపూర్:రాజస్తాన్ లోని జైపూర్ నుంచి అజ్మీర్ వెళ్లే హైవేపై శుక్రవారం ఉదయం ఘోర ప్రమాదం జరిగింది. ఉదయం 6 గంటల సమయం కావడంతో రద్దీ తక్కువగా ఉంది. వాతావరణం చల్లగా ఉన్నప్పటికీ, ఒక్కసారిగా కిలోమీటరు మేర మంటలు చెలరేగాయి. అక్కడ ఏమి జరిగిందో అర్థం అయ్యే సరికే మంటలు చాలా వాహనాలకు వ్యాపించాయి. అంతేకాదు ఆ మంటలు రోడ్డు పక్కన ఉన్న ఫ్యాక్టరీని చుట్టుముట్టాయి. కొద్దిసేపటికే చుట్టుపక్కల ప్రాంతాల్లో హాహాకార కేకలు మిన్నంటాయి. ఏం జరిగిందో జనాలకు అర్థమయ్యే సరికే ఆ ప్రాంతమంతా అగ్నిగుండంగా మారింది. కార్లలో కూర్చున్న వారు క్షణాల్లోనే దగ్ధం అయ్యారు. క్రమంగా హైవేపై వెళ్లే వాహనాలకు ఈ అగ్ని వ్యాపించింది. అసలు మంటలు ఎలా చెలరేగాయి అనే ప్రశ్నకు సమాధానం తెలుసుకునేలోపే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అందరు తమ ప్రాణాలు కాపాడుకునే పనిలో పడ్డారు. ఎలాగోలా పోలీసు అడ్మినిస్ట్రేషన్ కు ఈ ప్రమాదం గురించి సమాచారం అందించారు. రంగంలోకి దిగన సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ఈ ఘోర ప్రమాదంలో ఇప్పటి వరకు 11 మంది చనిపోయారు. వాస్తవానికి జైపూర్–అజ్మీర్ హైవేపై ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ముందు.. నిండిన ట్యాంకర్ అజ్మీర్ నుంచి జైపూర్ వైపు వస్తోంది. ఈ క్రమంలో ట్యాంకర్ యూ టర్న్ తీసుకుంది. కొన్ని వాహనాలు నిలిచి దారి కోసం చూస్తున్నాయి. ఇంతలో జైపూర్ నుంచి లోడ్ తో కూడిన లారీ వస్తూ ట్యాంకర్‌ను ఢీకొట్టింది. లారీ ఢీ కొనడం వల్ల ట్యాంకర్ నుంచి గ్యాస్ లీకైంది. గ్యాస్ ద్రవ రూపంలో లీక్ కావడంతో మంటలు చెలరేగాయి.



# ఏ ఇంట్లోకైనా మీడియా చొచ్చుకు వెళ్లవచ్చా ?

సంపాదకీయం

సినీ నటుడు మోహన్ బాబు ఫ్యామిలీ వ్యవహారంపై కొంత కాలంగా సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. సెలబ్రిటీలు, సామాన్యులు ఇలా ఎవరి ఇంట్లోకి అయినా అనుమతి లేకుండా మీడియా చొచ్చుకు వెళ్లవచ్చా అనేది ప్రశ్న. ఎవరిదైనా ప్రైవేటు స్థలం లేదా భవనంలోకి ఇతర వ్యక్తులు ప్రవేశించాలంటే తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని చట్టం చెబుతోంది. భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 329 ప్రకారం, అనుమతి లేకుండా ఇతరుల భవనాలు, స్థలాల్లోకి చొరబడటం ట్రెస్ పాసింగ్ అనే నేరం కిందకు వస్తుంది. దానికి సందర్భం, కారణాలను బట్టి మూడు నెలలు, ఏడాది వరకు జైలు శిక్ష ఉందని చట్టం చెబుతోంది. ఈ విషయంలో జర్నలిస్టులకు ఎలాంటి మినహాయింపు లేదు. భారతదేశ చట్టాల ప్రకారం జర్నలిస్టులు, సామాన్య పౌరులు అంతా సమానమే. మీడియా వారైనా సరే, ఏ సామాన్యుడి ఇల్లు అయినా, సెలబ్రిటీ ఇల్లు అయినా వారి గోడ దాటి అనుమతి లేకుండా లోపలికి ప్రవేశిస్తే వారిపై ఆ భవన యజమాని కేసు పెట్టవచ్చు. బ్లిక్ పర్సనాలిటీల వ్యక్తిగత వ్యవహారంపై ప్రజలందరికీ ఉత్సాహం ఉంటుంది. అందుకే మీడియా దాన్ని రిపోర్ట్ చేయవలసి వస్తుంది. అదే సందర్భంలో మీడియాపై భౌతిక దాడి సరికాదు. తప్పు చేస్తే చట్టపరంగా వెళ్లాలి అనేది జర్నలిస్టుల వాదన. చొరబడటంలో కూడా చాలా రకాలున్నాయి. ఆయుధాలతో రావడం, రహస్యంగా రావడం, గోడ దూకడం, రాత్రి వేళ రావడం, గేట్లు పగలగొట్టడం.. ఇలా నేరాన్ని బట్టి కేసు తీరు మారుతుంది. ఒకవేళ వేరే వారు అక్కడ గేట్లు పగలగొట్టినా ఆ దారిలో మీడియా వాళ్లు వెళ్ళడం కూడా చట్ట ప్రకారం నేరమే. ఈ స్థలం ఫలానా వారిది ట్రెస్పాసర్స్ విల్ బి ప్రాసిక్యూటెడ్ అని సాధారణంగా కొన్ని ఖాళీ స్థలాల దగ్గర బోర్డులు పెడుతుంటారు. అనుమతి లేకుండా ప్రవేశించిన వారు శిక్షార్హులు అని దీనర్థం. నిబంధన ఇంటికి, ఇతర ప్రైవేటు స్థలాలకు కూడా వర్తిస్తుంది. మీడియా వారికి, సెలబ్రిటీలకు కూడా ఇందులో మినహాయింపు లేదు. కాకపోతే, అమెరికా వంటి దేశాల్లో ఇది అందరూ పాటిస్తారు. మనదేశంలో చట్టాలపై అవగాహన తక్కువ కాబట్టి, ఎక్కువ మంది దీన్ని గౌరవించరు. కానీ, ఎవరైనా గట్టిగా నిలబడి కేసు పెడితే, కచ్చితంగా చొరబాటు చేసిన వారికి శిక్ష పడుతుంది అంటున్నారు న్యాయ నిపుణులు. అంతేకాదు, తమ స్థలం లేదా భవనంలోకి చొచ్చుకు వస్తున్న వారిని ఆపే హక్కు కూడా ఆ స్థల యజమానులకు ఉంటుంది. అయితే దాని అర్థం భౌతిక దాడులు చేయవచ్చని కాదు. వారిని ప్రవేశించకుండా ఆపవచ్చు అని మాత్రమే చట్టం చెబుతోంది. సాధారణంగా దొంగతనం కోసం, దాడులు చేయడం కోసం, ఆక్రమణ కోసం ఎవరైనా ప్రాపర్టీలోకి వస్తే ట్రెస్పాసింగ్ కేసులు పెడతారు. కానీ మాట్లాడటం కోసం, సమాచారం కోసం, లేదా అసలు ఏ ఉద్దేశం లేకుండా ఊరికే ఇతరుల స్థలంలోకి వెళ్లినా కేసు పెట్టవచ్చా అంటే అవుననే చెబుతోంది చట్టం. అంటే ఇక్కడ చొరబాటుదారుని లక్ష్యం ముఖ్యం కాదు. కాకపోతే ఉద్దేశాన్ని బట్టి శిక్ష తీవ్రత మారవచ్చు. కానీ, అసలు ఏ చెడు ఉద్దేశం లేకుండా వెళ్లినా నేరం నేరమే. ఎందుకంటే, రేపు ఎవరో ఒకరు నీ ఇంటి ముందుకు వచ్చి కూర్చుంటారు. నాకే ఉద్దేశమూ లేదు. ఊరికే మీ ఇంటి ముందు నుంచుంటా అంటే చెల్లదు కదా? బోర్డు పెట్టినా, పెట్టకపోయినా, ప్రతి ప్రైవేటు ఆస్తి మీద యజమానికి హక్కు సహజంగా ఉంటుంది. శివసేన నాయకుడు ఉద్ధవ్ ఠాక్రే జర్నలిస్టులపై 2020లో ఈ తరహా కేసు పెట్టించారు. తన నివాసంలోకి అక్రమంగా చొరబడ్డారు అంటూ రిపబ్లిక్ టీవీ రిపోర్టర్, కెమెరా పర్సన్, ఆ బండి నడిపిన డ్రైవర్లపై కేసు నమోదు చేశారు. అలాగే 2018లో చెన్నైలోని ఒక కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థను వీడియో తీస్తున్న ఇద్దరు ఫ్రెంచ్ జర్నలిస్టులపై అక్కడి పోలీసులు కేసు నమోదు చేశారు. అంటే ఈ విషయంలో ఎవరికీ మినహాయింపులు లేవని స్పష్టమవుతోంది. చట్ట ప్రకారం పోలీసులు కూడా ప్రైవేటు ప్రాపర్టీలోకి వెళ్లడానికి స్పష్టమైన కారణం ఉండాలి. ఒకటి వారికి ఎవరైనా ఫిర్యాదు చేసి ఉండాలి లేదా, వారికి అక్కడ తీవ్రమైన నేరం, తక్షణం ఆపించాల్సిన నేరం జరుగుతోందన్న కచ్చితమైన సమాచారం వచ్చి ఉండాలి, లేదా కోర్టు లేదా ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన సమాచారం వచ్చి ఉండాలి. అప్పుడే మాత్రమే పోలీసులు ప్రైవేటు ప్రాపర్టీలోనికి అడుగు పెట్టగలరు. అయితే భారతదేశంలో చాలా వరకు ఈ చట్టం మీద అవగాహన లేకపోవడం, అవగాహన ఉన్న వారు కూడా పోలీసులతో అనవసర గొడవ ఎందుకు అనుకుని ఊరుకోవడం సహజంగా కనిపిస్తుంది. ఇక, చొరబడటం మాత్రమే కాదు ఒక వ్యక్తి వెంటపడటం, వెంబడిరచడం కూడా శిక్షార్హమైన నేరమే. తరచూ వెంటబడటం, ఎక్కడకు వెళ్లినా వెనకాలే వెళ్లడం వంటివి చట్ట ప్రకారం స్టాకింగ్ అనే నేరం కిందకు వస్తాయి. అయితే విస్తృతమైన ప్రజాప్రయోజనం ఇమిడి ఉన్న అంశాల్లో కొన్ని సార్లు మీడియా వెళ్లాల్సి రావచ్చు. అప్పుడు కూడా అది చట్ట వ్యతిరేకమే అయినప్పటికీ విస్తృతమైన ప్రజాప్రయోజనం ఉంది కాబట్టి దాన్ని వెలికితీయడానికి కాస్త రిస్క్ తీసుకోవడం అవసరం అనే వాదన చేయచ్చు. కానీ, అప్పుడు కూడా అది అంతగా ప్రజాప్రయోజనంతో ముడిపడిరది అవ్వడం, అందులో కూడా వ్యక్తుల ప్రైవసీకి భంగకరం కాని రీతిలో వ్యవహరించడం లాంటి అంశాలు ముడిపడి ఉంటాయి. చీటికి మాటికీ ఎక్కడ పడితే అక్కడికి మైకులు తీసుకుని దూసుకువెళ్లే అధికారం సాధారణ ప్రజలకు ఎలా ఉండదో మీడియాకు కూడా ఉండదు. దాదాపు పదేళ్ళ క్రితం చిరంజీవి ఇంట్లో ఒక ప్రైవేటు కార్యక్రమం జరిగినప్పుడు ఒక ఇంగ్లీషు పత్రిక ఫోటోగ్రాఫర్ గోడదూకి ఆ కార్యక్రమం లోపలికి వెళ్లారు. అప్పుడు అతనిపై పవన్ కళ్యాణ్ భౌతిక దాడి చేశారు. తరువాత ఫిలిం చాంబర్ లో సినిమా పెద్దలు ఆ ఘటన పట్ల విచారం వ్యక్తం చేశారు. తాజాగా మోహన్ బాబు ఇంటిలోకి మీడియా వెళ్లింది. ఆయనా దాడి చేశారు. ఈ మధ్య ఒక తెలంగాణ నార్కొటిక్స్ అధికారిని ఇంటర్వ్యూ ఇవ్వమంటూ ఒక మహిళా జర్నలిస్టు మీదమీదకు వెళ్లిన ఘటన కూడా ఇటువంటిదే. చిరంజీవి ఘటన సమయంలోనూ ప్రైవసీ అనే అంశం చర్చకు వచ్చింది. మీడియా కూడా తనకున్న పరిమితులు తెలుసుకోవాలి. అందరి ప్రైవసీని మీడియా గౌరవించాల్సిందే. దాన్ని ఉల్లంఘించే హక్కు లేదు. మీడియా కూడా తన పరిమితులు తెలుసుకుని, అక్కడ ఏం జరుగుతోందో చెప్పవచ్చు. రిపోర్ట్ చేయవచ్చు. కానీ ఆవేశపూరిత పరిస్థితులు కుటుంబంలో ఉన్నప్పుడు మధ్యలోకి వెళ్లకూడదు. మీడియా ఆవేశంలో వెళ్లడం పొరబాటు అనిపిస్తుంది. కానీ దానికి ప్రతిగా భౌతిక దాడి చేయడం కూడా సరికాదు. కొందరు అవగాహన లేని మీడియా ప్రతినిధులు అత్యుత్సాహం చూపుతుంటారు. జర్నలిజంలో ఏబీసీడీలు, పాత్రికేయ విలువలు, ఏం చేయాలి, ఏం చేయకూడదు వంటివి తెలియని వారు మీడియాలోకి రావడం వల్ల కూడా సమస్య వస్తోంది. గత కొన్ని రోజులుగా సినీ నటుడు మోహన్ బాబు ఆయన కుమారుడు మనోజ్‌కు మధ్య వివాదం తలెత్తింది. జల్‌పల్లిలోని ఇంట్లోకి తనను రానివ్వలేదంటూ మంచు మనోజ్ మీడియా తీసుకుని ఆ ఇంటివద్దకు వెళ్లారు. అదే సమయంలో సెక్యూరిటీ మనోజ్ దంపతులను లోపలికి అనుమతించలేదు. ఈ క్రమంలోనే మనోజ్ గేటు బద్దలుకొట్టి ఇంట్లోకి వెళ్లారు. అక్కడే ఉన్న మోహన్‌బాబును ఓ మీడియా ప్రతినిధి ప్రశ్నించగా.. ఆయన ఆగ్రహాని గురయ్యారు. అతని మైక్‌తోనే మీడియా ప్రతినిధిని కొట్టారు. ఈ ఘటనపై ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలోనే తనపై నమోదైన కేసులో మధ్యంతర బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టును ఆశ్రయించారు మోహన్ బాబు. గురువారం విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం ఆయన విజ్ఞప్తిని తోసిపుచ్చింది.అనంతరం తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది. ఈ కేసులో ఎవరి తప్పు ఎంత ఉన్నదో...న్యాయస్థానం ఏం చెబుతుందో చూడాలి. హైకోర్టు తీర్పు కోసం తెలుగు ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు!

# ప్రజాస్వామ్యంలో ఎన్నికల ఖర్చు కూడా ఒక ఖర్చేనా?

ఎన్నికలనేవి ప్రజాస్వామ్యంలో పండుగ వంటివి. పండగ ఖర్చును చూసి ఎవరూ భయపడరు. ఉన్నవాడు లేని వాడు అంతా తమకు ఉన్న దాంట్లో పండగ చేసుకుంటారు. అలాంటి ప్రజాస్వామ్య పండుగకు ప్రభుత్వం చేసే ఖర్చును బూచీగా చూపించి మోడీ సర్కార్ జమిలీ ఎన్నికలను ముందుకు తెచ్చింది. నిజానికి ఖర్చు మాట పైకి చెబున్నది. లోగుట్టు వేరే. ప్రపంచంలో ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థలో ఎన్నికల ఖర్చు కూడా ఒక ఖర్చేనా అనిపిస్తుంది సామాన్యుడికి సైతం. ఎన్నికల ఖర్చు ఆదా అంటే.. అది ఎన్నికల నిర్వహణ ఖర్చు ఆదానా లేక రాజకీయ పార్టీలు పెట్టే ఖర్చులు తగ్గించుకునేందుకా! లోక్ సభ ఎన్నికలు ఒక సారి, అసెంబ్లీ ఎన్నికలు ఒక సారి వస్తే.. రెండు సార్లు నేతలు ఓటుకు నోటు ఇవ్వాలి, ప్రచారానికి భారీగా ఖర్చు పెట్టాలి, మందు ముక్క కు ఖర్చు పెట్టాలి.. అదే ఒకేసారి ఎన్నికలు వచ్చేస్తే ఖర్చులో ఖర్చు తగ్గిపోతుంది! అసెంబ్లీ ఎన్నికలకు, లోక్ సభ ఎన్నికలకు రెండు సార్లు నోటు ఇవ్వాల్సిన పని ఉండదు, ఇక ప్రచార ఖర్చు అయితే మరింతగా తగ్గిపోతుంది! బహుశా నేతలకు ఒకేసారి ఖర్చు చేసి ఐదేళ్ల పాటు ఇష్టానుసారం వ్యవహరించుకోవ డానికే ఈ జమిలి ఎన్నికల ఆలోచన కాబోలు! అయితే ఈ మాత్రం ఆలోచన, ఈ మాత్రం జ్ఞానం అమెరికా వంటి దేశానికి ఎందుకు లేదో మరి. అక్కడి ప్రతి నాలుగేళ్లకూ ఒకసారి ఎన్నికలు పెట్టుకున్నారు. శతాబ్దాల నుంచి అలాగే కొనసాగిస్తూ ఉన్నారు! మన దగ్గర ప్రధానికి అవకాశం ఐదేళ్లు, ముఖ్యమంత్రికి అవకాశం ఐదేళ్లు.. అన్ని ప్రజాస్వామ్య బద్ధ పదవులకూ ఐదేళ్ల కాలాన్ని ఇచ్చింది భారతరాజ్యాంగం. అమెరికాలో మరీ నాలుగేళ్లే అవకాశం. ఐదేళ్లతో పోలిస్తే నాలుగేళ్లు ఒక ఏడాది ముందుగానే గడిచి పోతాయి. సర్దుకోవడానికి ఏడాది పడుతుంది, చివరి ఏడాది ఎన్నికల ఏడాది. మధ్యలో మిగిలింది రెండేళ్ల సమయమే.. అయితే ఏ అమెరికన్ ప్రెసిడెంట్ కూడా నాలుగేళ్లు మరీ తక్కువ కాలం, దాన్ని ఐదేళ్లు చేయాలనో, ఆరేళ్లు చేయాలనో వాదించలేదు! అలా తమ పదవీ కాలాన్ని పెంచుకునే ప్రయత్నాలనూ చేయలేదు!

ఎన్నికల ఖర్చు గురించి తెగ బాధపడిపోతూ ఇప్పుడు భారత ప్రభుత్వం ఒక దేశం ఒక ఎన్నికలు అంటూ వాదిస్తూ ఉంది. అయితే ఏదైనా 'ఒకే' అనేది భారత్‌కు వర్తింపచేయటం చాలా కష్టం. అసలు కుదరదు. ఎందుకంటే మనది భిన్నత్వం! భిన్నత్వంలో ఏకత్వమే భారత ప్రజాస్వామ్యానికి ఊపిరి పోస్తూ వచ్చింది. అయితే మరీ ముఖ్యంగా 2014 నుంచి ఒకటే ఒకటే.. అనే మాట బాగా వినిపిస్తూ ఉంది. ఒకటే భాష, ఒకటే మతం, ఒకటే పౌరసత్వం, ఒకటే ఎన్నిక.. ఇలాంటి వాదనలు ముఖ్యమైన పదవుల్లోని వారి నుంచి వినిపిస్తూ ఉన్నాయి. ఒక్కక్కటిగా సాధించుకుంటూ ఉన్నారు! మరి ఇప్పుడు ఒకేసారి ఎన్నికలు జరిగిపోతే ఆ తర్వాత ఐదేళ్లు ఇక ఏం చేసినా అడిగే వారు ఉండరనా! మొన్నటి వరకూ మోడీజీకి చాలా కష్టం ఉండేది. కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికలంటే కర్ణాటక చుట్టూ నెల రోజుల పాటు తిరగాలి, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలంటే మహారాష్ట్ర కు తనే సీఎం అభ్యర్థిని అన్నట్టుగా ప్రచారం చేయాలి.. ఇలా దేశంలో ఎక్కడ అసెంబ్లీ ఎన్నికలు వచ్చినా.. ప్రధానిగా కన్నా.. ఆ రాష్ట్రానికి తనే సీఎం క్యాండిడేట్ అన్నట్టుగా మోడీ ప్రచారం చేసి పెట్టే వాళ్లు! మరి ఈ ఇబ్బంది వద్దనే.. ఒక దేశంలో అన్ని రాష్ట్రాలకూ, అన్ని లోక్ సభస్థానాలకూ ఎన్నికలు జరిగేస్తే? ఆ తర్వాత మోడీ కి ఇలా ముఖ్యమంత్రి అభ్యర్థి తరహాలో ప్రచారం చేయాల్సిన అవసరం తప్పుతుంది! ఇక ఆయన ఎంచక్కా ప్రధానిగా తన పనుల్లో మునిగిపోవచ్చు. అలాగే యూపీ అసెంబ్లీ ఎన్నికలంటే పెట్రో ధరలను పెంచకుండా కొన్నాళ్లు ఓపిక పట్టే వారు, ఎన్నికల షెడ్యూల్ వచ్చిన రోజు నుంచి పోలింగ్ ముగిసే రోజు వరకూ ధరల హెచ్చులు ఉండేవి కావు. అలాగే కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలున్నప్పుడు కొన్ని ప్రజాకర్షక పథకాలు ఉండేవి. ఇక వాటి అవసరం కూడా ఉండదు. ఎలాగూ దేశమంతా ఐదేళ్లకు ఒకసారి అన్ని ఎన్నికలూ అయిపోతాయి కాబట్టి? ఇక ఆ రెన్నాళ్లూ ప్రజాకర్షక పథకాలు అమలు చేస్తే చాలు, ఆ తర్వాత ఐదేళ్లూ ఆడిరది ఆట, పాడిరది పాట! కార్పొరేట్లకు వంత పాడుకోవచ్చు , సామాన్య ప్రజలు మరో ఐదేళ్ల వరకు సైలెంట్‌గా మూలనపడి ఉంటారు.

# భారత్‌కు ట్రంప్ బెదిరింపు!



కాబోయే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలన ఎలా ఉండబోతోందో ఇప్పటికే ఒక అంచనా ఏర్పడిరది. ఆయనలో బెధిరింపు ధోరణి ఎక్కువగా కనిపిస్తోంది. అగ్రరాజ్య అధినేత అనే అహంకారం అది. తమ ఉత్పత్తులను దిగుమతి చేసుకొనే ఏ దేశమైనా వాటి మీద పన్నులు విధిస్తే తాము కూడా దెబ్బకు దెబ్బతీస్తామని అలాంటి దేశాలలో భారత్ కూడా ఉందని ట్రంప్ ఓపెన్‌గా చెప్పాడు. తొలిసారి అధికారానికి వచ్చినపుడు చైనాపై వాణిజ్యపోరును ప్రారంభించటమే కాదు, మన దేశం నుంచి చేసుకొనే దిగుమతులపై ప్రాధాన్యత వ్యవస్థ విధానం(జిఎస్‌పి)లో భాగంగా ఇస్తున్న రాయితీలను కూడా రద్దు చేసిన పెద్దమనిషి ట్రంప్. మనదేశాన్ని తమ వలలోకి లాక్కొనేందుకు అంతకు ముందు అమెరికా విసిరిన బిస్కెట్ వంటిది ఆ రాయితీ. ట్రంప్ చర్యకు ప్రతిగా మనం కూడా అమెరికా ఉత్పత్తులపై పన్ను విధింపుకు పూనుకున్నాం. వాటి మీద ప్రపంచ వాణిజ్య సంస్థలో పరస్పరం మూడేసి కేసులు దాఖలు చేశారు. వాటిని పరిష్కరించుకోవాలని కొద్ది నెలల క్రితం ఇరుదేశాలు ఒక అవగాహనకు వచ్చాయి. ఆ స్ఫూర్తిని దెబ్బతీసేందుకు ట్రంప్ పూనుకున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం అమెరికా నుంచి మనం చేసుకొనే దిగుమతుల కంటే మన ఎగుమతులే ఎక్కువగా ఉండి వాణిజ్య మిగులులో ఉన్నాం. దాన్ని పూడ్చేందుకు తమ వస్తువులను కొనుగోలు చేయాలని లేకుంటే వాణిజ్యపోరుకు దిగుతానని హెచ్చరించటమే ట్రంప్ మాటల అంతరార్థం. పరస్పరం ఇచ్చిపుచ్చుకోవటమనే పదం ఎంతో ముఖ్యం. వారు ఒక సైకిలు పంపితే మేము మరో సైకిలు పంపుతాం. వారు గనుక వంద లేదా రెండువందల శాతం పన్ను విధిస్తే మేమూ అదే చేస్తాం. చైనా, బ్రెజిల్, భారత్ వంటి దేశాలు అలా చేస్తున్నాయన్నాడు. వారు మార్చుకుంటే మంచిది లేకుంటే మేమూ అదే చేస్తాం అన్నాడు.ప్రపంచ వాణిజ్య సంస్థ సమాచారం ప్రకారం 2023లో రక్షణ చర్యల్లో భాగంగా తృణధాన్యాలపై 193శాతం, పాల ఉత్పత్తుల మీద 188, ఖనిజాలు,లోహాలపై 187, నూనెగింజలు, ఖాద్యతైలాలపై 164, పానీయాలు, పొగాకుపై 150, పండ్లు, కూరగాయలపై 132, రసాయనాలపై 56, కాఫీ, టీ, సుగంధ ద్రవ్యాలపై 53, చేపలు, వాటి ఉత్పత్తులపై 35శాతాల చొప్పున అమెరికా దిగుమతి పన్ను విధిస్తున్నది. దాని నిర్వాకం ఇలా ఉంటే ఇతర దేశాలపై ఎదురుదాడికి దిగుతోంది. జో బైడెన్‌తో మన దేశం కుదుర్చుకున్న అవగాహన ప్రకారం ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులపై పన్ను తగ్గి ఎగుమతి అవకాశాలు మెరుగుపడతాయని ఆ రంగాల వారు ఆశిస్తుండగా ట్రంప్ చేసిన తాజా ప్రకటనతో పరిస్థితి తిరిగి మొదటికి వస్తుందా? అన్న అనుమానం కలుగుతున్నది. అయితే మీ ఇల్లు మా ఇంటికి ఎంత దూరమో మాదీ అంతే అన్న లోకోక్తి తెలిసిందే. అమెరికా లేకపోతే పూట గడవదు అనే పరిస్థితి ఎవరికీ లేదు, అమెరికాతో సహా అన్ని దేశాలూ ఏదో ఒకదాని కోసం ఇతరుల మీద ఆధారపడాల్సినవే. జపాన్ సంస్థ నోమురా అమెరికా అధ్యక్ష ఎన్నికలకు ముందు వెల్లడిరచిన నివేదికలో ట్రంప్ గెలిస్తే రెండు దేశాల మధ్య ఉన్న వాణిజ్య విబేధాలను పక్కన పెడతాడని, చైనాపై ఆంక్షలను పెంచుతాడని, దాని స్థానంలో భారత్‌ను ముందుకు తెస్తాడని, అది ఎంతో ఉపయోగమని చెప్పింది. ఇక ట్రంప్ గతానికి వస్తే మన దేశం గురించి అన్న మాటలు ఇన్నిన్ని కాదు. అయినప్పటికీ 'అబ్‌కి బార్ ట్రంప్ సర్కార్' అంటూ ప్రధాని నరేంద్రమోడీ అమెరికా వెళ్లి మరీ అక్కడ ప్రచారం చేసి వచ్చారు.అయితే గత ఎన్నికల్లో ట్రంప్ మట్టికరిచాడు.మోడీ పరువు గంగలో కలిసింది. దిగుమతి పన్నులను భారత్ దుర్వినియోగపరుస్తున్నదన్నాడు ట్రంప్. ప్రపంచంలో ఎక్కువ మొత్తాలను విధిస్తున్న దిగుమతి పన్నుల చక్రవర్తి వంటి పదాలతో అవమానించాడు. అంతర్జాతీయ లావాదేవీలలో డాలర్‌ను పక్కన పెట్టాలన్న బ్రిక్స్ దేశాలు వెనక్కు తగ్గి అలాంటిదేమీ లేదని హామీ ఇవ్వాలని డిమాండ్ చేశాడు. లేకుంటే ప్రతికూల చర్యలు తప్పవని బెదిరించాడు. ఇటీవలి సంవత్సరాలలో మనదేశ విదేశీ వాణిజ్య భాగస్వాములలో చైనా, అమెరికా ఒకటి రెండు స్థానాలలో ఉంటున్నాయి. ట్రంప్ ఎన్ని మాటలు మాట్లాడినా అమెరికా అధ్యక్షుడు భారత్‌కు మిత్రుడని, రెండుదేశాల సంబంధాలు మరింతగా విస్తరిస్తాయని కేంద్ర మంత్రి పియూష్ గోయల్ వంటివారు పొగుడుతూనే ఉన్నారు. హెచ్1బి వీసాల గురించి అనేక ఊహాగానాలు సాగుతున్నాయి. గడచిన పదేండ్లలో చూస్తే అవి తగ్గాయి తప్ప పెరగలేదు. అమెరికా విధాన జాతీయ సంస్థ (ఎన్‌ఎఫ్‌ఏపి) సమాచారం ప్రకారం 2014`15లో ఉన్న వీసాల సంఖ్యతో పోలిస్తే ఎనిమిదేండ్ల కాలంలో 75శాతం తగ్గాయి, అమెరికాలోని మనదేశ కంపెనీల రిక్రూట్‌మెంట్లు కూడా తగ్గాయి. ట్రంప్ అధ్యక్షుడుగా కొలువు తీరాక నిజంగా ఏం చేస్తాడో చూడాల్సి ఉంది

# కేటీఆర్‌కు హైకోర్టులో స్వల్ప ఊరట

**హైదరాబాద్, నినాదం:**

తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఫార్ములా–ఈ రేస్ వ్యవహారంలో ఏసీబీ కేసుపై క్వాష్ పిటిషన్ వేశారు. ఈ మేరకు కేటీఆర్ తరఫు లాయర్లు జస్టిస్ శ్రవణ్ కుమార్ బెంచ్ ముందు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. భోజన విరామం తర్వాత పిటిషన్‌ను విచారించాలని కోరారు. ఈ నేపథ్యంలో పై హైకోర్టులో విచారణ జరిగింది. పది రోజుల వరకూ కేటీఆర్ ను అరెస్టు చేయవద్దని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. ఈ లోపు కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను 27వ తేదీకి వాయిదా వేసింది. క్వాష్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఇరు వర్గాల న్యాయవాదులు హోరాహోరీగా వాదనలు వినిపించారు. కేటీఆర్ తరపున సుప్రీంకోర్టు లాయర్ సుందరం వాదించారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ లో స్పాన్సర్ వెనక్కి జరిగినప్పుడు... ఈవెంట్ నిర్వహించకపోతే హైదరాబాద్ ఇమేజ్ డ్యామేజ్ అవుతుందనే ఈ నిర్ణయం జరిగిందని కేటీఆర్ తరపు లాయర్ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. 18 నాడు ఫిర్యాదు వస్తే 19 నాడు fIR చేశారు... ఎలాంటి ప్రాథమిక దర్యాప్తు చేయకుండా fIR చేశారన్నారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ లో అక్రమాలు జరిగినట్టు ప్రాథమిక దర్యాప్తు లేదని వాదించారు. 2023 అక్టోబర్ లో చేసుకున్న అగ్రిమెంట్ పరకారమే కి చెల్లించారని.. అగ్రిమెంట్ ప్రకారం చెల్లింపులు చేస్తే ఉల్లంఘన ఎలా అవుతుందని కేటీఆర్ తరపు లాయర్ ప్రశ్నించారు. పబ్లిక్ సర్వెంట్ నేర పూరిత దుష్ప్రవర్తన చేస్తే పీసీ యాక్ట్ పెట్టాలి.. కానీ ఫార్ములా ఈ కార్ రేసింగ్ లో క్రిమినల్ మిస్ కాండక్ట్ నేర (పూరిత దుష్ప్రవర్తన) ఎక్కడ జరగలేదు..13(1) 409 అనే సెక్షన్ లు వర్తించవన్నారు. 2024 లో ఖచ్చితంగా నిర్వహించాలనే ఈ చెల్లింపులు జరిగాయి..కాంగ్రెస్ ప్రభుత్వం %ఖీజూ% కు మిగతా డబ్బులు చెల్లించేందుకు నిరాకరించిందన్నారు. ప్రాథమిక దర్యాప్తు జరపకుండా కేసు రిజిస్టర్ చేయడం చట్ట విరుద్ధమనిఅఫెన్స్ జరిగిందని తెలిసాక మూడునెలల లోపే కేసు రిజిస్టర్ చేయాలన్నారు. 11నెలల తర్వాత కేసు నమోదు చేశారు ..లలిత కుమార్ వర్సెస్ యూపీ కేసులో సుప్రీంకోర్టు ఆర్డర్ ఈ కేసులో వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్ రిసింగ్ నిర్వహించడానికి 2022 అక్టోబర్ 25నే ఒప్పందం జరిగిందని.. సీజన్ 9 లో 110 కోట్ల రూపాయల లాభం వచ్చిందని తెలిపారు. సీసన్ 10 కోసం ఓ సంస్థ తప్పుకుంది...దీంతో ప్రభుత్వం ప్రమోటర్ గా



ఒప్పందం కుదుర్చుకుందన్నారు. పాత ఒప్పందానికి కొనసాగింపుగా కొత్త ఒప్పందం జరిగిందని.. ఎన్నికల కోడ్ ఉల్లగించారనడానికి ఎలాంటి అధారాలు లేవన్నారు. ప్రొసీజర్ పాటించలేదు అనడం సరైంది కాదన్నారు. ఈ విషయంలో కేటీఆర్ లబ్ది పొందేలదన్నారు. ప్రాథమిక విచారణ జరిగాకే కేసు నమోదైందని అడ్వకేట్ జనరల్ తెలిపారు. రెండు నెలల క్రితం %వీAఖణ% చీఫ్ సెక్రటరీ దాన కిషోర్ ఫిర్యాదు చేశారని.. విచారణకు గవర్నర్ కూడా అనుమతించారని కోర్టుకు తెలిపారు. దానికి సంబంధించిన పేపర్లు ఉన్నాయా అని అడిగిన న్యాయమూర్తి.. ఏజీ ఆ పత్రాలు అందించారు. %ఖీఅతీ% ద్వారానే దర్యాప్తు జరుగుతుందని...ప్రతి విషయం %టఅతీ% లో ఉండదు.దర్యాప్తులో అనేక విషయాలు బహిర్గత మవుతాయన్నారు. దర్యాప్తులో ఈ కేసులో భాగస్వామ్య లైన వాళ్ళ పేర్లు బయటకు వస్తాయని.. విదేశీ కంపెనీకి ప్రజధనం బదిలీ అయ్యింది ఏజీ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇది అత్యవసర పిటిషన్ విచారణ కాదన్నారు. కేటీఆర్ తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సుందరం, ప్రభాకర్‌రావు, గండ్ర మోహన్‌రావు హైకోర్టులో వాదనలు వినిపించారు. ఈ కేసుకు అవినీతి నిరోధక చట్టం కింద పెట్టిన సెక్షన్లు వర్తించవని అన్నారు. 'ఈ కేసుకు ముఖ్యంగా 13(1)(%a%), 409 సెక్షన్లు వర్తించవు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని అనేందుకు ఆధారాలు లేవు. ప్రొసీజర్ పాటించలేదనడం సరికాదు. 14 నెలల తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ప్రాథమిక విచారణ లేకుండా కేసు పెట్టారు. ఈ కేసులో ఎన్నో తప్పులు కనిపిస్తున్నాయి. కార్ రేస్ నిర్వహణకు 2022 అక్టోబర్ 25న ఒప్పందం జరిగింది. సీజన్ 10 నిర్వహణకు స్పాన్సర్ వెనక్కు తగ్గారు. రేస్ నిర్వహణలో ఇబ్బందుల నివారణకే ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఇబ్బందులు రాకూడదనే హెచ్ఎండీఏ చెల్లింపులు చేసింది.' అని పేర్కొన్నారు. 'సీజన్ 9 వల్ల దాదాపు రూ.700 కోట్లు లాభం వచ్చింది. ఆర్థికశాఖ అనుమతి లేదని ఏసీబీ అధికారులు పేర్కొంటున్నారు.

## తెలంగాణ భవన్ వద్ద భారీగా
# మోహరించిన పోలీసులు

హైదరాబాద్ :

తెలంగాణ భవన్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఫార్ములా ఈ–కార్ రేసులో ఏసీబీ కేసు నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా అధికారులు భద్రత ఏర్పాటు చేశారు. కాగా, కాంగ్రెస్ సర్కార్ కుటిల ప్రయత్నంతో ఫార్ములా ఈ–కార్ రేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుపై కేసు నమోదైంది. ఈ–కార్ రేసింగ్‌లో రూ.54.88 కోట్లు దుర్వినియోగం చేశారనే అభియోగంతో కేటీఆర్‌పై ఎంఏయూడీ సెక్రటరీ దానకిశోర్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి ఫిర్యాదు చేశారు. ఈ కేసుపై ఇప్పటికే పథకం ప్రకారం గవర్నర్ అనుమతి సైతం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం.. ఐఏఎస్ దానకిశోర్‌తో ఫిర్యాదు చేయించి, అరెస్టు చేసేందుకు కుట్రలు పన్నిందని బీఆర్ఎస్ శ్రేణులు విమర్శిస్తున్నాయి. గవర్నర్ నుంచి అనుమతి లభించిన వెంటనే ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాలని మంగళవారం సీఎస్ శాంతికుమారి ఏసీబీకి లేఖ రాశారు. దీంతో బుధవారం సాయం త్రం ఎంఏయూడీ సెక్రటరీ దాన కిశోర్ ఏసీబీకి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ఏసీబీ డీఎస్పీ మాజిద్ అలీఖాన్ తెలిపారు. ఎన్నికల నియమావళిని ధిక్కరిస్తూ, ప్రభుత్వ అనుమతి లేకుండా, ముందస్తు సమాచారం ఇవ్వకుండా రూ.54,88,87,043 కోట్లను యూకేకు చెందిన 'ఫార్ములా ఈ ఆపరేషన్స్ లిమిటెడ్' (ఎఫ్ఈఓ) కంపెనీకి హిమాయత్‌నగర్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు నుంచి బదిలీ చేయించారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు ఏ1గా మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఇతరులపై కేసు నమోదు చేశారు. ఐసీపీ (బీఎన్ఎస్) 13(1) (ఏ), 13(2), సీపీయాక్ట్ 409, 120 (బీ) సెక్షన్స్ కింద అభియోగాలు మోపారు. ఈ మేరకు నాంపల్లి ఏసీబీ కోర్టుకు ఏసీబీ అధికారులు వివరణ ఇచ్చారు. రూ.10 కోట్లకు మించి బదిలీ జరిగితే ప్రభుత్వం, ఆర్థికశాఖ అనుమతి అవసరమని, సీజన్ 10 ఫార్ములా ఈ రేసింగ్‌కు స్పాన్సర్స్ లేక పోవడంతో హెచ్ఎండీఏ నిధులు మళ్లించారని, దీంతో విదేశీ కంపెనీకి చెల్లింపులతో హెచ్ఎండీఏకు అదనపు పన్ను భారమైందని దానకిశోర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. కేటీఆర్ సహా ఇతర అధికారులను విచారించేందుకు ఏసీబీ డీజీ విజయ్‌కుమార్ బంజారాహిల్స్‌లోని కేంద్ర కార్యాలయంలో ప్రత్యేకంగా ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలో ప్రత్యేకంగా బృందాన్ని విచారణ కోసం ఏర్పాటు చేసినట్టు తెలిసింది. ఈ టీమ్‌లో పది మంది సిబ్బంది ఉన్నట్టు సమాచారం. విచారణ వివరాలు ఎప్పటికప్పుడు ఏసీబీ ఉన్నతాధికారికి, వారి నుంచి ప్రభుత్వానికి చేరేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తెలిసింది. ఈ క్రమంలో కేటీఆర్‌కు త్వరలోనే విచారణ నోటీసులను ఏసీబీ అధికారులు ఇవ్వనున్నారు. ఇప్పటికే కేటీఆర్ ప్రెస్‌మీట్ పెట్టి రాష్ట్ర ప్రజలకు ఈ–కార్ రేస్ గురించి వాస్తవాలు వెల్లడిరచడంతో ఆయనను అక్రమంగానైనా అరెస్టు చేస్తారనే ప్రచారం జరుగుతున్నది. ఇప్పటికే పలు అక్రమ అరెస్టులతో ప్రభుత్వానికి చెడ్డపేరు రావడంతో కేటీఆర్ విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో అసెంబ్లీ ముగిసిన వెంటనే నోటీసులు అందజేస్తారని సమాచారం.



శనివారం, తెలంగాణ
21 డిసెంబర్ 2024
www.ninadam.co.in

# తేమశాతంలో తేడా వస్తే చర్యలు తప్పవు

**• సీఎం నారా చంద్రబాబునాయుడు**



**అమరావతి, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** తేమశాతంలో సేవాకేంద్రం వద్ద ఎంత రీడింగ్ వస్తే మిల్లు వద్ద కూడా అంతే రీడింగ్ రావాలని.. కానీ దానిలో మార్పు ఉంటే చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. కృష్ణా జిల్లా గంగూరులో రైతు సేవాకేంద్రాన్ని సీఎం చంద్రబాబు, మంత్రులు నాదెండ్ల మనోహర్, కొల్లు రవీంద్ర శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సేవ కేంద్రంలో ఓ రైతుతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. రైతు నుంచి ధాన్యం ఎలా సేకరిస్తారో సీఎంకు సేవాకేంద్రం సిబ్బంది చూపించారు. ధాన్యం తాను ఎలా అమ్ముతున్నది సీఎం చంద్రబాబుకు రైతు ఆకునూరి సాంబశివరావు వివరించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది పంట చాలా బాగా పండిందని రైతు వెల్లడించారు. మిషన్ కోత వల్ల రూ. 5, 6 వేలు ఎకరానికి ఈ ఏడాది కలిసి వచ్చిందని రైతు తెలిపారు. దీనికి దిగుబడి పెరగడం కూడా కారణమని రైతు సాంబశివరావు తెలిపారు. గడ్డిని బయోఫ్యూయల్ ప్లాంట్ వాళ్లు తీసుకుంటే మరో రూ.5వేలు వరకూ వస్తుందని రైతు తెలిపారు. గతంలో మనుషులు కోస్తే ఎకరానికి రూ. 6వేలు కోతకు, మరో రూ. 6వేలు కుప్ప వేయడానికి అయ్యేదని రైతు తెలిపారు. తొలకానికి మరో రూ. 3 వేలు ఖర్చు అయ్యేదని అన్నారు. ఈ లెక్కన అన్ని కలుపుకుని మనుషుల ద్వారా వ్యవసాయం చేస్తే రూ. 25వేలు దాకా ఖర్చు వచ్చేదని చెప్పారు. ధాన్యం డబ్బుల్లో కోత లేదు.. డబ్బులు కరెక్టుగానే వస్తున్నాయని చెప్పారు. ఇప్పుడు ఉన్న వ్యవస్థ బాగానే పనిచేస్తోందని అన్నారు. కోత మిషన్లు బయటనుంచి వస్తున్నాయని వివరించారు. ప్రొక్యూర్మెంట్‌కు షెడ్యూలింగ్ మొత్తం ఒకటిగా లేదా... వేర్వేరుగా పంట కోత కోస్తే పార్ట్ షెడ్యూలింగ్ ఇస్తామని సీఎం చంద్రబాబుకు సేవాకేంద్రం సిబ్బంది వివరించారు. రైతుకు దిగుబడి ఎంత వస్తుందో కూడా నమోదు కావాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఎవరి దగ్గరైనా బాగా పంట పండితే సాగు పద్ధతులు ఏంటో తెలుసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. వరి పంట వేసే రకం తినగలిగేది అయి ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. టెక్నాలజీని ఉపయోగించుకొని ఏ గ్రామంలో ఎంత ప్రొడెక్టివిటీ వచ్చిందో చెప్పాలని అన్నారు. ధాన్యం తేమశాతాన్ని ఎలా గణిస్తారో స్వయంగా సీఎం చంద్రబాబు పరిశీలించారు. సీజన్ ముందు అన్ని మిషన్లను తేమ విషయంలో క్యాలిబ్రేట్ చేస్తామని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు.

## త్వరలోనే ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం

**• మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**అమరావతి, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** త్వరలో మహిళలకు ఉచిత బస్ సదుపాయం కల్పిస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రకటించారు. ప్రజలకు అందుబాటులో ఏపీఎస్ఆర్టీసీ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. ద్వారకా బస్ స్టేషన్‌లో ఏపీఎస్ఆర్టీసీ డోర్ డెలివరీ సర్వీస్‌ను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... కార్గో సర్వీస్‌ను డోర్ డెలివరీ ప్రారంభించటం సంతోషంగా ఉందని చెప్పారు. గ్రామాల నుంచి నగరాలకు అనుసంధనం చేసే ఘనత ఏపీఎస్ఆర్టీసీ సొంతమన్నారు. ప్రజలకు సేవ చేసే సిబ్బంది మరింత చేరువ కావటానికి డోర్ డెలివరీ సేవలు ప్రారంభించినట్లు తెలిపారు. సంస్థలో పని చేసే వారికి మంచి ఫలితాలు అందించేందు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. భారత్ దేశంలో నంబర్ వన్‌గా ఏపీఎస్ఆర్టీసీను నిలబెడతామని చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో మంచి బస్సులను ప్రయాణికుల కోసం సిద్ధం చేశామన్నారు. కొద్ది రోజుల్లో 500 కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ప్రయాణికుల భద్రతకు ఏపీఎస్ఆర్టీసీ ముందు ఉంటుందని అన్నారు. ఆక్రమణలకు గురైన ఏపీఎస్ఆర్టీసీ భూములు వెనక్కి తీసుకుంటామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

## విచారణకు హాజరైన దువ్వాడ శ్రీనివాస్



**శ్రీకాకుళం జిల్లా,డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మాధురితో కలసి పోలీసుల విచారణకు హాజరయ్యారు. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై దువ్వాడ అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో అతనిపై స్థానిక జనసేన నేతలు చేసిన ఫిర్యాదుతో కేసు నమోదైంది. నవంబర్ 18 న కేసు నమోదు చేసిన టెక్కలి పోలీసులు.. దువ్వాడకు 41 ఏ నోటీసులు ఇచ్చి.. విచారణకు రావాలని పేర్కొన్నారు. దీంతో దువ్వాడ శ్రీనివాస్ శుక్రవారం మధురితో కలిసి విచారణకు వచ్చారు. కాగా ఆంధ్రప్రదేశ్‌లో సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్‌సీపీ నేతలపై అనేక కేసులు నమోదు కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో తాజాగా ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌కు టెక్కలి పోలీసులు షాక్ ఇచ్చారు. విచారణకు హాజరుకావాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌కు 41ఏ నోటీసులు జారీ చేసింది. తాజాగా దువ్వాడ శ్రీనివాస్‌పై జనసేన కార్యకర్తలు పోలీసులకు ఫిర్యాదు చేయగా, పవన్ కళ్యాణ్‌పై దువ్వాడ శ్రీనివాస్ తీవ్ర వ్యాఖ్యలు చేయడంతో స్పందించిన పోలీసులు.. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దువ్వాడ శ్రీనివాస్‌కు నోటీసులు జారీ చేశారు. అయితే నోటీసులపై స్పందించిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్.. ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చినా తాను భయపడేది లేదన్నారు. టీడీపీ సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జనసేన కార్యకర్తలు దౌర్జన్యానికి పాల్పడ్డారని, వారిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. జనసేన కార్యకర్తల ఆగడాలపై తాను పోలీస్ స్టేషన్‌లో సాక్షాలతో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోకపోవడంపై దువ్వాడ శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రెండేళ్ల క్రితం చేసిన వ్యాఖ్యలకు పోలీసులు ఇప్పుడు 41ఏ నోటీసులు ఇచ్చి అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని దువ్వాడ శ్రీనివాస్ ఎద్దేవా చేశారు.

# అర్హులైన పేదలందరికీ పక్కా ఇళ్లు



**• నారా భువనేశ్వరి**

**అమరావతి, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** అర్హులైన పేదలందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. చిత్తూరు జిల్లాలోని కుప్పంలో నాలుగు రోజుల పర్యటనలో భాగంగా రెండో రోజు శుక్రవారం ఆమె పర్యటన కొనసాగింది. వనగుట్టపల్లిలో రచ్చబండ వద్ద మహిళలతో నారా భువనేశ్వరి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అన్నా క్యాంటీన్లతో పేదలకు అన్నం పెడుతున్నామని, పేదలందరికీ ఇళ్లు కట్టిస్తామని, కుప్పాన్ని ఎడ్యుకేషనల్ హబ్‌గా మారుస్తామని నారా భువనేశ్వరి అన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ హాయంలో రాష్ట్రంలో ఇండస్ట్రీలు భయపడి అన్నీ వెనక్కి వెళ్ళిపోయాయని, చంద్రబాబు నాయుడు సీఎం అయిన తర్వాత ఇప్పుడిప్పుడే పరిశ్రమలు వస్తున్నాయని నారా భువనేశ్వరి అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున ఎన్నో సేవా కార్యక్రమం చేస్తున్నామని, నిరుపేద కుటుంబాలకు విద్యార్థులకు ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున ఆర్థికంగా సహాయ సాకారం అందిస్తున్నామని తెలిపారు. కుప్పం అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు రోడ్లు, వీధి దీపాలు, కాలువలు నూరు శాతం పూర్తి చేస్తారని తెలిపారు. హంద్రీనీవా కాలువ పనులు పూర్తి చేసి రైతులకు నీరును అందుబాటులో తెస్తారని, రైతులు పండించే పంటల కోసం కార్గో ఎయిర్‌పోర్టు విమానాశ్రయాన్ని త్వరలో ప్రారంభిస్తామన్నారని నారా భువనేశ్వరి చెప్పారు. వైఎస్సార్‌సీపీ హాయంలో గంజాయి విచ్చలవిడిగా అమ్మకాలు చేపట్టారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత చంద్రబాబు గంజాయి లేకుండా యావత్ ఆంధ్రప్రదేశ్‌లోని కమిటీ ఒకటి వేశారని తెలిపారు. కరువు రహితం అనేది ఆంధ్ర రాష్ట్రంలో విజన్ 2047 ప్రారంభించారని, ఆంధ్రప్రదేశ్ ప్రశాంతంగా.. రోల్ మోడల్‌గా చేసి ప్రతి ఒక్కరూ వారి కుటుంబాలతో సంతోషంగా ఉండాలనే మంచి ఆలోచనతో.. ధ్యేయంతో సీఎం చంద్రబాబు ముందుకు వెళుతున్నారని అన్నారు.

## వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేష్‌కు

# సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ..



**• మధ్యంతర బెయిల్‌కు నిరాకరణ**

**అమరావతి, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేష్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది . వెలగపూడిలో మరియమ్మ హత్య కేసులో అరెస్టయిన సురేష్ మధ్యంతర బెయిల్ కోసం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ప్రశాంత్ కుమార్ ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. అతడికి మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు నిరాకరిస్తూ తదుపరి విచారణను జనవరి 7వ తేదీకి వాయిదా వేసింది. 2020లో కేసు నమోదైతే ఇప్పుడు దర్యాప్తు చేస్తున్నారని సురేష్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఎఫ్ఐఆర్ నమోదైన వెంటనే కేసు విచారణ ఎందుకు చేపట్టలేదని ధర్మాసనం ప్రశ్నించింది. అప్పుడు మీ ప్రభుత్వమే అధికారంలో ఉంది, విచారించి ఉండాల్సింది . అప్పుడు విచారించి ఉంటే నిర్దోషిత్వం బయటపడేది కదా అంటూ ఎదురు ప్రశ్నించింది. గత ఐదేళ్లలో ఎస్సీ, ఎస్టీ కేసులపై సమీక్షించ లేదని ప్రభుత్వ తరఫు న్యాయవాది వాదించారు. సురేష్ నేరచరిత్ర, మరియమ్మ హత్య కేసు వివరాలు కోర్టు ముందుంచారు. కేసుల వివరాలు చెప్పకుండా సురేష్ కోర్టును తప్పుదారి పట్టిస్తున్నారని సిద్ధార్థలూత్రా ఆరోపించగా గతంలో నమోదైన కేసుల వివరాలు చెప్పకపోవడంపై సురేష్ లాయర్లపై కోర్టు అసహనం వ్యక్తం చేసింది. మరిన్ని వివరాలిచ్చేందుకు కొంత సమయ ఇవ్వాలని సురేష్ తరఫు న్యాయవాదులు కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో మధ్యంతర బెయిల్ మంజూరు చేయలేమని స్పష్టం చేశారు.


**CAPITAL INDIA HOME LOANS LIMITED**

CAPITAL INDIA Home Loan

CIN NO. U65990DL2017PLC322041

నమోదిత చిరునామా 701, 7వ అంతస్తు, అగర్వాల్ కార్పొరేట్ టవర్, ప్లాట్ నెం. 23, జిల్లా కేంద్రం, రాజేంద్ర ప్లేస్, న్యూ ఢిల్లీ - 110 001

**స్వాధీనతా ప్రకటన**
(అనుబంధం-IV) (రూల్-8(1) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **క్యాపిటల్ ఇండియా హోమ్ లోన్స్ లిమిటెడ్, (CIN NO.U65990DL2017PLC322041)** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు **15.10.2024తో** జారీచేసిన **డిమాండ్ నోటీసు** ప్రకారం **ఋణగ్రహీతలు: గంగాధర్ చంద్ర శేఖర్ మరియు లక్ష్మీ నరసమ్మ గంగాధర్, ఋణఖాతా నెం. HLNHFLVJW0015658** వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తము **తేది: 14.10.2024 నాటికి రూ. 30,29,210/- (రూపాయలు ముప్పై లక్షల ఇరవై తొమ్మిది వేల రెండు వందల పది మాత్రమే)** మరియు తేది. 15.10.2024 నుండి దానిపై తదుపరి వడ్డీ మరియు చార్జీలు, ఋణ ఒప్పందం నిబంధనల ప్రకారం లెక్కించిన/లెక్కించవలసిన వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు ఋణగ్రహీతలు ఋణబకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సదరు రూల్స్‌లో రూల్ 8తో చదవబడు చట్టం యొక్క సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఈ క్రింద తెలియజేసిన ఆస్తిని ఈ దిగువ సంతకముదారు **18.12.2024న లాంఛనముగా స్వాధీనము** చేసుకున్నారని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి ఋణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **క్యాపిటల్ ఇండియా హోమ్ లోన్స్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం **తేది: 14.10.2024 నాటికి రూ. 30,29,210/- (రూపాయలు ముప్పై లక్షల ఇరవై తొమ్మిది వేల రెండు వందల పది మాత్రమే)** మరియు దానిపై తదుపరి వడ్డీ మరియు చార్జీల క్రింద వర్తించును.

సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను వినియోగించుకొనుచూ మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసిందిగా ఋణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ:**

ఆంధ్రప్రదేశ్-520007, కృష్ణా జిల్లా, పెనమలూరు, కానూర్ గ్రామం & గ్రామ పంచాయతి లోని ఆర్ఎస్ నెం.154/1, 157/ఎ & బి లలో ప్లాట్ నెం.187పై నిర్మించిన **"శ్రీ సాయి నివాస్"** లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.0.01 తో పాటు అన్ని హక్కులు (హక్కులకు పరిమితి లేకుండా వినియోగించుకొనుటకు మరియు కామన్ ఏరియాలు, సదుపాయములు, వసతులు, అభివృద్ధి హక్కులు మొ॥గు వాటితో కలుపుకొని) (వర్తించు విధముగా) మరియు ఫర్నీచర్, ఫిక్సర్లు, ఫిటింగ్‌లు మరియు అటాచ్ చేసిన వాటితో కాలుపుకొని **సరిహద్దులు: తూర్పు: టైటిల్ డీడ్ ప్రకారం, పడమర: టైటిల్ డీడ్ ప్రకారం, ఉత్తరం: టైటిల్ డీడ్ ప్రకారం, దక్షిణం: టైటిల్ డీడ్ ప్రకారం.**

**తేది: 18.12.2024** — **అధీకృత అధికారి**
**ప్రదేశం: విజయవాడ** — **క్యాపిటల్ ఇండియా హోమ్ లోన్స్ లిమిటెడ్**



Arcil Premier ARC

**అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్ (ఎఆర్‌సిఐఎల్)**
వివిధ Arcil ట్రస్ట్‌ల యొక్క ట్రస్టీగా సామర్థ్యముతో వ్యవహరిస్తున్న.
Arcil కార్యాలయం: ది రూబీ, 10వ అంతస్తు, 29, సేనాపతి బాపట్ మార్గ్, దాదర్ (వెస్ట్) ముంబయి- 400028,
బ్రాంచ్ కార్యాలయం: ఫ్లాట్ నెం. 207, 2వ అంతస్తు, భువన టవర్స్, ముగ్ధా షాపింగ్ మాల్ పైన, ఎస్.డి.రోడ్, ప్యాట్నీ, సికింద్రాబాద్- 500003.
Website: https://auction.arcil.co.in; | CIN-U65999MH2002PLC134884

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్స్ 6, 8 & 9తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI యాక్ట్) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఆన్‌లైన్ ఇ-వేలం ద్వారా అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన.**

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి **ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/ తనఖాదారు(లు)కు** తెలియజేయునది ఏమనగా వివిధ **Arcil** ట్రస్ట్‌ల **("ARCIL)** యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తున్న అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్‌కు తనఖా/కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తిని (నమోదిత అసైన్‌మెంట్ అగ్రిమెంట్‌లు ప్రకారం ఆర్థిక ఆస్తి అసైన్‌మెంట్‌ను అనుసరించి) స్వాధీనము చేసుకున్నారు. సదర స్థిరాస్తిని బకాయి మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ, చార్జీలు, వ్యయాలు మరియు ఇతర అనుషంగీక ఖర్చులతో వసూలు చేసుకొనుటకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002(రూల్స్) లోని రూల్స్ 6, 8 & 9తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధనల ప్రకారం దిగువ వివరించిన విధముగా ఆన్‌లైన్ ఇ-వేలం ద్వారా **"ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే", "అక్కడ ఏమున్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉంటే అదే"** మరియు ఏటువంటి రీకోర్స్‌లేని ప్రాతిపదికన విక్రయించబడును.

| ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/లు/హామీదారు/లు/ తనఖాదారు/లు పేరు | ఎల్ఎఎన్ నెం. & సెల్లింగ్ బ్యాంక్ | ట్రస్ట్ పేరు | SARFAESI నోటీస్ తేది: 14.07.2022 ప్రకారం బకాయి మొత్తం | స్వాధీనత రకము & తేది | తనిఖీ తేది | ఆస్తి రకము మరియు ఏరియా | బయానా | రిజర్వు ధర | ఇ-వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ఋణగ్రహీత: మృత్యుంజయ రావు పత్రిని | SVISH0003410 మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (MHFL) | ARCIL-Retail Loan Portfolio-087-A-TRUST | 13.07.2022 నాటికి రూ.15,07,160/- + దానిపై తదుపరి వడ్డీ + లీగల్ చార్జీలు | భౌతికముగా 24-08-2024 | అభ్యర్థనపై ఏర్పాటు చేయబడును | నివాస ఫ్లాట్ విస్తీర్ణము 1020 చ.అ.లు (ఎస్‌బియుఎ) | రూ.2,23,100/- (రూపాయలు రెండు లక్షల ఇరవై మూడు వేల ఒక వంద మాత్రమే) | రూ. 22,31,000/- (రూపాయలు ఇరవై రెండు లక్షల ముప్పై ఒక్క వేలు మాత్రమే) | 24-01-2025 న సా.4.00 గం.లకు. |

వేలం వేయబడుతున్న సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యజమాని మృత్యుంజయ రావు పత్రిని: గాజువాక రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెందుర్తి మండలం, నరవ గ్రామం, సర్వే నెం. 54/4ఎ ద్వారా కవర్ చేయబడిన ఆర్‌సి నెం. 6416/08/ఎల్1, తేది: 09.02.2011, ఆర్‌సి నెం. 30824/12/ఎల్3, తేది: 16.08.2012 మరియు ఆర్‌సి నెం.6367/08/ఎల్1 తేది: 09.02.2011 ప్రకారం వియుడిఏ ద్వారా క్రమబద్ధీ చేయబడుతున్న ప్లాట్ నెం.లు 110, 111ఎ, 111బి, 112 వద్ద ఉన్న లైఫ్ హ్యాపీ హోమ్స్ యొక్క స్టిల్ట్ ఫ్లోర్‌లో 50 చ.అ.ల బైక్ పార్కింగ్ మరియు 3వ అంతస్తు 1020 చ.అ.ల (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలుపుకొని) ప్లింత్ ఏరియా తో ఫ్లాట్ నెం. 402 & 403 గల ఫినిష్ లెవెల్ ఫ్లాట్‌తో 600 చ.గ.లు లేదా 501.67 చ.మీ.ల విస్తీర్ణము గల అవిభాజ్య మరియు అనిర్దేశిత వాటా కలిగిన 40 చ.గ.లు లేదా 33.445 చ.మీ.ల విస్తీర్ణము గల ఆస్తి యావత్తు. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: 6' కారిడార్ & లిఫ్ట్, దక్షిణం: ఓపెన్ స్పేస్, తూర్పు: ఓపెన్ స్పేస్, పడమర: ఫ్లాట్ నెం. 401. ప్లాట్ సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 113లోని స్థలము, పడమర: 30 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.లు 120, 121, 122లోని స్థలాలు.

| | | | |
|---|---|---|---|
| ఎఆర్‌సిఐఎల్‌కు తెలిసిన పెండింగ్ బకాయిలు | Nil | ఎఆర్‌సిఐఎల్‌కు తెలిసిన తాకట్టు ఋణభారములు/బకాయిలు | Nil |
| బిడ్ దాఖలు కొరకు ఆఖరి తేది | అదే రోజున వేలంకి 2 గం.ల ముందు | బిడ్ పెంపుదల మొత్తం | బిడ్ డాక్యుమెంట్‌లో తెలిపిన విధముగా |
| దిగువ పేరున డిమాండ్ డ్రాఫ్ట్ చేయబడాలి | ARCIL-Retail Loan Portfolio-087-A-TRUST | సమానముగా చెల్లించవలెను | |
| RTGS వివరాలు | ARCIL-Retail Loan Portfolio-087-A-TRUST, Trust Account No: 57500001224262, HDFC Bank Limited, Branch: Kamla Mill, Mumbai, IFSC Code: HDFC0000542 | | |
| సంప్రదించాల్సిన వ్యక్తి పేరు & నెంబర్ | శివపోలుపర్తి : 9550491890 (smsales5@manappuramhomefin.com), మహేష్ బంగెర – 9004173256 (mahesh.bangera@arcil.co.in), గంట శ్రీరామ్ – 9849724797. | | |

నిబంధనలు మరియు షరతులు: వేలం విక్రయం ఇ-వేలం ద్వారా https://auction.arcil.co.inవెబ్‌సైట్ ద్వారా నిర్వహించబడుతోంది మరియు బిడ్ డాక్యుమెంట్ యొక్క నిబంధనలు మరియు షరతుల ప్రకారం, మరియు విధానం అందులో నిర్దేశించబడింది.

1. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ డౌన్, పవర్ ఫెయిల్యూర్ మొదలైన వాటికి అధీకృత అధికారి ("ఎఓ")/ఎఆర్‌సిఐఎల్ బాధ్యత వహించదు.
2. వేలం యొక్క ఏ దశలోనైనా, ఎఓ వేలంపాటను అంగీకరించవచ్చు/తిరస్కరించవచ్చు/సవరించవచ్చు/రద్దు చేయవచ్చు/ఆఫర్ లేదా వేలంపాటను వాయిదా వేయవచ్చు.
3. వర్తించే చట్టం ప్రకారం అతని/ఆమె/దాని పేరున విజయవంతమైన కొనుగోలుదారు/బిడ్‌దారు ఏదైనా చట్టబద్ధమైన బకాయిలు, పన్నులు, చెల్లించవలసిన రుసుములు, కొనుగోలు పరిశీలనపై వర్తించే జీఎస్‌టి,స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు మొదలైనవాటిని సెక్యూర్డ్ ఆస్తిని తెలియజేయడానికి/బట్వాడా చేయదానికి చెల్లించాల్సిన అవసరం ఉంది.
4. ఉద్దేశించిన బిడ్డర్లు తమ బిడ్‌ను సమర్పించే ముందు, వారి స్వంత స్వతంత్ర విచారణలు/తగిన శ్రద్ధ, సురక్షిత ఆస్తి యొక్క శీర్షిక మరియు సురక్షిత ఆస్తులను ప్రభావితం చేసే క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలు, చట్టబద్ధమైన బకాయిలు మొదలైన వాటికి సంబంధించి తమ బిడ్‌ను సమర్పించే ముందు చేయాలి. వేలం ప్రకటన ఏ విధమైన నిబద్ధత లేదా ఎఆర్‌సిఐఎల్ యొక్క ప్రాతినిధ్యాన్ని ఏర్పరచదు మరియు ఏర్పరచదు. ఎఆర్‌సిఐఎల్ యొక్క అధీకృత అధికారి ఏదైనా థర్డ్-పార్టీ క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలకు ఏ విధంగానూ బాధ్యత వహించరు.
5. వార్తాపత్రికలో ప్రచురించబడిన వేలం నోటీసులో పేర్కొన్న వివరాలు దిగువ సంతకం చేసిన వారి యొక్క ఉత్తమ సమాచారం కోసం పేర్కొనబడ్డాయిబీ అయితే కింద సంతకం చేసినవారు ఏదైనా పొరపాటు, తప్పు ప్రకటన లేదా లోపానికి బాధ్యత వహించరు/బాధ్యత వహించరు.
6. చెప్పబడిన బకాయిలకు బాధ్యత వహించే ఋణగ్రహీత/గ్యారంటర్లు/తనఖాదారులు, పైన పేర్కొన్న వేలం విక్రయం యొక్క హెూల్డింగ్ గురించి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 8 మరియు 9 కింద ఈ విక్రయ నోటీసును నోటీసుగా పరిగణించాలి.
7. ఇక్కడ షెడ్యూల్ చేయబడిన వేలం ఏ కారణం చేతనైనా విఫలమైతే, ఎఆర్‌సిఐఎల్ నియమాలు మరియు చట్టంలోని రూల్ 8(5)లోని నిబంధనల ప్రకారం ఏదైనా ఇతర పద్ధతుల ద్వారా సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించే హక్కును కలిగి ఉంటుంది.

ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి
తేదీ: 21-12-2024 — అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్.


# బీజేపీ ఎంపీల ప్రవర్తన ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ

**• వైఎస్ షర్మిల**



**అమరావతి, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్‌పై చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నుంచి దృష్టిని మళ్లించడానికి బీజేపీ కొత్త నాటకం ఆడుతుందని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ట్విట్టర్ వేదిక ద్వారా ఆరోపించారు. అమిత్ షా రాజీనామా చేసి, క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ పార్లమెంట్ లోపలికి వెళితే బీజేపీ ఎంపీలు అడ్డుకుని పక్కకు తోయడం వారి అహంకారానికి నిదర్శనమని అన్నారు. ఈ తోపులాటలో మల్లికార్జున ఖర్గే కిందపడిపోయారని తెలిపారు. బీజేపీ ఎంపీలు వారిలో వారే కొట్టుకుని రాహుల్ గాంధీపై నింద మోపుతున్నారని ఆరోపించారు. వారి ప్రవర్తన ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా నిలుస్తోందని విమర్శించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ విధానాలు ఎప్పుడూ అంబేద్కర్‌కు వ్యతిరేకంగా ఉంటాయని, అంబేద్కర్ జ్ఞాపకాలను చెరిపివేయాలని కోరుకుంటున్నాయని ఆరోపించారు. అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యల వీడియోను డిలీట్ చేయాలంటూ 'ఎక్స్'కు కేంద్రం నోటీసులు ఇవ్వడం చూస్తుంటే వారు తప్పు చేశారని అర్థమవుతోందని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కాషాయం మూకపై పోరాటం చేస్తూనే ఉంటుందని వెల్లడించారు.

# పరిటాల రవి హత్య కేసు నిందితుల విడుదల




**అమరావతి, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** మాజీ మంత్రి, టీడీపీ నాయకుడు పరిటాల రవి హత్యకేసులో నిందితులు శుక్రవారం జైలు నుంచి విడుదలయ్యారు. నిందితులకు శిక్ష పడి 18 ఏళ్లుగా కడప సెంట్రల్ జైలులో ఉన్నారు. నిందితులు హైకోర్టులో పెట్టుకున్న బెయిల్ పిటిషన్‌పై జరిగిన విచారణ అనంతరం హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో నిందితులైన పండు నారాయణ రెడ్డి, రేఖమయ్య, రంగనాయకులు వడ్డే కొండ, ఓబిరెడ్డి జైలు నుంచి విడుదలయిన వారిలో ఉన్నారు. వీరంతా ప్రతి సోమవారం సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో హాజరు కావాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. రూ.25వేల రెండు పూచీకత్తులు ఇవ్వాలని, జైలు నుంచి విడుదలయ్యాక సత్ప్రవర్తన సరిగా లేకపోతే వచ్చే ఫిర్యాదు మేరకు బెయిల్ రద్దు చేస్తామని కోర్టు హెచ్చరించింది. పరిటాల రవి 2005 జనవరి 24వ తేదీన ప్రత్యర్థుల చేతిలో దారుణ హత్యకు గురయ్యారు. పార్టీ కార్యాలయం నుంచి బయటకు వస్తుండగా అతడిపై దాడిచేసి చంపివేశారు.

# సింగరేణిలో రక్షణ చర్యలేవి?

- కార్మికుల ప్రాణాలతో చెలగాటం
- యాజమాన్యాన్ని నిలదీస్తున్న కార్మిక సంఘాలు



**మణుగూరు, డిసెంబర్ 20(నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సింగరేణి కాలరీస్ సంస్థ లో అధికారులు రక్షణ చర్యలు చేపట్టకపోవడంతో, తరచూ ప్రమాదాలు జరుగుతున్నట్లు కార్మికసంఘాలఆరోపిస్తున్నాయి. శుక్రవారం ఓసి టు ఉపరితల గనిలో ఓబి మట్టి తోలకాల్లో డంపర్ ప్రమాదంలో మృతి చెందిన ఆపరేటర్ మాల్ చందు మృతి చెందటం చాలా విచారించ తగ్గ విషయమని వారు ముక్తకంఠంతో ఆరోపిస్తున్నారు. బొగ్గు ఉత్పత్తి తప్ప అధికారులు రక్షణ చర్యలు చేపట్టకుండా నిత్యం కార్మికులపై ఒత్తిడి తెస్తున్నారని వారు ఆరోపించారు. దీంతో కార్మికుల ప్రాణాలను పణంగా పెట్టి సింగరేణి సంస్థకు ఆదాయం తెస్తున్న కార్మికులకు రక్షణ లేకుండా పోయిందని వారు ఆరోపించారు. సింగరేణి సంస్థలో ఏడాదిలో రెండుసార్లు రక్షణ వారోత్సవాలు ఆనవాయితీగా నిర్వహించడం అలవాటుగా మారిపోయిందని వారు పేర్కొన్నారు. రక్షణ వారోత్సవాల్లో చెప్పే వాటికి ఆచరించే పద్ధతులకు ఎటువంటి సంబంధం లేకుండా పోయిందని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి, రక్షణ చర్యలు కేవలం కాగితాలకే పరిమితం అవుతున్నాయి తప్ప ఆచరణలో సాధ్యం కావడం లేదని వారు ఆరోపించారు. దీంతో సింగరేణి యాజమాన్యం కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందే తప్ప రక్షణ చర్యలు చేపట్టడం లేదని పేర్కొన్నారు. ఉపరితల గనులలో నిత్యం సంచరించే డంపర్లకు డేంజర్ పాయింట్లు యు పాయింట్లు లేకపోవడం వలన తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. ఇదే విషయాన్ని సింగరేణి దృష్టికి ఎన్నిసార్లు విన్నవించిన రక్షణ చర్యలు చేపట్టడం లేదని వారు ఆరోపించారు. మట్టి డంపింగ్ యార్డ్ లో డంపర్ అన్లోడ్ చేసే దగ్గర సేఫ్టీ గా బర్మా కట్ట ఏర్పాటు చేయాల్సి ఉంది. డంపింగ్ యార్డ్ లో బర్మా కట్టలు ఏర్పాటు చేయకపోవడంతో ఇటువంటి ప్రమాదాలు జరిగి ఎంతో మంది కార్మికుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. డంపర్ లకు రక్షణగా డంపింగ్ ప్రదేశాలలో స్పాటర్స్ ఉండాలని, డంపర్ అన్లోడ్ చేసి వెళ్లేటప్పుడు ఇవి రక్షణగా ఉండి డంపర్ కు ప్రమాదం జరగకుండా చూస్తాయని వారన్నారు. ఇటువంటి ఎంతో విలువైన రక్షణ చర్యలు వదిలేసి కార్మికులపై తీవ్ర ఒత్తిడి తెస్తూ ట్రిప్పులు కోసం కార్మికుల ఇబ్బంది పెడుతుందని వారు ఆరోపించారు. డంపర్ ద్వారా సరైన ట్రిప్పులు పడని ఆపరేటర్లపై డిపార్ట్మెంట్ పరంగా ఛార్జి మెమోలు ఇస్తున్నారని వారు ఆరోపించారు. సింగరేణి అధికారులు ట్రైనీ డంప్ ఆపరేటర్లు మీది కూడా తీవ్ర ఒత్తిడి చేస్తూ ఉత్పత్తి పైనే దృష్టి పెడుతున్నారు తప్ప కార్మికుల రక్షణ కోసం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. సింగరేణి యాజమాన్యం తరపున కార్మికులపై ఒత్తిడి తెచ్చే సూపర్వైజర్స్ పై చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటియుసి ఐ ఎన్ టి యు సి ఇతర కార్మిక సంఘ నేతలుఆరోపిస్తున్నారు.

## వక్ఫ్ భూములు అన్యాక్రాంతం అవుతుంటే చర్యలేవి

- మైనారిటీ నాయకులు ఎస్ఎం గౌసన్



**కొడంగల్, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** కొడంగల్ నియోజకవర్గ పరిధిలో ఉన్న వందలాది ఎకరాల వక్ఫ్ బోర్డు భూములను కొందరు వ్యక్తులు దర్జాగా క్రయవిక్రయాలు జరుపుతున్నారనీ, దీనిపై అధికారులు నిఘాపెట్టడం లేదని కొడంగల్ మైనారిటీ నాయకుడు ఎస్ ఎం గౌసన్ మండిపడ్డారు.అనుమతులు లేకుండానే పలుచోట్ల పలువురు అక్రమనిర్మాణాలు చేపడుతూ, కబ్జాచేస్తున్నారనీ ఆయన అన్నారు. ఈవిధంగా వక్ఫ్ బోర్డు భూములు, కబ్జాలకు, క్రయవిక్రయాలకు గురి అవుతుంటే అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. అధికారులు ఇలాగే ఉదాసీనత వ్యవరిస్తే రేపు రేపు వక్ఫ్ భూములన్నీ అన్యాక్రాంతం అవుతాయన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్య శిబిరం



**మహేశ్వరం, డిసెంబర్ 20 (నినాదం న్యూస్) :** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల మండలం ఎక్కుయిపల్లి గ్రామంలో నాలుగో రోజు సందర్భంగా మహాత్మా గాంధీజి పూలమాలవేసి వైద్య శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ ఉప్పల వెంకటేష్ చిన్న కుమారుడు అనిల్ కోడలు భావన డీసీసీబీ జిల్లా డైరెక్టర్ చైర్మన్ గంప వెంకటేష్ సీనియర్ నాయకులు జోగు వీరన్న గ్రామస్తులతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఎక్వాయిపల్లి గ్రామంలో ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ సహకారంతో జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ మరియు గంప లక్ష్మయ్య గుప్త చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం డాక్టర్ ఉప్పల అఖిల్, డాక్టర్ ఉప్పల అనిల్, డాక్టర్ భావన గారు ప్రారంభించి స్వయంగా 333 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేయడం చేసారు. సీనియర్ నాయకుడు జోగు వీరయ్య మాట్లాడుతూ వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లే వారికి ఈ వైద్య శిభిరం సుర్ణావకాశం అలాగే ప్రైవేట్ దవాఖానలో వేలకు వేల రూపాయలు చెల్లించాలి కానీ ఉచితంగా నాణ్యత మైన మందులు ఇవ్వడం గొప్ప అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముత్యాలు, సత్తయ్య, బిక్షపతి, చంద్రయ్య, సాయిలు, వెంకటరెడ్డి, జంగయ్య, నర్సింహా, వెంకటయ్య, సత్యనరి, శేకర్, జగదీష్, శేకర్, శివ, కృష్ణయ్య, అంజయ్య, వంశీ, శంకర్, శ్రీశైలం, సత్యనరి తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్‌ను కలిసిన శ్రీనివాస్ గౌడ్

**చేవెళ్ల, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) అధ్యక్షులు మహేష్ గౌడ్ బాధ్యతలు చేపట్టి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం టిపిసిసి సంయుక్త కార్యదర్శి బి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి బొకేను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ను మరింత పటిష్టం చేయాలని సూచించారు. వారి వెంట మండల ఉపాధ్యక్షులు పాండు, పల్గుట్ట మాజీ సర్పంచ్ నర్సింలు తదితరులు ఉన్నారు.



## కేంద్ర హెూంమంత్రికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నిరసన



**మణుగూరు, డిసెంబర్ 20( నినాదం న్యూస్) :** భారత రాజ్యాంగ నిర్మాత దళితుల ఆరాధ్య దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమీషా రాజ్యసభలో అనుచిత వ్యాఖ్యలు చేయటం రాజ్యాంగం విరుద్ధమని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఆరోపించింది. దీనిలో భాగంగా శుక్రవారం మణుగూరులో అంబేద్కర్ విగ్రహం వద్ద తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆందోళన చేశారు. రాజ్యసభలో అమీషా అంబేద్కర్ కి వ్యతిరేకంగా అనుచిత వ్యాఖ్యలు చేయటం దేశానికి తలవంపులని వారి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పీర్నాకి నవీన్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపై ప్రమాణం చేసిన అమీషా కేంద్ర హెూం శాఖ పదవిలో కొనసాగుతున్నారని వారన్నారు. అటువంటి మహెూన్నత వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం రాజ్యాంగానికి దేశానికి సిగ్గుచేటు అని వారు నిరసన వ్యక్తం చేశారు. ఒక దళిత సంఘ నేత ప్రపంచ మేధావి రాజ్యాంగ సమన్వయకర్త అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన, కేంద్ర హెూంమంత్రి అమీషాను మంత్రివర్గం నుంచి తొలగించాలని వారి డిమాండ్ చేశారు. దేశంలో మతతత్వ పార్టీగా పేరు ఉన్న బిజెపి పార్టీ మతాలను రెచ్చగొడుతూ, ప్రజల మధ్య విద్వేషాలను రేకెత్తిస్తుందని వారు ఆరోపించారు. బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తూ రాజ్యాంగ శక్తులు స్వార్థపూరితంగా తీసుకుని నిర్ణయాలను చట్టాలు చేయాలనుకోవడం సిగ్గు చేటు అని వారు ఆరోపించారు. దేశంలో మతాలను ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతూ మోసపూరిత హామీలతో దేశంలో 11 సంవత్సరాలుగా బిజెపి అధికారంలో కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. అయినా బిజెపి వల్ల దేశానికి దేశ ప్రజలకు ఒరిగిందేమీ లేదని వారు ఆరోపించారు. ఈ సమావేశంలో కాటబోయిన నాగేశ్వరావు తరుణ్ రెడ్డి కూరపాటి సౌజన్య కూచిపూడి బాబు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి



**చేవెళ్ల, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు ప్రతి సోమవారం రాజస్వ మండల అధికారి కార్యాలయం, చేవెళ్ళ డివిజన్ నందు ప్రజావాణి నిర్వహించబడుతుందని చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజల యొక్క వినతులు, ఫిర్యాదులు, అర్జీలు, దరకఖాస్తులు స్వీకరించి పరిష్కరించేందుకు ప్రజావాణి నిర్వహించబడుతుందని అన్నారు. ఉదయం 10-30 నుండి మధ్యానం 2-00 గంటల వరకు నిర్వహించబడుతుందని కావున ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవలని అన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**చేవెళ్ల, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** చేవెళ్ల మండలంలోని తంగడ పల్లి గ్రామపంచాయతీ (మడికట్టు) గ్రామానికి చెందిన పోచయ్య, ఇటీవల మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ మంగలి బాలరాజ్ వారి కుటుంబాన్ని పరమర్శించారు.తన వంతు సాయంగా ఆ కుటుంబానికి 25 వేల రూపాయలను సాయం అందించారు. వారి కుటుంబ సభ్యులకు అన్న విధాలా ఆదుకుంటామని, భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ దేవుడితో సమానం

- ప్రపంచ దేశాలు అంబేద్కర్‌ను గౌరవిస్తుంటే.. పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్‌కు అవమానించడం బాధాకరం
- రాజ్యాంగ సృష్టికర్తపై అనుచిత చేసిన అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- కేంద్ర మంత్రి పదవి నుంచి తొలగించాలి
- లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం
- అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసనలు, రోడ్డుపై ధర్నా





**చేవెళ్ల, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాకు దేవుడితో సమానమని, అంబేద్కర్ గారిని అవమానించేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో కేంద్ర హెూంశాఖ మంత్రి అమీత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా అంబేద్కర్ సంఘాలు, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం, ఎస్ఎఫ్ఐ, విద్యార్థి సంఘాల, అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసనలు, ధర్నా చేపట్టి అమిత్ షా కు వ్యతిరేకంగా డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు సున్నపు వసంతం, బ్యాగరి రాములు, పడాల రాములు, టేకులపల్లి శ్రీనివాస్, మద్దెల శ్రీనివాస్, పెద్దోళ్ల ప్రభాకర్, రామస్వామి, అల్లి దేవేందర్, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్, జిల్లా అధ్యక్షుడు మాచన్ పల్లి రామస్వామి, ఆలిండియా అంబేద్కర్ జిల్లా అధ్యక్షుడు బేగరి ప్రభాకర్, మహేష్, చేవెళ్ల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు అరుణ్ కుమార్ మాట్లాడుతూ...ప్రపంచ దేశాలు అంబేద్కర్ ను గౌరవిస్తున్నాయని, అలాంటి మహనీయుని సాక్షాత్తు పార్లమెంట్ లో అవమానించడం దేశ ప్రజలందరికి బాధాకరమన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే అమిత్ షా పార్లమెంటు మెంబర్ గా, హెూంశాఖ మంత్రిగా ఉన్నారని, గౌరవమైన పదవి దృష్టిలో పెట్టుకుని మాట్లాడాలన్నారు. అంబేద్కర్ అంబేద్కర్ అని వందసార్లు అంటామన్నారు. కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అమిత్ షా పై చర్యలు తీసుకొని ఆయనను మంత్రి పదవి నుంచి తొలగించాలన్నారు. మరోమారు ఇలాంటి సంఘటనలు జరగకుండా కేంద్ర బాధ్యత వహించాలన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కీలపక్షం నాయకులు వడ్ల సత్యనారాయణ, చాకలి కృష్ణ, రాంప్రసాద్, జనార్ధన్, వెంకటేష్, నరేందర్, శ్రీనివాస్, సత్యనారాయణ, జహంగీర్, విజయ్, సురేష్ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## బకాయి వేతనాలను తక్షణమే విడుదల చేయాలి



**ఆళ్లపల్లి, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు బానోత్ భోజ్య, ప్రధాన కార్యదర్శి ఈసం ముత్తయ్య శుక్రవారం మీడియా మిత్రులకు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గిరిజన సంక్షేమశాఖలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు ఆరు నెలల నుండి వేతనాలు అందక ఆర్థికంగా,మానసిక వేదనకు గురి అవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న 2100మంది కాంట్రాక్టు ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని 61సంవత్సరాలకు ఉద్యోగభద్రత కల్పించాలి. ప్రతి నెల వేతనాలు రెగ్యులర్ అందించాలి.రావాల్సినఆరు నెలల బకాయివేతనాలను తక్షణమే విడుదల చేయాలి. గత ఐదు సంవత్సరాలు రెన్యువల్ కాని తెలుగు,హిందీ బాషా పండితుల కాంట్రాక్ట్ ఉపాధ్యాయులను వెంటనే రెన్యువల్ చేయాలి. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన మర్కోడు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు



**ఆళ్లపల్లి, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** గ్రామీణ స్థాయిలో క్రీడాకారుల ప్రతిభను గుర్తించేందుకు ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా మండల పరిధిలోని మర్కోడు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు శుక్రవారం జిల్లాస్థాయి సీఎం కప్ హాకీ టోర్నమెంట్లో పాల్గొని ద్వితీయ స్థానంలో ఎంపికయ్యారు. ఇంకో ఐదుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈసం ముత్తయ్య, వార్డెన్ రవీందర్ హర్షం వ్యక్తం చేస్తూ ఓ ప్రకటనలో విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు.

## క్షయ వ్యాధిపై ముమ్మరంగా అవగాహన సదస్సులు



**ఆళ్లపల్లి, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** ప్రతి ఒక్కరు క్షయ వ్యాధిపై మండల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని పీహెచ్సీ ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని నడిమిగూడెం గ్రామపంచాయతీలోని క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీబి సూపర్వైజర్ శంకర్,హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి, ఏఎన్ఎం సావిత్రి, రేవతి, హెల్త్ అసిస్టెంట్ శ్రీధర్ బాబు, నరేష్, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకుకు వినతి




**మహేశ్వరం, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్తాస్ జానయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వజ్రోత్సవాలకు హాజరైన రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు మర్యాదపూర్వకంగా కలిసి నాన్ టీచింగ్ యూనియన్ ప్రెసిడెంట్ శ్రీనివాస యాదవ్, జైంట్ సెక్రెటరీ జయరాం, ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ ఉపాధ్యక్షులు పరమేష్, బీసీ ఎంప్లాయిస్ అధ్యక్షులు బిక్షపతి, డ్రైవర్స్ ఎంప్లాయ్ యూనియన్ అధ్యక్షులు రాజు తో ఉద్యోగస్తులందరుకు హెల్త్ కార్డ్ ఇవ్వాలని వినతి పత్రాన్ని అందజేశారు. శుక్రవారం మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది యాదయ్య, నయీం, అంజయ్య, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొ"కాశిం సార్‌కు అభినందనలు



**కొడంగల్, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఇటీవల నియమితులైన ప్రొ"కాశిం సార్ ను కొడంగల్ నియోజకవర్గానికి చెందిన ఆయన అభిమానులు హైదరాబాద్ వెళ్లి శాలువాతో సత్కరించి అభినందలు తెలిపారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ గా నియమితులవ్వడం చాలా గర్వంగా ఉన్నట్లు వారు తెలిపారు ఈకార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుడు రేగడిమైలారం శ్రీనివాస్, గుమ్మి రాములు, పెంటప్ప, లక్ష్మణ్, ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

## డోర్నకల్ నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడిగా రామడుగు మహేందర్



**డోర్నకల్ /మరిపెడ డిసెంబర్ 20(నినాదం న్యూస్ ):** డోర్నకల్ నియోజకవర్గ అన్ని మండలాల దైవ సేవకులు డోర్నకల్ నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడిగా పాస్టర్ రామమడుగు మహేందర్ ను మరోసారి ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది.క్రిస్మస్ సెల బ్రేషన్ కమిటీ క్రైస్తవ పెద్దలు పాస్టర్ భాస్కర్ అధ్యక్షతన కమిటీ ఎన్నుకున్నారు.శు క్రవారం వారితో పాటు వైస్ ప్రెసిడెంట్ జే అబ్రహం, సెక్రటరీ జె డేవిడ్,ట్రెజరర్ సిహెచ్ రామాచారి నూతనంగా కమిటీ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకుంటారని, ప్రస్తుతం గ్రామ గ్రామాన సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయన్నారు. నవంబర్ 25వ తేదీ నుండే క్రిస్మస్ సంబరాలకు క్రైస్తవ సోదరులు సిద్ధమవుతున్న పరిస్థితి ఉందని,ఏ ప్రార్థన మందిరం చర్చిలో చూసిన భక్తి భావం ప్రజ్వారిల్లుతూ,క్రైస్తవ సోదరులు మానవతా భావనతో వెలుగుతున్న పరిస్థితి ఉందన్నారు.మానవత్వము దయాగుణం వంటి లక్షణాలను మానవళికి పరిచయం చేసేందుకే ఏసుప్రభువు జన్మించారని అందరూ విశ్వసిస్తున్నారన్నారు.ఈ నేపథ్యంలోనే క్రిస్మస్ పర్వదినాన్ని డిసెంబర్ 25వ తేదీన ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటికే ఆయా ప్రార్థన మందిరాల కమిటీ సభ్యులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారన్నారు. క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలకు తమ ఇంటిని ఎంతో అందంగా రూపొందించుకొని క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటారన్నారు. క్రైస్తవులకు ఎంతో అత్యంత ముఖ్యమైన పండగగా కూడా జరుపుకోవడం జరుగుతుందన్నారు.నా ఎన్నికకు సహకరించిన దైవ సేవకులు పాస్టర్ లందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**మంగపేట, డిసెంబర్ 20 ( నినాదం న్యూస్ ) :** ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ప్రతీ విద్యార్థికి చదువు అందించాలని, వారి అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మంగపేట మండల విద్యాశాఖాధికారిణి పోదెం మేనక అన్నారు. మండలంలోని రేగుల గూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మండలంలోని నర్సింహసాగర్ గ్రామానికి చెందిన ఆచంట వెంకట శ్రీనివాస్ రావు, ఆచంట రమేష్ లు వారి తండ్రి ఆచంట కృష్ణారావు జ్ఞాపకార్థం ఐదు వేల రూపాయలు విలువ చేసే స్కూల్ బ్యాగ్స్, నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్ అందించగా వాటిని శుక్రవారం మండల విద్యాశాఖ అధికారిణి పోదెం మేనక, కమలాపురం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గడ్డి శ్రీనివాస్ విద్యార్థులకు అందచేశారు. అదే విధంగా హనుమకొండ జిల్లా శుభం ఈవెంట్ ఆర్గనైజర్ మంతెన మనోజ్ రెడ్డి కుమార్తె పుట్టిన రోజు సందర్భంగా ఐదు వేల రూపాయలు విలువ చేసే ఆటవస్తువులు, టీఎల్ఎం చార్ట్స్ అందించగా వాటిని విద్యార్థులకు అందచేశారు. ఈ సందర్భంగా మంగపేట మండల విద్యాశాఖాధికారిణి పోదెం మేనక మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న విద్యార్థులకు సహాయం అందించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మారుమూల ఏజెన్సీ గ్రామమైన రేగులగూడెం పాఠశాలలో విద్యార్థులకు విశాల హృదయంతో విరాళం అందించిన దాతలకు మండల విద్యాశాఖ మంగపేట తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రాజు ,%గ్లానూ% మంగపేట జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి, క్రాంతి, ప్రవీణ, మాతంగి మధు, సతీష్, శ్రీధర్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## న్యూట్రిషన్ సమస్య పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి (నినాదం న్యూస్):** న్యూట్రిషన్ సమస్య పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాలులో మహిళా శిశు సంక్షేమ, విద్యా, వైద్య, గ్రామీణాభివృద్ధి, పౌర సరఫరాలు, వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులతో జిల్లా స్థాయి న్యూట్రిషన్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లుల ఆరోగ్య పరిస్థితులు, పోషకాహార లోపాలు, వాటి పరిష్కారాలపై ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. చిన్నారుల, గర్భిణీల, బాలింతల ఆరోగ్య సంరక్షణ కు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. నిరంతర పర్యవేక్షణ, సమాచార సేకరణను కొనసాగించాలని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో ఆరోగ్య క్యాంపులు ఏర్పాటు చేసి, ప్రజలకు పోషకాహారం పై అవగాహన కల్పించాలన్నారు. పిల్లల తల్లుల కోసం ప్రత్యేక శిక్షణా శిబిరాలను నిర్వహించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషక ఆహారం పంపిణీ, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు, ఆరోగ్య బృందాల ద్వారా హెల్త్ క్యాంపులు నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.అంగన్ వాడి కేంద్రాలలో కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గత సంవత్సరం పోషన్ వాటికలో భాగంగా జిల్లాలో 31 అంగన్వాడి కేంద్రాలలో కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో కిచెన్ గార్డెన్ పెంచాలని పంచాయితీ కార్యదర్శులు, ఎంపీడీఓలు క్షేత్ర స్థాయిలో పర్యటించి కిచెన్ గార్డెన్స్ ఏర్పాటుపై జాభితా ఇవ్వాలని సూచించారు.ఐదు సంవత్సరాల లోపు పిల్లల ఎత్తు, బరువు పరిశీలించాలని అన్నారు. తీవ్ర, అతి తీవ్ర పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించి పోషకాహారం అందించాలని స్పష్టం చేశారు. పిల్లలు వ్యక్తి గత పరిశుభ్రత, పాలిచ్చే తల్లులు న్యూట్రిషన్ లోపాలను గుర్తించి ఐరన్ ఫోలిక్ యాసిడ్, విటమిన్ ఎ లాంటి న్యూట్రిషన్ మందులు అందించాలని సూచించారు. నులిపురుగుల వల్ల చిన్నారుల్లో ఆరోగ్య సమస్యలు వస్తుంటాయని వైద్యుల సలహాలు, సూచనాలతో డి వార్మింగ్ మాత్రలు ఇవ్వాలని సూచించారు. అస్పిరేషనల్ డిస్ట్రిక్ లలో భాగంగా మన జిల్లా దేశంలోనే 12వ స్థానంలో ఉందని, కేటాయించిన 6 యాస్పిరేషన్ పారామీటర్ల లో ప్రతిభ కనబరిచిన వారికి రాష్ట్ర స్థాయిలో అవార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో సంక్షేమ అధికారి చిన్నయ్య, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, విద్యాశాఖ అధికారి రాజేందర్, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, డిఆర్డీఓ నరేష్, సిపిఓ బాబురావు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ నిర్మల,ఆర్డీవో మంగీలాల్, పోషణ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ యోచన తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

### -ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన లారీ

### -భార్య మృతి చెందగా భర్తకు తీవ్ర గాయాలు





**కోదాడ/రూరల్, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** ద్విచక్ర వాహనాన్ని లారీ వెనక నుండి ఢీ కొత్తగా మహిళ మృతిచెందగా భర్తకు గాయాలైన సంఘటన కోదాడ మండల పరిధిలోని తొగర్రాయి గ్రామ పరిధిలోని ప్రధాన రహదారిపై శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మోతే మండలం నర్సిపురం గ్రామానికి చెందిన కుదురి విజయలక్ష్మి రమేష్ దంపతులు మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో విజయలక్ష్మి చిన్న అమ్మ కొడుకు మృతి చెందడంతో అంత్యక్రియలకు హాజరై తిరిగి స్వగ్రామం ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో వెనక నుండి వస్తున్న లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో విజయలక్ష్మి (38) అక్కడికక్కడే మృతి చెందింది. లారీ మహిళ మృతదేహం మీద గుండా వెళ్లడంతో నుజ్జు నుజ్జు అయినది. రమేష్ కి గాయాలు అయినాయి. రమేష్ ఆర్టీసీ డ్రైవర్గా యాదగిరిగుట్టలో విధులు నిర్వహిస్తున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రమేష్ కి కాలికి తీవ్ర గాయాలు కావడంతో ప్రథమ చికిత్స అందించారు.

# కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- బీఆర్ఎస్ పార్టీపై బోగస్ ప్రచారం చేస్తున్న కాంగ్రెస్
- ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి ప్రతిపక్ష నాయకులపై కక్షపూరితంగా వ్యవహరిస్తుంది
- కేటీఆర్ కు భయపడే అక్రమ కేసులు
- హామీలే తప్ప అమలుకు నోచుకోలే
- కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెబుతారు
- మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



**డోర్నకల్ /మరిపెడ డిసెంబర్ 20(నినాదం న్యూస్ ):** అమలు గాని హామీలను తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి ప్రకటించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడాతూ హైదరాబాద్ నగరం పేరును దేశ దేశాలు వినిపించే విధంగా,నగరాన్ని అభివృద్ధి చేసినందుకా కేటీఆర్ ను అరెస్టు చేయడం అని మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రానికి ప్రపంచ దేశాల్లో మంచి పేరు తెచ్చినందుకుగాను కృషి చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్ర రైతులకు,వృద్ధులు,వికలాంగులు, ఉద్యోగులు,కూలీలు,మహిళలకు ఇచ్చిన హామీని నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.ఆరు గ్యారెంటీలు,13 వాగ్దానాలను వంద రోజుల సమయంలో పూర్తి చేస్తామని చెప్పి సంవత్సర కాలమైన కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా గత ప్రభుత్వంపై అబద్ధపు అబండాలు వేసుకుంటూ కాలం గడుపుతున్నారన్నారు.రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని పూర్తి చేయకపోగా,రెండు లక్షల రూపాయలు పైబడి రుణం తీసుకున్న రైతులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.ఊర్లు తిరుగుతూ దేవులపై ఒట్టేసుకుంటూ దేవుళ్లనే మోసం చేసిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.బఫర్ జోన్,ప్రభుత్వ స్థలాలలో ఆక్రమంగా ఇళ్లను నిర్మించుకున్నారంటూ హైడ్రా కమిషనర్ పేరుతో పేదల ఇండ్లను కూల్చి ప్రభుత్వం సంతోషపడింద న్నారు. పేదవాడి సొంతింటి కలను హైడ్రాతో కొల్చేసి రోడ్డున పడేశారన్నారు. మూసీ నది ప్రక్షాళన పేరుతో మూసినది నిర్వాహక ప్రాంత ప్రజల ఇళ్లను కూల్చివేశారని వారిని భయా భ్రాంతులకు గురిచేసి ఉపాధిని కోలుపోయే విధంగా చేశారన్నారు. సొంతవారికి ప్రజల ధనాన్ని కోట్లలో అందజేయాలనే దురుద్దేశంతో ఫార్మాసిటీ కంపెనీ పేరుతో గిరిజనుల భూమిలను లాక్కొని ప్రయత్నం చేయడం దారుణమని లాగచర్ల బాధితులను అక్రమ కేసులు బనాయించి సంగారెడ్డి జైలులో రైతులను నిర్బంధించి చిత్రహింసలకు గురి చేశారన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని ధాన్యగార రాష్ట్రంగా మార్చిన ఘనత కూడా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కుతుందన్నారు. హైదరాబాద్ నగరాన్ని మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ హయాంలోనే ఐటి ఎగుమతులు పెరిగాయని విద్యా,వైద్యం,రవాణా,పారిశ్రామిక రంగంలో దేశంలోనే అగ్రగామిగా పేరుందిన్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధికి నోచుకుని తెలంగాణ రాష్ట్రాన్ని గత పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలోఎంతో అభివృద్ధి చెందడం జరిగిందని అభివృద్ధిలో మాజీ మంత్రి కేటీఆర్ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.ఈ ఫార్ములా రేసింగ్,రింగ్ రోడ్డు వంకతో కెసిఆర్ కేటీఆర్ కుటుంబాలను ఇబ్బంది పెట్టాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని బీఆర్ఎస్ పార్టీ,నాయకులు కార్యకర్తలు ఎల్లప్పుడూ అండగా ఉంటారన్నారు. రైతులను రారాజు చేసిన మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి మాజీ సీఎం కేసీఆర్ 24 గంటల ఉచిత కరెంటు,సాగునీరు,పంట పెట్టుబడి కోసం రైతుబంధు,పండిన పంటను కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేసిందని,రైతు ఏ కారణం చేతనైనా అకాల మరణం చెందితే ఆ రైతు కుటుంబం రోడ్డున పడకుండా రైతు భీమా ద్వారా ఐదు లక్షల రూపాయలను అందజేసిన ఘనత కూడా మాజీ సీఎం కేసీఆర్ కి దక్కుతుందన్నారు.రైతులకు రుణమాఫీ చేసి రైతు పక్షపాతిగా నిలిచారన్నారు.గతంలో మహిళలు ఖాళీ బిందెలతో రోడ్లపై ఆందోళనకు దిగే వారిని అలాంటి బాధలు బీఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలకు రావద్దని మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటి ఇంటికి నల్లలను బిగించి శుద్ధి చేసిన నీళ్లను అందించిన ఘనత కూడా బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాల ద్వారా లక్షా 116 రూపాయలు అందజేసి అండగా నిలిచారని,ప్రభుత్వ హాస్పిటల్ లపై నమ్మకం కలిగే విధంగా హాస్పిటల్ లను అభివృద్ధి చేశారని తద్వారా ప్రసవాల సంఖ్య అధికంగా పెరగడంతో పాటుగా కెసిఆర్ కిట్టును అందజేసి తల్లి బిడ్డలను సురక్షితంగా ప్రభుత్వ వాహనాలలోనే ఇంటికి చేర్చే వారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు,సీనియర్ నాయకులు గుగులోత్ రాంబాబు,రవీందర్,గుగులోత్ వేంకన్నా,తాళ్లపల్లి రఘు,నరసయ్య, దిగిజర్ల శ్రీనివాస్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## పంప్‌హౌస్ హెడ్ రెగ్యులేటర్ పనులు మార్చిలోగా పూర్తి చేయాలి

- చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచాలి
- పనుల్లో నాణ్యత పాటించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి, బ్యూరో (నినాదం):** చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులు త్వరతగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్? రాహూల్? శర్మ ఇంజనీరింగ్? అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన మహదేవ్?పూర్ మండలం బీరసాగర్?లో చిన్న కాళేశ్వరం వద్ద గోదావరి నుండి నీటిని తరలించడానికి 250 మీటర్ల వరకు చేపట్టిన పంప్ హౌస్ హెడ్ రెగ్యులేటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంప్?హౌస్ హెడ్ రెగ్యులేటర్ పనులు మార్చిలోగా పూర్తిచేయాలని పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులను ఆదేశించారు. మార్చిలో డ్రై రన్ నిర్వహించాల్సి ఉందని పనులల్లో వేగం పెంచాలని మెగా ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులు నిర్దేశించిన సమయానికి పూర్తి చేయడం ద్వారా సాగు నీరందించడానికి అవకాశముందని అన్నారు. దీంతో రైతులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని, పంప్ హౌస్ లో విద్యుత్ సంబంధిత పనులను మార్చినాటికి పూర్తి చేసి డ్రై రన్ నిర్వహణకు సిద్ధం చేయాలని ఆదేశించారు. మోటర్లు, పంప్ హౌస్ మరమ్మత్తు పనులు పరిశీలించిన కలెక్టర్ పనుల్లో నాణ్యత పాటించాలని స్పష్టం చేశారు. జాప్యానికి తావులేకుండా నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని, పనులు ప్రగతిపై ఎప్పటి కపుడు నివేదికలు అందచేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయంక్ సింగ్, ఇరిగేషన్ ఈఈ యాదగిరి, తహసీల్దార్ కృష్ణ, డీఈలు సూర్యప్రకాశ్, ఉపేందర్, మెగా డిజిఎం వైవీ రావు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో పర్యటించిన ఆయన కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి సిబ్బందితో మాట్లాడారు. ఓపి రిజిస్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఇన్ పేషెంట్ వార్డు, డ్రగ్ స్టోర్ లను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పైకప్పు లికేజి అవుతుందని, మరమ్మత్తులు చేపించాలని సిబ్బంది జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సిబ్బంది సమయ పాలన పాటిస్తూ నిత్యం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అనంతరం మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఆశ్రమ పాఠశాలలోని వంటగది, స్టోర్ రూమ్, డైనింగ్ రూమ్ లను తనిఖీ చేశారు. నూతన డైట్ మెనూ పరిశీలించి మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఎనిమిదో తరగతి విద్యార్థులతో పాఠాలు చదివించి గూడ బాగా చదువుతున్నారని అభినందించారు. విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాల పక్కన గల ఖాళీ స్థలాన్ని పరిశీలించి ఎంపీడీవోను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డాక్టర్ సుస్మిత,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత తదితరులు పాల్గొన్నారు.

## టస్సార్ పట్టు పరిశ్రమ అభివృద్ధికి చర్యలు చేపట్టాలి

### -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి (నినాదం న్యూస్) :** టస్సార్ పట్టు పరిశ్రమ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో సెరికల్చర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న టస్సార్ పట్టు పరిశ్రమ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని తెలిపారు. టస్సార్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలుపై నివేదిక అందించాలని ఆదేశించారు. టస్సార్ పట్టుకు మార్కెట్ లో మంచి డిమాండ్ ఉన్నప్పటికీ అనుకున్న మేరకు మార్కెటింగ్ జరగడం లేదని అన్నారు. మార్కెటింగ్ పెంచడానికి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టస్సార్ చేనేత వస్త్ర కార్మికులకు ఇచ్చే రాయితీలను అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.టస్సార్ పట్టు కాయలు ఎండబెట్టుటకు కావాల్సిన ఫ్లాట్ ఫారాల నిర్మాణానికి కావలసిన పాలనా పరమైన అనుమతులకు నివేదిక ఇవ్వాలని తెలిపారు. మహిళా స్వయం సహాయక మహిళా బృందాలకు టస్సార్ పట్టు దారం తీయుటలో అవసరమైన మెళకువలు కొరకు శిక్షణా అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలకు దారం తీయడానికి కావల్సిన అధునాతన మిషన్లను అందించి ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెరికల్చర్ జాయింట్ డైరెక్టర్ అనసూయ, హార్టికల్చర్ అధికారి సునీల్, సూపరిండెంట్ రాజు, టెక్నికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అక్షరాభ్యాస వేడుకలు



**చింతపల్లి, డిసెంబర్ 20 (నినాదం న్యూస్) :** మండల కేంద్రంలోని ఐదవ అంగన్వాడి కేంద్రంలో శు క్రవారం అక్షరాభ్యాస వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ పార్వతి చిన్నారుల చేత అక్షరాలు దిద్దించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఆర్. పద్మావతి, హెల్పర్ హసీనా, చిన్నారుల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా దిష్టిబొమ్మ దహనం



**నూతనకల్ డిసెంబర్ 20(నినాదం న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ మీద అనుచిత వాక్యాలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను మండల కేంద్రంలోని సిపిఎం ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను శు క్రవారం దగ్ధం చేశారు. సిపిఎం మండల కార్యదర్శి శంకర్ రెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాల గొంతుక మారి అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన విశ్వ జ్ఞాని బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. అమిత్ షా క్షమాపణలు చెప్పని ఎడల దేశవ్యాప్తంగా బిజెపి కు తీవ్ర ప్రతిఘటన తప్పదని వారు హెచ్చరించారు .ఈనాటి కార్యక్రమంలో శ్రీనివాస్, తిరుమలేష్, విజయ్, లక్ష్మి, లింగయ్య, మహేష్ ,సౌనయ్య, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానివి కక్ష సాధింపు చర్యలు : పుట్ట కిషోర్



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూదందాలను ప్రశ్నించినందుకే తెలంగాణ రాష్ట్ర మాజీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పై కేసులు నమోదు చేస్తున్నారని మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ మండిపడ్డారు. శు క్రవారం మీడియాతో మాట్లాడుతూ ... ఫార్ములా వన్ పై చర్చకు సిద్ధమని చెప్పిన భయంతో ప్రభుత్వం వెనకడుగు వేసిందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలను అమలు చేయకపోగా, ప్రశ్నించిన ప్రతిపక్ష నేతలపై కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు. కూల్చివేతలే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని అక్రమ అరెస్టులు జైలు గోడలు టిఆర్ఎస్ నేతలకు కొత్తేమీ కాదని తెలంగాణ రాష్ట్రం కోసం, తెలంగాణ ప్రజల ఆకాంక్ష కొరకు జైలుకు వెళ్లిన చరిత్ర కేసీఆర్ కుటుంబానికి ఉన్నదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పతనం ప్రారంభమైందని తెలంగాణ సమాజం లో దోషులుగా నిలబడే రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు.

## త్రిపుల్ ఆర్ అల్కెన్మెంట్ మార్చాలని కోరుతూ కేంద్ర మంత్రులకు వినతి



**చౌటుప్పల్, డిసెంబరు 20(నినాదం న్యూస్):** త్రిపుల్ ఆర్ అల్కెన్మోంట్ మార్చాలని కోరుతూ చౌటుప్పల్, భువనగిరి, వలిగొండ, గజ్వేల్ మండలాల భూ నిర్వాసితులు కేంద్రమంత్రులను కలిసి వినతి పత్రం అందజేశారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి , కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ , తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డిల ఆధ్వర్యంలో కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ జై రామ్ గడ్కారీని కలిసి వినతి పత్రం అందజేశారు. నార్త్ సైడ్ త్రిపుల్ ఆర్ అల్కెన్మోంట్ని 28 కిలోమీటర్ల నుంచి 40 కిలోమీటర్లకు మార్చాలని కోరారు. త్రిపుల్ ఆర్ అల్కెన్మోంట్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దక్షిణ భాగాన ఓఆర్ఆర్ నుండి 40 కిలోమీటర్ల కి మార్చారని, నార్త్ సైడ్ త్రిపుల్ ఆర్ అల్కెన్మోంట్ నీ 28 కిలోమీటర్లకి చేయడం వలన చౌటుప్పల్, భువనగిరి ,గజ్వేల్ మున్సిపాలిటీ ప్రాంతాలు రెండు మూడు భాగాలుగా విడిపోతున్నాయని, హెచ్ఎండిఏ ప్లాట్లు, విలువైన భూములు,గృహాలు కోల్పోతున్నామని, త్రిపుల్ ఆర్ అల్కెన్మోంట్ని సౌత్ సైడ్ లాగా ఓఆర్ఆర్ నుండి 40కిలోమీటర్లకి మార్చి తమకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం మంత్రి స్పందిస్తూ త్రిబుల్ ఆర్ అల్కెన్మోంట్పైన పునరాలోచన చేసి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.భూ నిర్వాసితుల సంఘం కన్వీనర్ చింతల దామోదర్ రెడ్డి , త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులు గుజ్జుల సురేందర్ రెడ్డి, మరుపాక లింగం గౌడ్, రాములు గౌడ్ పాల్గొన్నారు.

## ఆదివాసీల అభ్యున్నతికి నిధులు కేటాయించండి



**మహేశ్వరం, డిసెంబర్ 19 (నినాదం న్యూస్):** శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ నియోజకవర్గ సమస్యలను లేవనెత్తారు. నల్లమల అటవీ ప్రాంతంలోని ఆదివాసీల అభ్యున్నతికి ప్రత్యేక నిధులు మంజూరు చేయా లని కోరారు. చెంచులకు కనీస సౌకర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల న్నారు. గత ప్రభుత్వ హయాంలో చెంచులను పట్టించుకోలే దాని, నిధుల కొరతతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ముందుకు సాగలేదని చెప్పారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో కల్పించాలన్నారు.

## రుణమాఫీ అందరికీ చేయాలి

● రైతు వ్యవసాయ సంఘం నాయకులు కూర వెంకటయ్య



**కొడంగల్, డిసెంబర్ 19 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం చేసిన వ్యవసాయ రుణమాఫీ పూర్తిస్థాయిలో జరగలేదని, రుణమాఫీ కానీ రైతులు ఇంకా చాలామంది ఉన్నారనీ, అలాంటి వారికి తక్షణమే రుణమాఫీ చేసి తీరాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రైతు వ్యవసాయ సంఘం నాయకులు కూర వెంకటయ్య డిమాండ్ చేశారు. ఈసందర్భంగా శుక్రవారం కొడంగల్ పట్టణంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. విడతల వారిగా రుణమాఫీ ప్రకటించినప్పటికీ చివరి విడతలో కూడా రుణమాఫీ కానీ రైతులు అనేకమంది ఉన్నారని, ఇప్పటి వరకు 50% మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి షరతులు పెట్టకుండా, ప్రతిరైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి తీరాలని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నీటూర్ మాజీ సర్పంచ్ సున్నపు వెంకటయ్య, తదితర రైతులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న మేయర్ దంపతులు





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి హిల్ కౌంటిలోని 21వ డివిజన్ కార్పొరేటర్ కాసాని శిరీష వీరేష్ ముదిరాజ్ దంపతులు వారి నివాసంలో శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ వేడుకలకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దంపతులు కోలన్ నీలా గోపాల్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై శ్రీ వెంకటేశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు,యువ నాయకులు,మహిళా నాయకులు,స్థానిక నివాసులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలకు పాసులు అందజేత



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 28 (నినాదం న్యూస్):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపలి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జిహెచ్ఎంసి పరిధిలో అన్ని డివిజన్లలో నిర్వహించే క్రిస్మస్ వేడుకల నిమిత్తమై డివిజన్లో వారీగా ఎంపిక చేశారు. అనంతరం నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ ఇంచార్జ్ కోఆర్డినేటర్ కల్లోజి రవికుమార్, పృథ్విలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి అవసరమైన పాసులను అందజేసి క్రిస్మస్ వేడుకలకు హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, నియోజకవర్గ పాస్టర్స్ చైర్మన్ గోడి శేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెప్రగతితో గ్రామాల అభివృద్ధి

● కడ్తాల్ పంచాయతికి బీహార్ సర్పంచుల అభినందన



**మహేశ్వరం, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె ప్రగతితో గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని, ఆరోగ్యకరంగా మారాయని బీహార్ గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు(సర్పంచులు)అన్నారు. రాజేంద్రనగర్ జాతీయ పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి సంస్థలో రెండు రోజుల శిక్షణా కార్యక్రమాలలో భాగంగా ఈ రోజు కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి బీహార్ సర్పంచులతో (ఎన్ ఐ ఆర్ డి పి ఆర్) రాజేంద్రనగర్ లో సమావేశమై గత పాలకవర్గంలో పల్లే ప్రగతి ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల గురించి వివరించారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్వహణ, తడి చెత్త,పొడి చెత్త వేరు విధానం, ఇంకుడు గుంతల నిర్వహణ,పల్లెప్రకృతి వనం, రైతు వేదిక,వైకుంఠధామం నిర్మాణాలు, గ్రామపంచాయతీల సొంత ఆదాయ వనరుల పెంపు మొదలగు అంశాలను వివరించారు.గ్రామాలను ఆరోగ్యకరంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో అందరితో కలిసి సమిష్టి నిర్ణయాలు తీసుకున్నందునే అభివృద్ధిలో ముందున్నామని తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ అరుణ్ రాజ్, సిక్కిం గ్రామపంచాయతీల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ పర్యటన నేపథ్యంలో..

# ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**మెదక్ ప్రతినిధి, డిసెంబర్ 20( నినాదం న్యూస్):** ఈ నెల 22న కొల్చారం మండలం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మెదక్ చర్చ్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాలలో పర్యటన ఉన్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కొల్చారం సాంఘిక సంక్షేమ పాఠశాల లోడైనింగ్ హాల్, డార్మెటరీ, పరిసర ప్రాంతాలను అందుకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్లు శుక్రవారం పరిశీలించారు.గవర్నర్ పర్యటన రూట్ మ్యాప్ ను ప్రకారం పర్యటన కు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. గవర్నర్ రాక మొదలుకుని , కార్యక్రమాలు పూర్తిచేసుకుని తిరిగి బయలుదేరే వరకూ షెడ్యూల్ ప్రకారం పర్యటన సాగేలా ఏర్పాట్లను గురించి చర్చించామన్నారు. ఈ కార్యక్రమంలో నరసాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, కొల్చారం తాసిల్దార్ గఫర్, ఎంపీడీవో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డు, డ్రైనేజ్ అభివృద్ధికై వినతిపత్రం అందజేత

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ రోడ్డు నెంబర్ 5, లో పూర్తిగా శిధిలా వ్యవస్థకు చేరుకున్న రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ పాడైపోయింది. విషయం తెలుసుకున్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి ఎర్రోళ్ల విష్ణు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డి సలహా మేరకు కోలన్ హనుమంత్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందుకున్న కొలను హనుమంత రెడ్డి వెంటనే సానుకూలంగా స్పందించి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తో రోడ్డు డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి చేయాలని సూచించారు. కమిషనర్ సమస్య గురించి అడిగి తెలుసుకుని సానుకూలంగా స్పందించి, రోడ్డు విషయాన్ని పరిశీలించి వెంటనే నివేదికలు అందించాలని ఇంజనీరింగ్ శాఖ



అధికారులు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, వడ్డెర సంఘం నాయకులు చిన్న వెంకటయ్య, చందు, బాలు, వెంకటేష్, రాము, బాలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెయింట్ ఆల్ఫోన్సస్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



**అల్వాల్, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** ఓల్డ్ ఆల్వాల్ లోని సెయింట్ ఆల్ఫోన్సస్ పాఠశాల 34వ వార్షికోత్సవ వేడుకలు గురువారం రాత్రి కనుల పండగ ఘనంగా జరిగాయి. విద్యార్థుల ఆటపాటలతో పాటు, నృత్య ప్రదర్శనలతో విద్యా ప్రాంగణమంతా మార్మోగిపోయింది .ఈ కార్యక్రమము పాఠశాల కరస్పాండెంట్ జెరాల్డ్ శామ్యూల్, ప్రిన్సిపల్ చంద్రమోహన్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన నోటెడ్ ఫీచర్ ఫిలిం క్యారెక్టర్ ఆర్టిస్ట్ సూర్యకుమార్ భగవాన్ దాస్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ కూడా ఎంతో అవసరం అని అది తల్లిదండ్రుల దగ్గర నుండే ప్రారంభం అవ్వాలని అప్పుడే విద్యార్థులకు విద్య బోధించడం ఉపాధ్యాయులకు సులభతరం అవుతుందని పేర్కొన్నారు .చదువుతోపాటు విద్యార్థులకు ఆటపాటలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉండాలని ఈ పాఠశాల ఆ విధంగా ముందుకు వెళుతున్నందుకు యాజమాన్యాన్ని అభినందిస్తున్నాను అన్నారు. కార్యక్రమంలో గౌరవ అతిథిగా అమైండ్ జర్నలిస్ట్, బహుముఖ ప్రజ్ఞాశాలి శ్రీమతి అనిత శైల్వియ భగవాన్దాస్, ప్రత్యేక అతిథిగా కళలు . సాంస్కృతిక నేషనల్ జడ్జ్ సుధా జైన్ ,తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ( ట్రెస్మ) అల్వాల్ మండల అధ్యక్షులు బి .హరినాథరావు ,సెక్రటరీ మాధవి లతో పాటు పాఠశాల సిబ్బంది సతీష్,జనార్ధన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. తరువాత చదువు ఆటపాటల్లో సాంస్కృతిక కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులతో పాటు మెమొంటోలను ప్రధానం చేశారు.

# అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

● కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

**మహేశ్వరం, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** భారత రాజ్యాంగం ద్వారా అణగారిన వర్గాలకు ఎంతో మేలు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కీర్తించడం... బీజేపీకి కంటగింపుగా మారిందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. టీ.పీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు తుక్కుగూడ మున్సిపాలిటీ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద శాంతియుత నిరసన చేపట్టారు కాంగ్రెస్ శ్రేణులు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కేఎల్ఆర్ హాజరయ్యారు. కాంగ్రెస్, దళిత, బహుజన నాయకులతో కలిసి బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. బడుగు బలహీన వర్గాలకు స్వాతంత్ర్య ఫలాలు అందేలా రాజ్యాంగం రూపొందించిన



మహనీయుడిని అవమానించటం అమిత్ షా అహంకారానికి నిదర్శనం అన్నారు కేఎల్ఆర్. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, దళిత, బహుజన సంఘాలు, అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని బీజేపీ, అమిత్ షాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## అమిత్ షా దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకున్న పోలీసులు



**వికారాబాద్, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** అంబేద్కర్ పై పార్లమెంట్‌లో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమీత్ష షా క్షమాపణ చెప్పాల్సిందే అని జాతీయ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అవార్డు గ్రహీత కోళ్ళ యాదయ్య డిమాండ్ చేశారు.ఈసందర్భంగా పరిగి పట్టణ కేంద్రంలో అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆ.ర్ అంబేద్కర్ గురించి కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఆయన వెంటనే క్షమాపణ చెప్పకపోతే రాబోయే రోజుల్లో అంబేద్కర్ వారసులం బిజెపికి తగిన బుద్ధి చెప్పవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ విషయంపై అన్ని రాజకీయ పార్టీలు ఖండించి అంబేద్కర్ గురించి ఎవరు తప్పుగా మాట్లాడిన సహించేది లేదని హెచ్చరించారు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బి.ఆర్.అంబేద్కర్ దేవుడని, బిజెపి పార్టీ నాయకులకు ఆ పార్టీకి నచ్చకపోతే అనుచిత వ్యాఖ్యలు చేయవద్దని సూచించారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘము నాయకులువిజయ్ కుమార్ రాములు చందు . ప్రవీణ్ లక్ష్మన్ శీను జంగయ్య వెంకటయ్య ప్రేమ్ కుమార్ రాజేష్ ఆనంద్ రంకుమార్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆస్తిని దుర్వినియోగం చేస్తే ఉపేక్షించం





● కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి మున్సిపాలిటీ కొంపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రక్కన ప్రజల తాగు నీటి కోసం 2017 లో నిర్మించిన వాటర్ ట్యాంకులను ఎలాంటి సమాచారం అందించకుండా కాంట్రాక్టర్ కూలగొట్టిన తీరు పై మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఆస్తులను దుర్వినియోగం చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అనంతరం కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిత తనిఖీ చేసి విద్యార్థులకు మరుగుదోడ్లు శు భ్రంగా ఉండేలా చూసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపెల్లి గ్రామ మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, మాజీ ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి , ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ కావాలి గోపాల్, పూర్ణచంద్రరావు, అశోక్ రెడ్డి, దశరథ్, ఆంజనేయులు ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్, ఖదీర్, నవీన్ ముదిరాజ్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ రావుల శేషగిరి నివాసంలో ఘనంగా పడిపూజ



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ మహాదేవపురం లో బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి గురు స్వామి నివాసంలో శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాలధారణ స్వాములు హాజరై శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో భక్తి పారవశంతో స్వామి వారి పాటలు పాడుతూ, భజనలు చేస్తూ మహా పడిపూజ పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రచ్చ చక్రధర్, రవికాంత్, సింగారం మల్లేష్, మురళి కృష్ణ, గుండురావు, రమేష్, సిద్ది రాములు, రావుల శేషగిరి యువసేన సభ్యులు భరత్, మహేష్, రవి, నవీన్, సాయి రెడ్డి, మధు తదితర నాయకులు పాల్గొన్నారు.



## భగత్‌సింగ్ నగర్ వాసులకు హెచ్ఎండీఏ స్థలం కేటాయించాలి

● కార్పొరేటర్ శ్రవణ్ స్వామి



**అల్వాల్, డిసెంబర్ 20( నినాదం న్యూస్):** మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ భగత్ సింగ్ నగర్ లో పర్యటించారు.ఈ సందర్భంగా రామకృష్ణాపురం చెరువు సుందరీకరణ లో భాగంగా సైకిల్ . వాకింగ్ ట్రాక్ వేస్తుండగా తాము అత్యవరసంగా అంబులెన్సు సేవల కోసం వెళ్లే విధంగా రోడ్డు వదలాలని బస్తీ వాసులు కార్పొరేటర్ శ్రవణ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ అధికారులతో మాట్లాడి బస్తీ వాసులకు న్యాయం చెయ్యాలని తెలిపారు.త్వరలో ఉండ కమీషనర్ గారిని కలిసి లిఖిత పూర్వకంగా విజ్ఞాపన పత్రాన్ని అందచేస్తామని కార్పొరేటర్ శ్రావణ్ స్వామి అన్నారు. త్వరలోనే పార్క్ లో పిల్లల ఆట సామాగ్రి, కమ్యూనిటీ హాల్ ను అందుబాటు లోకి తెస్తామని, సీసీ రోడ్డు వేసి మహిళల కోసం ప్రత్యేక సముదయాన్ని నిర్మిస్తామని ఉన్నారు. విమలదేవి నగర్ లోని నాలా పనులని, షిర్డీ సాయి కాలనీ లో ప్రజా సమస్యను అడిగి తెలుసుకున్నారు

## సీఎం రాక సందర్భంగా ఏర్పాట్లు పూర్తి చేయాలి

● జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్



**మెదక్ ప్రతినిధి, డిసెంబర్ 20(నినాదం న్యూస్):** డిసెంబర్ 25 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ జిల్లా పర్యటన, మెదక్ చర్చ్ సందర్శన, పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గ అమ్మవారి దర్శనం సందర్భంగా శుక్రవారం సంబంధిత అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 25 న రాష్ట్ర ముఖ్యమంత్రి మెదక్ చర్చి సందర్శన, ఏడుపాయల అమ్మవారి దర్శించుకోనున్నట్లు తెలిపారు. ప్రాంగణంలో ముఖ్యమంత్రివర్యులు అమ్మవారిని దర్శించుకునే ప్రాంతం, పార్కింగ్ ప్రదేశాలు, ఎలి ప్యాడ్ ప్రదేశాలను పరిశీలించి ఏర్పాట్లపై తగు సూచనలు సలహాలు అందించారు.ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

## ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి

**కరీంనగర్, డిసెంబర్ 20(నినాదం న్యూస్ ):**



ప్రజా అవసరాలే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రజా పాలనలో అవినీతి రహితంగా సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కొత్తపల్లి హావేలి మున్సిపల్ పరిధిలోని పన్నెండవ వార్డులో శుక్రవారం సుడాకు సంబంధించి ఇరవై లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఒకటవ వార్డు ఆరవ వార్డులలో హైమాస్ట్ లైట్లను ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, అభివృద్ధి,సంక్షేమం నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి నిలిచిపోయిందని కొంత మంది మాట్లాడుతున్నారని ఉనికి కోసం వాళ్ళు మాట్లాడుతున్న దాన్ని మేము అభివృద్ధి సంక్షేమంతోనే జవాబు చెబుతామని అభివృద్ధి కార్యక్రమాలను నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.సుడా పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఇతర నిధులతో కూడా అభివృద్ధి చేస్తున్నామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.సుడా పరిధిలో ప్రణాళికా బద్ధమైన అభివృధికి కృషి చేస్తున్నామని రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు మంజూరు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్,కొరివి అరుణ్ కుమార్,బాణోతు శ్రవణ్ నాయక్బీకొత్తపల్లి టౌన్ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ గౌడ్,కొత్తపల్లి మండల అధ్యక్షుడు పంజాల స్వామి గౌడ్,వాసాల రమేష్,రాచకొండ ప్రభాకర్,ఏర్రం కనుకా రెడ్డి,దుబ్బాస్ కుమార్,జేరిపోతుల వాసు, యాస్వాడ రాజ్ కుమార్,వేముల కవిత, గున్నాల విజయ,బూస స్వాతి, హైమావతి, బూస వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- ఉద్యోగుల క్రమబద్ధీకరణ హామీని కాంగ్రెస్ నిలబెట్టుకోవాలి
- కరీంనగర్లో ఉద్యోగుల నిరవధిక సమ్మెకు మంచిర్యాల బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ సంఘీభావం ప్రభుత్వ వైఖరిపై మండిపాటు

**కరీంనగర్, డిసెంబర్ 20(నినాదం న్యూస్ ):**



సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగుల క్రమబద్ధీకరణ ను వెంటనే చేపట్టాలని మంచిర్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ డిమాండ్ చేశారు. కరీంనగర్ కలెక్టరేట్ వద్ద గత 11 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు శుక్రవారం రోజున రఘునాథ్ సంఘీభావం ప్రకటించి, సమ్మె దీక్ష శిబిరంలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. సమగ్ర శిక్షా అభియాన్ లో కాంట్రాక్ట్ పద్ధతిపై విధులు నిర్వర్తిస్తున్న వేలాది మంది కార్మికులు గత కొద్దిరోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా లేదన్నారు. సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు కాంట్రాక్ట్ పద్ధతిన దాదాపు 20 ఏళ్లుగా పనిచేస్తున్నారని, వీరికి కనీస వేతనాలను అమలు చేయడం లేదని వాపోయారు. హెల్త్ కార్డులకు నోచుకోలేదని, ఉద్యోగులు చనిపోతే కనీసం ఆర్థిక సాయం కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయడంతోపాటు తమ సమస్యలను పరిష్కరిస్తామని గత అసెంబ్లీ ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్ష హోదాలో రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినా నేటికీ అమలు చేయడం లేదన్నారు. సర్వశిక్షా అభియాన్ కార్యక్రమాల అమలు కోసం కేంద్రం 60 శాతం నిధులను ఎప్పటికప్పుడు మంజూరు చేస్తోందని, రాష్ట్రం వాటా విడుదల చేయడం లేదని పేర్కొన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తున్నారన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకు ప్రభుత్వాన్ని విడిచి పెట్టేది లేదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తా ళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఏర్పాటుకు కృషి

- నిరుద్యోగ నిర్మూలనకు ప్రత్యేక కార్యచరణ
- మొదటి ప్రధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి
- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి

**కరీంనగర్, డిసెంబర్ (నినాదం న్యూస్):**



పారిశ్రామిక ప్రాంతమైన జహీరాబాద్ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని కరీం నగర్ అదిలాబాద్ నిజామాబాద్ -మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి.నరేం దర్ రెడ్డి స్పష్టం చేశారు. శు క్రవారం జహీరాబాద్ పట్టణ కేంద్రంలో పలువురు పట్టభద్రు లను కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు. అనంతరం నిర్వహించిన పాత్రికేయుల సమావే శంలో మాట్లాడారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కేజీ టు పీజీ వరకు అన్ని రంగాలపై అవగా హన ఉన్న తనను రానున్న పట్టభ ద్రుల ఎన్నికల్లో భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. విద్యారం గాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. విద్యారంగం నుండి6 వచ్చిన తనకు ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్రుల సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉందని నిరుద్యోగ నిర్మూలనకు ఒ6క ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్నానని వెల్లడించారు.గతంలో గెలిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీలు నిరుద్యోగుల సమస్యలు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు..వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో చాలావరకు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే 50వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిందని గుర్తు చేశారు.గత 11 రోజులుగా సర్వ శిక్ష అభియాన్ తమ న్యాయమైన డిమాండ్ల కోసం రిలే నిరాహారదీక్షలు చేస్తున్నారని.. త్వరలోనే వారికి ప్రభుత్వం శుభవార్త చెబుతుందని ఆశాభవం వ్యక్తం చేశారు.ఈ17 జీవో ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే వారి స్థానికతను బట్టి సొంత జిల్లాలకు బదిలీ చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ప్రభుత్వంతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవి

### -నిరసన దీక్షలో పాల్గొన్న ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరిక్రిష్ణ

**కరీంనగర్, డిసెంబర్ 20(నినాదం న్యూస్):**



సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవని వారి డిమాండ్లకు ప్రభుత్వం వెంటనే చట్టబద్ధత కల్పించాలని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన బుదవారం సిద్ధిపేట కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవదిక సమ్మె శిబిరాన్ని సందర్శించారు. వారికి సంఘీబావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. విద్యాశాఖ లో భాగంగా పని చేస్తూ, గత 11 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు చట్టబద్ధంగా నియమించబడ్డారని వారిని రెగ్యులరైజ్ చేయాలన్నారు. లేదంటే ప్రభుత్వం పే స్కేల్ అమలు చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్నటువంటి అన్ని వసతులు కల్పించాలని వీరి న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం అమలు చేయాలన్నారు. 2023 లో ఇదే సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెను

# సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన వెలిచాల

- జనవరి మొదటి వారంలో కరీంనగర్కు వస్తానని ముఖ్యమంత్రి హామీ రాజేందర్ విన్నపానికి
- సీఎం సానుకూల స్పందన



**కరీంనగర్, డిసెంబర్ 20(నినాదం న్యూస్ ):** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన నేపథ్యంలో హైదరాబాద్ లోని అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో పలు అభివృద్ధి పనులు, కాంగ్రెస్ పటిష్టత, స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలతో పాటు పలు అంశాలపై ముఖ్యమంత్రితో రాజేందర్ రావు సుదీర్ఘంగా చర్చించారు. కరీంనగర్ పర్యటనకు రావాలని ఆయన ముఖ్యమంత్రిని అభ్యర్థించారు. రాజేందర్ రావ్ విన్నపానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. జనవరి మొదటి మొదటి వారంలో కరీంనగర్ కు తప్పకుండా వస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తన పర్యటనకు సంబంధించి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో సమన్వయం చేసుకోవాలని రాజేందర్ రావుకు సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును మరింత వేగవంతం చేయాలని రాజేందర్ రావు ముఖ్యమంత్రిని కోరారు. ఇప్పటికే పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు సాగుతున్నాయని, వివిధ పెండింగ్ ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయాలని కోరారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వివిధ దినపత్రికల్లో మీరు రాస్తున్న ఆర్టికల్స్ అద్భుతంగా ఉంటున్నాయని, చక్కగా రాస్తున్నారని రాజేందర్ రావును ముఖ్యమంత్రి అభినందించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం నిరంతరం కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రికి రాజేందర్ రావు వివరించారు. ఇందుకోసం నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనతో కాంగ్రెస్ పార్టీ పటిష్టత, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేకంగా మాట్లాడడం ఆనందం కలిగించిందని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. జనవరి మొదటి నెలలో కరీంనగర్లో పర్యటిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో పర్యటనకు సంబంధించి సమన్వయం చేసుకోవాలని సూచించారని చెప్పారు. ఇంకా అనేక విషయాలపై ముఖ్యమంత్రి తో చర్చించానని వెలిచాల రాజేందర్ రావు తెలిపారు.

## సనాతన హిందూ ధర్మాన్ని కాపాడుదాం

- హిందూ ధర్మాన్ని కించపరిస్తే తిరుగుబాటు తప్పదు
- హిందూ ఐక్యవేదిక డిమాండ్



**జమ్మికుంట, డిసెంబర్ 20 (నినాదం న్యూస్) :** హిందువులపై, హిందూ ధర్మంపై, మన సంస్కృతి సంప్రదాయాలను దెబ్బతీస్తున్న కొన్ని మతసంస్థలు వారి పద్ధతులు మార్చుకోకపోతే హిందూ సమాజం తిరుగుబాటు చేస్తుందని, మన దేశం సొమ్ము తిని మనల్ని కించ పరిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని జమ్మికుంట హిందూ ఐక్యవేదిక ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. శుక్రవారం జమ్మికుంటలో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో హిందూ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ,మన ప్రాంతంలో హిందూ దేవాలయాల్లో కానీ, హిందూ సంస్థలు కానీ, అయ్యప్ప, హనుమాన్ మాల దారులు కానీ ఏ కార్యక్రమం చేపట్టిన కూడా ప్రజలు ఆ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని పలు వక్తలు హిందూ సమాజానికి పిలుపునిచ్చారు. హిందూ ఐక్యవేదిక అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి పలువురి అభిప్రాయాలను వ్యక్తపరిచి మన సమాజంపై చులకన చేసే వారిని సహించేది లేదని అన్నారు. ఇప్పటికే భారత దేశంలో హిందువులపై అనేక దాడులు జరుగుతున్నాయని అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మనలో చైతన్యం పెరగాలని వారు సూచించారు. ఈ నెల 25న పట్టణంలో జరిగే అయ్యప్ప అరట్టు ఉత్సవంలో హిందూ భక్తులందరూ భారీ ఎత్తున పాల్గొని ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలిపారు. డిసెంబర్ 25 బుధవారం రోజున పట్టణంలోని అయ్యప్ప దేవాలయం నుండి భారీ ఎత్తున అయ్యప్ప స్వాములు స్వామివారి ఊరేగింపుతో బయలుదేరి మోతుకులగూడెం చౌరస్తా మీదుగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు అరట్టు ఉత్సవ వేడుకలను అయ్యప్ప భక్తులు నిర్వహిస్తున్నారని దీనిలో బిజెపి నాయకులు కార్యకర్తలు శ్రేణులు భక్తులు భారీ ఎత్తున వారికి మద్దతు తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక నాయకులు గుండా వరప్రసాద్, ఆకుల రాజేందర్, ఎలిమిలి రాజేంద్రప్రసాద్, సిరిమల్ల జయేందర్, డింగరి రవికుమార్, శీలం శ్రీనివాస్ ,సముద్రాల వరప్రసాద్, కపర్తి శర్మ, దుర్గా శర్మ, ఆవాల రాజారెడ్డి, బుర్ర శివయ్య, ఉప్పుల శ్యామ్, ఎక్కడి రగోతంరెడ్డి, కేతిపల్లి మాధవరెడ్డి, కనబోయిన గోపీనాథ్, కొండ్ల నాగేష్, బచ్చు శివకుమార్, యమసాని సమ్మయ్య, దాసరి రవీందర్, పోతిరెడ్డి నాగయ్య, గర్రెపల్లి నిరూపమారాణి, నాగపూర్ విజయ్, కురుమిళ్ళ అశోక్, శివానందం తదితరులు పాల్గొన్నారు.

## మినీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న టిఆర్ఎస్ నేతలు



**జమ్మికుంట, డిసెంబర్ 20 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలోని లోగోస్ ప్రార్థన మందిరంలో పాస్టర్ అనిల్ ఆధ్వర్యంలో మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిసెంబర్ 25 న క్రిస్మస్ పండుగలు పురస్కరించుకొని ముందస్తు వేడుకలు ఇక్కడ ఘనంగా నిర్వహించడంతో ఆ కార్యక్రమానికి టిఆర్ఎస్ నేతలు ఆకినపల్లి శిరీష ప్రవీణ్ హాజరై వేడుకల్లో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముందస్తు మినీ క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆ ప్రభువు ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. రాబోయే క్రిస్మస్ వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో ఆనందంగా ప్రజలందరూ జరుపుకోవాలని వారు ఈ సందర్భంగా సూచించారు.

## పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు గుర్తింపు ఇవ్వాలి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికే ప్రాధాన్యత ఉండాలి
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ మిడిదొడ్డి రాజు



**జమ్మికుంట, డిసెంబర్ 20 (నినాదం న్యూస్) :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ నాయకులను పార్టీ అధిష్టానం గుర్తించి వారికి అవకాశం కల్పించాలని నియోజకవర్గం సోషల్ మీడియా ఇన్చార్జి మిడిదొడ్డి రాజు ఒక ప్రకటనలో కోరారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు 10 సంవత్సరాలు పార్టీ జెండాను గుండెల పై పెట్టుకుని మోసిన కార్యకర్తలను నాయకులను గుర్తించి వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో సరైన అవకాశం ఇచ్చి ప్రోత్సహించాలని ఆయన కోరారు. పార్టీని నమ్ముకుని పని చేసిన కార్యకర్తలను కాదని అవకాశ వాదులకు స్థానిక ఎన్నికల్లో అవకాశం కల్పిస్తే పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తల నాయకుల మనోభావాలు దెబ్బతింటాయని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ అభివృద్ధి కొరకు ఎవరైతే పని చేస్తారో వారిని గుర్తించి సరైన పదవులు అవకాశాలు కల్పించాలని ఆయన అధిష్టానాన్ని కోరారు.

## కేంద్ర హెూం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దహనం



**జమ్మికుంట, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ ఆధ్వర్యంలో కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. బుధవారం భారత పార్లమెంటు లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును అవహేళన గా ఉచ్చరించి కించ పరచడాన్ని ఖండిస్తూ అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం కేంద్ర హెూం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో దహనం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వంగ రామకృష్ణ మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించడంలో అంబేద్కర్ వారి జీవితాన్ని త్యాగం చేశారు. అలాంటి మహనీయుడి పేరును పార్లమెంటు సాక్షిగా హెూంమంత్రి అమిత్ షా మాట్లాడడం సిగ్గుచేటు బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాన్ని ప్రజల పైన రుద్దడం కోసం మతాల వారీగా కులాల వారీగా విద్వేషాలు నింపుతూ ప్రజల జీవితాలతో చెలగాట మాడుతున్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు మానుకోవాలని తక్షణమే అంబేద్కర్ క్షమాపణ చెప్పాలని ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పక్షాన హెచ్చరిస్తూ డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీ గూడెపు సారంగపాణి, సంజీవరెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంగారపు మహేష్ ,హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ సెక్రెటర్టీలు మానస,భోగం శ్యామ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక



**వెల్గటూర్, డిసెంబర్ 20(నినాదం న్యూస్):** వెల్గటూర్ మండల క్షేత్ర సహాయకులు(ఫీల్డ్ అసిస్టెంట్)ల మండల కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు.ఫీల్డ్ అసిస్టెంట్ మండల కమిటీ అధ్యక్షుడు బాకీ రమేష్,ప్రధాన కార్యదర్శి కుషణపల్లి కృపాకర్, కోశాధి కారి సత్యవాణి,ఉపాధ్యక్షులు తరాళ్ళ కిరణ్, సలహాదారుడు చిత్తరి సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా కమిటీ కోశాది కారి కాసం సంతోష్ తెలిపారు అలాగే నూతనంగా ఎన్నికైన సభ్యులకు శు భాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా సంత్ గడ్గే బాబా 68 వ వర్ధంతి వర్ధంతి వేడుకలు

### -త్వరలో కరీంనగర్లో సంత్ గడ్గే బాబా విగ్రహం ఆవిష్కరణ



**కరీంనగర్, డిసెంబర్ 20(నినాదం న్యూస్):** సంత్ గడ్గే బాబా మహరాజ్ 68 వ వర్ధంతి పురస్కరించుకొని రజక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కరీంనగర్ నగరంలోని స్థానిక కరీంనగర్ బోయవాడ ఎల్ఐసి ఆఫీస్ చౌరస్తా వద్దగడ్గే బాబా చిత్రపటానికి పూలదండ వేసి వారి ఘన నివాళు లర్పించడం జరిగింది.. ఈ సందర్భంగా మన రజక సంఘం జాతీయ కోఆర్డినేటర్ కొల్లూరు మల్లేశ్ కుమార్ మాట్లాడుతూ సంత్ గడ్గే బాబా గొప్ప సంఘ సంస్కర్త, అని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సహచరులు,సమాజం లోని మూడ ఆచారాలను రూపుమపుటకు,పేదలకు విద్య అందించుటకు అనేక విద్యాలయాలు వసతి గృహాలు వారు నెలకొల్పడం జరిగిందని అన్నారు.శుచి శుభ్రత కోసం స్వయంగా వీధులు ఊడ్చి , తన కీర్తనలతో జాతిని జాగృతం చేసి చైతన్యం కలిగించిన మహనుభావులు వారి వర్ధంతి ప్రతి ఒక్కరూ జరుపాలని,వారు రజక దోబీ కులస్థులు ఐనా కానీ సమ సమాజ నిర్మాణానికి వెలుగు చూపిన గాడ్గె మహారాజ్ గారు రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ భీంరావు అంబేద్కర్ కి అంత్యంత సన్నిహితులు అని అన్నారు.గడ్గె బాబా పండరి పూర్ ఇతర ప్రదేశాల్లో వారి ట్రస్ట్ ద్వారా నిర్మించిన భవనాలు చివరి దశలో అంబేద్కర్ ద్వారా నడిచే ట్రస్ట్ కు వారి చేతి ముద్రతో ఇచ్చి గొప్పగా కార్యక్రమాలు చేపట్టారు అని బాబా మహరాజ్ చేసే సమాజ పరిణామ క్రమంను ఆకలిపు చేసుకున్న మహాత్మ గాంధీ ముగ్ధులు అయి వారిని చాల ప్రశంసించారు. సంత్ గడ్గె బాబా పేరు తో యునివర్సిటీ అమరావతి జిల్లాలో మహారాష్ట్ర లో గొప్పగా ఉన్నది అని అన్నారు.భారత దేశంలో,విదేశాల్లో బాబా వర్ధంతి కి నివాళు లు, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు.కరీంనగర్ పట్టణంలొ త్వరలోనే సంత్ గడ్గె బాబా మగరాజ్ విగ్రహం నెలకొల్పి ఘనంగా జయంతి వేడుకలు జరుపాలని కోరారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు మైకేల్ శ్రీనివాస్, దుద్దెల శ్రీధర్, కొత్తకొండ శ్రీనివాస్,డి ప్రశాంత్, బిజిగిరి నవీన్ కుమార్,నారాయణ,కొమరయ్య,లక్మన్,రమేష్,రవి, బి ఎం ఎస్ జిల్లా కార్యదర్శితోర్తి శ్రీనివాస్,బాలయ్య, లింగమూర్తి కనకయ్య మల్లయ్య ,జక్కన్ సంపత్, కొత్తకొండ రవి, కాళిదాసు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కక్షతో కేటీఆర్ పై కేసునమోదు

### -బిఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షులు హరిశంర్



**కరీంనగర్, డిసెంబర్ 20(నినాదం న్యూస్):** కాంగ్రెస్ నాయకులు. కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ దిష్టిబొమ్మను దహనం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షులు చల్లా హరిశంర్ అన్నారు. నేడు నగరంలోని 37వ డివిజన్లో మీకోసం కార్యాలయంలో బి ఆర్ ఎస్ పార్టీ నాగర శాఖ అధ్యక్షుడు చల్లా హరిశంకర్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లహరి శంకర్ మాట్లాడుతూ,నిన్న అసెంబ్లీలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ కు మధ్య జరిగిన చర్చ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందినవారు అసెంబ్లీలో జరిగిన చర్చను రాజకీయం చేస్తూ, మంత్రి దగ్గర మెప్పు పొందాలని శాసనసభ్యులు గంగుల కమలాకర్ దిష్టిబొమ్మను దహనం చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడాన్నిబట్టి చూస్తే కాంగ్రెస్ వాళ్లు అధికారంలో ఉన్నారా ప్రతిపక్షంలో ఉన్నారా అనే అనుమానం ప్రజలకు తలెతుందని అన్నారు. కరీంనగర్ శాసనసభ్యులు ఓటమెరుగని నాయకుడని కౌన్సిలర్ గా, కార్పొరేటర్ గా, ఎమ్మెల్యేగా, ప్రజల మన్నలను పొందాడని వారన్నారు.అదేవిధంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు బీసీ గురుకుల పాఠశాలలకు ఎన్నో సేవలు చేశారని, అదేవిధంగా కరీంనగర్ నియోజకవర్గానికి ఎన్నో కోట్ల రూపాయలు తెచ్చి కరీంనగర్ నియోజకవర్గం అభివృద్ధి చేశారని తెలిపారు. రేవంత్ రెడ్డి కుంభకోణాలు అవినీతి బయట పెట్టినందుకే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఈ రేస్ కేసు కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యకు పాల్పడుతుందని, వారిపై నమోదు చేసిన కేసే ఇందుకు నిదర్శనం అన్నారు.నగర పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, మైనార్టీ శాఖ కార్యదర్శి వాజిద్, యూత్ సెక్రటరీ సాయి, కరీంనగర్ నియోజకవర్గం యూత్ సెక్రటరీ గంగాధర చందు, డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, ఆరే రవి పాల్గొన్నారు.

### మీరు డయాబెటిక్ బాధితులా.. ఈ బియ్యం తినండి..

# దెబ్బకు నార్మల్ అయిపోతుంది!



వరి పై భాగం.. పొట్టును తీసివేస్తే బ్రౌన్ రైస్ తయారవుతుంది. ఇది గోధుమ రంగులో ఉంటుంది. దీనిని శుభ్రం చేసి బ్రౌన్ కలర్ పోయే వరకు పాలిష్ చేస్తే అది వైట్ రైస్. బ్రౌన్ రైస్‌లో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు వంటి శరీరానికి అవసరమైన పోషకాలు మెండుగా ఉంటాయని అంటున్నారు. అయితే, ఈ బ్రౌన్ రైస్ తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ప్రపంచవ్యాప్తంగా బిలియన్ల మందికి అన్నమే ప్రధానమైన ఆహారం. ఇది వివిధ రకాలుగా తయారు చేస్తారు. అయితే, ఇటీవలి కాలంలో వైట్‌రైస్‌తో పాటు బ్రౌన్ కూడా విపరీతంగా ప్రాచుర్యంలోకి వచ్చింది. ఈ రెండు రకాలు ఒకే ధాన్యం నుండి వచ్చినప్పటికీ వేర్వేరు ప్రాసెసింగ్ పద్ధతులలో తయారవుతాయి. దీని ఫలితంగా విభిన్న పోషక విలువలు, సంభావ్య ఆరోగ్య ప్రభావాలు ఏర్పడతాయి. బ్రౌన్ రైస్ జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుందని నిపుణులు చెబుతున్నారు. బ్రౌన్ రైస్ లో ఉండే ఫైబర్ స్థాయిలు పేగు కదలికలను నియంత్రించడంలో, ప్రేగు కదలికలను సక్రమంగా ఉంచడంలో సహాయపడతాయి. మలబద్ధకం నయం చేయటంలో అద్భుతమైన ఫలితాలను కలిగిస్తుంది. బ్రౌన్ రైస్ తినడం వల్ల బరువు తగ్గించుకోవచ్చునని నిపుణులు చెబుతున్నారు. బ్రౌన్ రైస్ లో పోషకాలు, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. కావున బ్రౌన్ రైస్ తినడం వల్ల బరువు నియంత్రణలో ఉంటుంది. బ్రౌన్ రైస్‌ను తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. కాబట్టి, షుగర్ ఉన్నవారు వైట్ రైస్ బదులు బ్రౌన్ రైస్ తినొచ్చు. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బరువును అదుపులో ఉంచుతుంది. ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. అంతేకాదు..బ్రౌన్ రైస్ లో ఉండే పౌష్టిక తత్వాలు గుండె ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. ఇందులో ఉండే ఫైబర్ గుండెకి సంబంధించిన అన్ని రకాల సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. బ్రౌన్ రైస్‌తో శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ని తగ్గించడంలో సహాయపడుతుంది.

## బెండకాయతో బోలెడన్నీ బెనిఫిట్స్.. షుగర్, కొలెస్ట్రాల్‌కు చెక్ పెట్టినట్టే..!






తాజా కూరగాయలు శరీరానికి ఎంతో మంచివని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కూరగాయల్లో ముఖ్యంగా బెండకాయ చాలా మంచిదట. బెండకాయ తింటే మధుమేహం అదుపులో ఉండటంతో పాటు ఇతర అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయని నిపుణులు చెబుతున్నారు. పోషకాలతో నిండిఉండే బెండ కాయలో ఫైబర్, విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. మరిన్ని ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. బెండకాయలలో విటమిన్ 6 వంటి ముఖ్యమైన విటమిన్లు, ఖనిజాలు, పుష్కలంగా లభిస్తాయి. బెండకాయలలోని పీచు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బెండకాయలలోని పీచు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది, ఇది డయాబెటిస్ నివారణకు మంచిది. బెండకాయలలో ఫైబర్ పుష్కలంగా ఉంది. దీంతో మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలను నివారిస్తుంది. బెండకాయలలోని యాంటీఆక్సిడెంట్లు కణాలను ఫ్రీ రాడకల్స్ నుండి నష్టం నుండి రక్షించడంలో సహాయపడతాయి, ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. చాలా మంది అనేక కారణాలతో జీర్ణ సమస్యలతో బాధపడతారు. బెండకాయలలో కేలరీలు తక్కువగా మరియు పీచు ఎక్కువగా ఉండటం వల్ల బరువు తగ్గడానికి సహాయపడుతుంది. బెండకాయలలో విటమిన్ %ఖ%, మెగ్నీషియం ఎముకల ఆరోగ్యానికి మంచివి. బెండకాయలలో ఫోలేట్ అనేది గర్భవతి మహిళలకు చాలా అవసరమైన పోషకం, ఇది పిండ నాశనాల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. షుగర్ ఉన్నవారు ఈ బెండకాయల్ని తింటే చాలా మంచిది. కాబట్టి, రెగ్యులర్‌గా తినడం మంచిది. అలాగే, బెండకాయల్లో అధిక మొత్తంలో విటమిన్ ఎ ఎక్కువగా ఉంటుంది. ఇది మీ కంటి ఆరోగ్యాన్ని కాపాడడంలో హెల్ప్ చేస్తుంది. కాబట్టి, రెగ్యులర్‌గా తినడం అలవాటు చేసుకోండి. బెండకాయలో విటమిన్ కె ఎముకల ఆరోగ్యానికి చాలా మంచిది. బోలు ఎముకల సమస్య రాకుండా ఉంటుంది. బెండకాయలు తింటే ఆరోగ్యానికే కాదు. అందానికి కూడా మంచిది. వీటిని తింటే కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది జుట్టు పెరుగుదలకి, జుట్టు ఆరోగ్యానికి చాలా మంచిది. అందుకే, హ్యాపీగా తినొచ్చు.

# కమ్మటి యాలకులతో ఖతర్నాక్ బెనిఫిట్స్..!



యాలకుల్లో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు, అవసరమైన విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఇలాంటి యాలకులను వంటలో ఉపయోగించడమే కాకుండా, ఉదయాన్నే ఖాళీ కడుపుతో తీసుకోవటం వల్ల శరీరంలో ఎన్నో అద్భుతాలు జరుగుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఉదయాన్నే ఖాళీ కడుపుతో యాలకులు తీసుకోవటం వల్ల జీర్ణవ్యవస్థను మెరుగుపరిచి గ్యాస్ సమస్య తొలగిస్తుంది. అంతేకాదు..యాలకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికం. అయితే, ఖాళీ కడుపుతో యాలకులు తినటం వల్ల కలిగే లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. యాలకులతో శరీరంలోని టాక్సిన్స్ తొలగిస్తాయి. నోటి దుర్వాసన కూడా దూరం చేసుకోవచ్చు. అధిక ఒత్తిడి, ఆందోళనను తగ్గించడంలో కూడా యాలకులు అద్భుతం సహాయపడుతుంది. రక్తపోటును నియంత్రించడంలో యాలకులు బెస్ట్ రెమిడీ అంటున్నారు ఆరోగ్య నిపుణులు. యాలకులు తింటే రోగ నిరోధకశక్తి పెరుగుతుంది. ప్రతిరోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరం, కడుపు సంబంధిత సమస్యలు తగ్గుతాయి. జీర్ణవ్యవస్థను మెరుగు పరచడమే కాకుండా క్యాన్సర్ లాంటి వ్యాధుల్ని కూడా దరి చేరకుండా అడ్డుకుంటుంది. డిప్రెషన్ నుంచి బయట పడాలంటే యాలకుల టీకానీ, పాలుకానీ తాగితే మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. యాలకులు తినడం వల్ల రక్తనాళాల్లో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. రక్తం గడ్డకట్టడాన్ని నివారిస్తుంది. గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మన శరీరంలో టాక్సిన్స్ పేరుకుపోవడం ప్రారంభిస్తే, అవి అనేక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతాయి. కానీ యాలకుల వినియోగం మూత్ర ప్రవాహాన్ని పెంచుతుంది. శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది. యాలకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచి, వ్యాధుల నుంచి రక్షిస్తాయి. యాలకులు రక్తపోటును నియంత్రించి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. యాలకులు మెదడుకు రక్త ప్రసరణను పెంచి, జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తాయి. యాలకులు నోటి దుర్వాసనను తొలగించి, నోటి ఆరోగ్యాన్ని కాపాడతాయి. యాలకులు మూత్రపిండాలను శుభ్రపరచి, మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. యాలకులతో చర్మ సమస్యలకు కూడా చెక్ పెట్టవచ్చు అంటున్నారు నిపుణులు. చర్మంపై ఏర్పడే నల్ల మచ్చల్ని తగ్గిస్తుంది. వెంట్రుకలు చిట్లిపోవడం, ఊడిపోవడం వంటి సమస్యలన్నింటికీ యాలకులు చెక్ పెడతాయి. జుట్టు ఒత్తుగా బలంగా, కుదుళ్లు గట్టిగా ఉండేందుకు ఇవి దోహదపడుతాయి.

## ఇలా చేస్తే జిమ్ చేయకున్నా.. విరాట్ కోహ్లీలా ఫిట్‌గా ఉంటారు..!



వింటర్ సీజన్‌లో బద్ధకం ఎక్కువగా ఉంటుంది. కానీ సీజన్‌తో సంబంధం లేకుండా, మిమ్మల్ని మీరు ఫిట్‌గా ఉంచుకోవడం చాలా ముఖ్యం.. మీకు కూడా శీతాకాలంలో ఉదయం జిమ్‌కి వెళ్లాలని అనిపించకపోతే, ఇంట్లో మిమ్మల్ని మీరు ఫిట్‌గా ఉంచుకోవడానికి కొన్ని చిట్కాలను పాటించండి. ఇంట్లో స్క్వాట్‌లు, పుష్-అప్‌లు, ప్లాంక్‌లు, బర్పీలు వంటి అనేక వ్యాయామాలు చేస్తే బరువును నియంత్రించడంలో అవి ఉపయోగపడతాయి.. ఇంట్లో స్క్వాట్‌లు, పుష్-అప్‌లు, ప్లాంక్‌లు, బర్పీలు వంటి అనేక వ్యాయామాలు చేస్తే బరువును నియంత్రించడంలో అవి ఉపయోగపడతాయి.. డ్యాన్స్ అనేది చాలా మంచి కార్డియో వ్యాయామం, ఇది మీ శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడంతోపాటు మీ మూడ్‌ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఈ రోజుల్లో జుంబా డ్యాన్స్ జిమ్‌లో కూడా చేస్తున్నారు. యోగా ప్రాణాయామం చేయడం వల్ల శరీరం యాక్టివ్‌గా ఉంటుంది. సూర్య నమస్కారం, భుజంగాసనం, వృక్షాసనం, అర్ధచంద్రాసనం వంటివి మానసిక ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. మీ ఆరోగ్యానికి అనుగుణంగా ఆసనాలు యోగా ఆసనాలను ప్రయత్నించేటప్పుడు, సరైన భంగిమ, మీకు ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వాటిని దృష్టిలో ఉంచుకోవడం చాలా ముఖ్యమని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు నిపుణుల పర్యవేక్షణలో యోగా చేయడం మంచిది. మీకు జిమ్‌కి వెళ్లాలని అనిపించకపోతే శీతాకాలంలో కొంత సమయం పాటు వాకింగ్‌కు వెళ్లాలి ఆహారం తిన్న తర్వాత ఓ పది నిమిషాలు వాకింగ్ చేస్తే బరువు అదుపులో ఉంటుంది. చలికాలంలో ఎక్కువగా వేయించిన కొవ్వు పదార్థాలను తినవద్దు

# అట్టహాసంగా ప్రారంభమైన ఎస్‌బీఐ మెగా ప్రాపర్టీ షో





**హైదరాబాద్, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాదు సర్కిల్ 2024 ఏర్పాటుచేసిన "మెగా ప్రాపర్టీ ఎక్స్‌పో" హైదరాబాదులోని హైటెక్స్ ఎగ్జిబిషన్ హాల్-4, మాధాపూర్‌లో " లో డిసెంబర్ 20 వ తేదీ శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ మెగా ప్రాపర్టీ షో డిసెంబర్ 20, 21, 22 తేదీలలో కొనసాగనుంది. ఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేశ్ కుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ రెహబు, కార్పొరేట్ సెంటర్, ముంబై అధికారి మంజు శర్మ, హైదరాబాదు సర్కిల్ జనరల్ మేనేజర్లు ప్రకాశ్ చంద్ర బారోర్, రవికుమార్ వర్మ, బ్యాంకు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. క్రెడాయ్ హైదరాబాదు అధ్యక్షుడు వి. రాజశేఖర్ రెడ్డి, ఐజిబిసి ఉపాధ్యక్షుడు శేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.

**ఎస్‌బీఐ యొక్క విశ్వసనీయత, రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాదు పటిష్టస్థితి...**

ఎస్‌బీఐ డీజీఎం రెహబు, హైదరాబాదు సర్కిల్ ఆర్. బాలానంద్ స్వాగతం పలుకుతూ, భవన నిర్మాణ సంస్థలు కస్టమర్ల నుంచి ఎస్‌బీఐకి అద్భుతమైన విశ్వాసం, నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమానికి విశాల ప్రచారం జరిపి 50కి పైగా ప్రముఖ బిల్డర్లు ఈ ఎక్స్‌పోలో పాల్గొనడం హర్షదాయకమన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాదు సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేశ్ కుమార్, మాట్లాడుతూ, "ఎస్బీఐ ప్రపంచంలోని 4వ అత్యంత విశ్వసనీయమైన బ్యాంక్ గా గుర్తింపు పొందిందన్నారు. దీనికి ఎస్బీఐ నిరంతర సేవా నిబద్ధత కారణమన్నారు. ఎస్బీఐ త్వరలో 8 ట్రిలియన్ రూపాయల హౌమ్ లోన్ మార్క్‌ను దాటుతుందని చెప్పారు. హైదరాబాదు నగరం తన మౌలిక సదుపాయాలు, విద్య, ఫార్మా, ఆరోగ్యం, వాతావరణం వంటి విషయాలలో ఎంతో ప్రాచుర్యం పొందిన నగరమనీ, ఇక్కడ రియల్ ఎస్టేట్ రంగంలో భారీ డిమాండ్ ఉన్నది" అని అన్నారు.




**ఎస్‌బీఐ రియల్ ఎస్టేట్ గేమ్‌చేంజర్‌గా...**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రెహబు కార్పొరేట్ సెంటర్ చీఫ్ జనరల్ మేనేజర్, ముంబై మంజు శర్మ మాట్లాడుతూ, రియల్ ఎస్టేట్ రంగం జీడీపీ లో గేమ్‌చేంజర్‌గా మారిందన్నారు. ప్రస్తుతం ఈ రంగం వృద్ధి రేటు 7 శాతం కాగా, 2047 నాటికి అది 17శాతం గా పెరగనుందని చెప్పారు. ఎస్బీఐ ప్రతి సంవత్సరం 14శాతం వృద్ధిని సాధిస్తోందన్నారు. ప్రీమియం రియల్ ఎస్టేట్‌ను అధిక ఆదాయం ఉన్న ప్రజల డిమాండ్ కారణంగా మరింత పెరిగిందని అన్నారు.

**సీఆర్ఈడీఏఐ- ఐజీబీసీ సహకారం**

వి. రాజశేఖర్ రెడ్డి, క్రెడాయ్ హైదరాబాదు అధ్యక్షుడు ఈ కార్యక్రమం నిర్వహణపై అభినందన తెలిపి, "రియల్ ఎస్టేట్ రంగంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు చాలా సహాయకరంగా మారాయన్నారు. ఐజిబిసి ఉపాధ్యక్షుడు శేఖర్ రెడ్డి బిల్డం ్లఅభిప్రాయాలు, సూచనలను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి హైదరాబాదు సర్కిల్ ఎన్ డబ్ల్యూ ఎఎ జనరల్ మేనేజర్ ప్రకాశ్ చంద్ర బారోర్ ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా ఈ ఒక్క రోజుకి 2000 పైగా మంది కస్టమర్లకు ఎస్బీఐ నుంచి హౌమ్ లోన్‌కు అనుమతులు అందించడం జరిగిందని ఎస్బీఐ తెలిపింది.






## మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్టర్లకు అదిరిపోయే శుభవార్త..

**పాత ఖాతాల పరిశీలనకు కొత్త పోర్టల్**

మ్యూచువల్ ఫండ్స్ (ఎంఎఫ్)లో పెట్టుబడులు విపరీతంగా పెరుగుతున్నాయి. దీర్ఘకాలంలో అధిక సంపద పోగుచేయాలనుకునే వారికి ఇవి చాలా అనుకూలంగా ఉంటాయి. మార్కెట్ ఒడిదొడుకుల కారణంగా వీటితో కొంచెం రిస్క్ ఉన్నప్పటికీ ఆదాయం చాలా బాగుంటుంది. అయితే మ్యూచువల్ ఫండ్స్ లో డబ్బులను ఇన్వెస్ట్ చేసేవారు పెరుగుతున్నప్పటికీ, వీటిపై పూర్తిస్థాయిలో అవగాహన ఉండడం లేదు. చాలా మంది పాత ఇన్వెస్టర్లు తమ ఖాతాలను క్లెయిమ్ చేసుకోవడం లేదు. దీంతో అనేక ఖాతాలు నిద్రాణ స్థితిలో, క్లెయిమ్ చేసుకోకుండా ఉండిపోతున్నాయి. ఈ సమస్య పరిష్కారానికి సెబీ చర్యలు తీసుకుంది. మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) చర్యలు తీసుకుంది. నిద్రాణ స్థితిలో ఉన్న, క్లెయిమ్ చేసుకోని ఖాతాలను గుర్తించడానికి ఓ కొత్త ప్లాట్ ఫాంను డెవలప్ చేయనుంది. దీని ద్వారా అలాంటి ఖాతాలను చ్ఛాలా సులభంగా గుర్తించే వీలుంటుంది. మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్ట్ మెంట్ ట్రేసింగ్ అండ్ రిట్రీవల్ అసిస్టెంట్ (ఎంఐటీఆర్) పేరుతో త్వరలో కొత్త పోర్టల్ అందుబాటులోకి రానుంది. కొత్త ప్లాట్ ఫాంను రిజిస్టర్ అండ్ ట్రాన్స్ ఫర్ ఏజెంట్ (ఆర్టీఏ) డెవలప్ చేయనుంది. కొత్త ఎంటీఆర్ పోర్టల్ ద్వారా ఇన్వెస్టర్లు తమ కేవైసీని అప్ డేట్ చేసుకోవచ్చు. మర్చిపోయిన ఎంఎఫ్ ఆస్తులను వెతకవచ్చు. అలాగే మోసపూరిత రీడిమ్ ల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. దీని ద్వారా పారదర్శక ఆర్థిక వాతావరణం ఏర్పడడంతో పాటు పెట్టుబడిదారులకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. కంప్యూటర్ ఎడ్జ్ మెనేజ్ మెంట్ సర్వీసెస్ లిమిటెడ్ (క్యామ్స్), కేఎఫ్ఐఎన్ టెక్నాలజీస్ అనే రెండు అర్హత కలిగిన ఆర్టీఏలు కలిపి కొత్త పోర్టల్ ను నిర్వహించే అవకాశం ఉంది. గత పదేళ్లు గా ఎటువంటి లావాదేవీలు జరగని ఖాతాలను, ఇన్వెస్టర్లు క్లెయిమ్ చేసుకోని వాటిని నిద్రాణ స్థితిలో ఉన్న ఖాతాలుగా వ్యవహరిస్తారు. ఇన్వెస్టర్లు మరణించడం, ఆ ఖాతాలను మర్చిపోవడం వల్ల ఇలా జరుగుతుంది. ఇటువంటి ఖాతాలను గుర్తించడం ప్రస్తుతం చాలా కష్టం. అందువల్లే సెబీ కొత్త పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురానుంది. ఆ ఖాతాల డేటాను ఈ కొత్త పోర్టల్ కు లింక్ చేస్తారు. పెట్టుబడిదారులు తమ గుర్తింపును ధ్రువీకరించడం ద్వారా ఖాతాలను కనుగొనే అవకాశం లభిస్తుంది. ముందుగా పెట్టుబడిదారుడు ఈ ప్లాట్ ఫాంలోకి లాగిన్ అవ్వాలి. తన పాన్ నంబర్, ఇతర వివరాలను నమోదు చేయాలి. అనంతరం ఆయన క్లెయిమ్ చేసుకోని ఖాతాల సమాచారం కనిపిస్తుంది. మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్టర్లు కొన్ని సార్లు తమ పెట్టుబడులను ట్రాక్ చేయలేకపోతున్నారని సెబీ గుర్తించింది. కేవైసీ వివరాలు సక్రమంగా లేకపోవడం, ఫిజికల్ గా ఇన్వెస్ట్ చేయకపోవడమే దీనికి ప్రధాన కారణం. పాన్, ఇమెయిల్ ఐడీ, చిరునామా, ఖాతాల వివరాలు కూడా కనిపించవు. అందువల్ల కొన్నిసార్లు ఎంఎఫ్ ఖాతాలు పనిచేయకుండా ఉంటాయి. వాటిని అలాగే వదిలేస్తే మోసపూరిత ఎన్ క్యాష్ మెంట్ కు గురవుతాయి. సెబీ తీసుకురానున్న కొత్త ఎంఐటీఆర్ ప్లాట్ ఫాంతో అనేక ఉపయోగాలు ఉన్నాయి. క్లెయిమ్ చేయని ఎంఎఫ్ ల డేటా అంతా దీనిలో కనిపిస్తుంది. పాత ఇన్వెస్టర్లు క్షూడా చాలా సులభంగా వాటిని గుర్తించగలరు. అలాగే ఏ సమయంలోనైనా తమ స్టేటస్ ను పరిశీలించుకోవచ్చు. ఇన్ యాక్టివ్ ఖాతాల మోసాల నుంచి బయటపడవచ్చు. క్లెయిమ్ చేయని ఖాతాల్లో ఉన్న నిధులను తిరిగి యాక్టివేట్ చేసుకునే అవకాశం లభిస్తుంది.

## హైదరాబాద్ పుస్తక ప్రదర్శనలో ఎల్ఐసీ స్టాల్




**హైదరాబాద్, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ ఈరోజు హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న హైదరాబాద్ పుస్తక ప్రదర్శనలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) స్టాల్‌ను ప్రారంభించారు. ఈ పుస్తక ప్రదర్శనలో ఎల్ఐసి పాల్గొనడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా పునీత్ కుమార్ మాట్లాడుతూ, దేశం నలుమూలల నుండి ప్రచురణ కర్తలు పాల్గొంటున్న ఈ ప్రదర్శన పుస్తక ప్రియులకు ఇష్టమైనదని అని అన్నారు. జీవిత బీమాపై అవగాహన పెంచడానికి ఎల్ఐసి ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటే ఓం దన్నారు. ఎల్ఐసి"బీమా సఖి" కార్యక్రమంపై దృష్టి సారించిందనీ , దీని కింద అర్హులైన మహిళా మేజర్లకు మూడు సంవత్సరాల పాటు స్థిర స్టైఫండ్‌తో ఎల్ఐసి ఏజెన్సీ ఇవ్వబడుతుందన్నారు. పురుషులు లేదా మహిళలను ఏజెంట్లుగా నియమించుకునే ప్రస్తుత ప్రక్రియ కూడా కొనసాగుతోందని చెప్పారు. ఈ సందర్భంగా కొంతమంది. సందర్శకులు జోనల్ మేనేజర్‌తో సంభాషించి ఎల్ఐసి ఏజెంట్‌గా మారాలనే తమ ఆసక్తిని వ్యక్తం చేశారు. ఎల్ఐసి కి సంబంధించిన ఉతప్ జోసెఫ్, జి.మధు సూదన్, ప్రమోద కుమార్ సాహూ, ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇక విమానంలో వీటిని తీసుకెళ్లలేరు.. రూల్స్ మార్పు!

కీలకమైన చార్జీల సవరణ ఇటీవల కాలంలో ఉద్యోగులు ఎక్కువగా క్రెడిట్ కార్డులను వాడేందుకు ముందుకు వస్తున్నారు. ముఖ్యంగా చిన్నచిన్న అవసరాలకు ఇతరులపై ఆధారపడకుండా ఉండేందుకు క్రెడిట్ కార్డులను ఆశ్రయిస్తున్నారు. పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా బ్యాంకులు కూడా భారీ స్థాయిలో క్రెడిట్ కార్డులను మంజూరు చేస్తున్నాయి. అయితే తాజాగా ఈ క్రెడిట్ కార్డుల వినియోగదారులకు షాక్ ఇస్తూ వివిధ చార్జీలను సవరిస్తున్నట్లు ప్రకటించాయి.

డిసెంబర్ 1, 2024 నుంచి అనేక బ్యాంకుల క్రెడిట్ కార్డ్ పాలసీలకు ప్రధాన మార్పులు చేశారు. ఈ సవరణల వల్ల అనేక రుసుములు, ప్రోత్సాహకాలు, లావాదేవీల నిబంధనలు మారాయి. అయితే ఈ నిబంధనలు వినియోగదారులు గుర్తించకపోతే భారీ స్థాయిలో జరిమానాల బాదుడును ఎదుర్కోవాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రముఖ బ్యాంకుల క్రెడిట్ కార్డులకు సంబంధించిన తాజా నిబంధనల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.

**ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్**

డిసెంబర్ 1, 2024 నాటికి రూ. 50,000 కంటే ఎక్కువ ఉన్న ఎస్‌బీఐ కార్డ్ యుటిలిటీ చెల్లింపులకు 1 శాతం రుసుము వర్తిస్తాయని ఎస్‌బీఐ ప్రకటించింది. అలాగే సింప్లిక్లిక్, ఆరమ్, గోల్ ఎస్‌బీఐ కార్డులను డిజిటల్ గేమింగ్‌లో ఉపయోగిస్తే ఎలాంటి రివార్డులు అందించవని ఎస్‌బీఐ ప్రతినిధులు చెబుతున్నారు.

**యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్**

యాక్సిస్ బ్యాంక్ క్యాష్ రిడెంప్షన్‌ల కోసం రూ. 9తో పాటు 18 శాతం జీఎస్‌టీని, మైలేజ్ పాయింట్ బదిలీలకు రూ. 199తో పాటు 18 శాతం జీఎస్‌టీని డిసెంబర్ 20, 2024 నుంచి విధిస్తుంది. అలాగే వడ్డీ రేట్లు, పెనాల్టీ ఖర్చులు, వాలెట్, ఇంధన కొనుగోళ్లు, అద్దె చెల్లింపులకు సంబంధించిన లావాదేవీల రుసుములు యాక్సిస్ బ్యాంక్ సవరించింది.

# కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలి

### -కాంగ్రెస్ ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం



**మంథని టౌన్ డిసెంబర్ 20 (నినాదం న్యూస్) :** పార్లమెంటులోసమావేశాలలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించే విధంగా ప్రసంగించిన కేంద్ర హెూం శాఖమంత్రి అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలని మంథని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. పార్లమెంటులో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని ఉద్దేశించి మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఈ మధ్యన అంబేద్కర్ అనే పదం ఫ్యాషన్ అయిపోయిందంటూ హేళనగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. దేశ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రసంగించినందుకు వెంటనే ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మంథని మండల అధ్యక్షుడు మంథని రాకేష్, ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షుడు నాగెల్లి జానీ, ఎస్సీ సెల్ నాయకులు కాసిపేట బాపు, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి అక్కపాక సదయ్య, నాయకులు రోద్ద రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఖోఖో క్రీడలకు ఎంపికైన కేలో ఇండియా క్రీడాకారిని వైష్ణవి



**సుల్తానాబాద్, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** జాతీయ స్థాయి ఖో ఖో క్రీడలకు కే లో ఇండియా కోచింగ్ సెంటర్ క్రీడాకారుని జి వైష్ణవి ఎంపికైందని కే లో ఇండియా కోచ్ గెల్లు మధుకర్ యాదవ్ తెలి యజేశారు.సుల్తానాబాద్ లో ఏర్పాటు చేసిన ఖో ఖో కేలోఇండియా శిక్షణ శిబిరం సెంటర్ నుండి ఖో ఖో అంతర్జాతీయ క్రీడాకారుడు, పెద్దపల్లి జిల్లా కేలో ఇండియా కోచ్ గెల్లు మధుకర్ యాదవ్ శిక్షణలో జాతీయస్థాయి ఖోఖో క్రీడలో జీ.వైష్ణవి ఎంపిక కా వడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.ఈనెల26 నుండి 30వరకు కేరళరాష్ట్రం తిరుచునాపల్లి శా తవాహన యూని వర్సిటీలో జరుగు ఖోఖోలో జా తీయ స్థాయిలో ఎంపిక కావడం పట్ల జిల్లా క్రీడా అధికారి సురేష్ ,స్పోర్ట్స్ క్లబ్ ప్రెసిడెంట్ ముత్యా ల రవీందర్,సిఐ సుబ్బారెడ్డి, పిఈటి దాసరి రమేష్ , పి.డి శంకరయ్య,పి.డి శ్రీనివాస్, సీనియర్ క్రీడా కారులుగాజుల రాజమల్లు,పారుపల్లి ఉమాపతి, కుమార్ కిషోర్, పారుపల్లి గుణపతి, ముస్తఫా, పి డి ప్రణయ్,ఏలేటి సంపత్,కుమార్,అజ్జు,లు అభి నందనలు తెలియజేశారు.

# అమిత్ షాను మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలి

### -సిఐటియు జిల్లానాయకుడు అశోక్



**సుల్తానాబాద్, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర మంత్రి అమిత్ షా బుధవారం పార్లమెంటు సభలో అవ మానిస్తూ కించపరచడం పై క్షమాపణ చెప్పాలని సిఐటి యు జిల్లా నాయకుడు కల్లేపల్లి అశోక్ డి మాండ్ చేశారు.శుక్రవారం సుల్తానా బాద్ మండల కేంద్రంలోని అంబే ద్కర్ విగ్రహానికి పాలతో అభిషే కం చేసి నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచిం చిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ని అవమా నించిన అమిత్ షా.క్షమాపణ చెప్పాలని, వ్యాఖ్య లు వెనక్కి తీసుకోవాలన్నారు. అంబేద్కర్ పై అ నుచిత వ్యాఖ్యలను వెనుకకు తీసుకోని ఎడల దే శవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆరెపల్లి సురేష్, మాతంగి రాజమ ల్లు, కలకూరి లక్ష్మణ్,చిలుముల నర్సింగ్ ,కొండ పాపయ్య, స్వామి,ఎల్లయ్య, శ్రీను కుమార్ తదిత రులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ డిఎం కార్యక్రమానికి ప్రయాణికుల నుంచి స్పందన



**మంథని టౌన్ డిసెంబర్ 20 (నినాదం న్యూస్ ) :** మంథని పట్టణంలోని ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన డయల్ యువర్ డిఎం కార్యక్రమానికి ప్రయా ణికుల నుండ ి స్పందనల భించింది. ప్రయాణికులు పలు సమస్యలు, వినతులను డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్ దృష్టికి తీసుకురాగా ఆయన వాటిని నమోదుచేసుకొని పరిష్కరిస్తామ న్నారు. ఇందులో దాదాపు 15 మంది ప్రయాణికులు ఫోన్ ద్వారా తమ యొక్క సూచనలు ,సలహాలు ఇవ్వగా అందులో ఒక ప్రయాణికుడు మంథని జమ్మికుంట నైట్ అవుట్ సర్వీసు పునరుద్ధరించమని అడగడంతో కొత్త బస్సులు వచ్చే అవకాశం ఉన్నందున బస్సులు వచ్చిన పిదప పై అధికారుల సూచన మేరకు పరిశీలిస్తామని తెలిపారు.మరొక ప్యాసింజర్ మంథని టు పలిమెల సర్వీసు ఆపరేటివ్ చేయమని కోరగా, మహదేవపూర్ నుండి ఇద్దరు ప్రయాణికులు కాలేశ్వరం టు వేములవాడ సర్వీసు ఆపరేట్ చేస్తే ప్రయాణికులు పెరిగే అవకాశం ఉందని సూచించారన్నారు. ఒక ప్రయాణికుడు పెద్దపెల్లి నుండి మంథని కి భాగ్యనగర్ ట్రైన్ లింకు ఉండేలా ఏదైనా ఒక సర్వీస్ చూడగలరని కోరగా ఇట్టి విషయాలన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత వరకు ప్రయాణికుల యొక్క కోరికలు నెరవేర్చే విధంగా ప్రయత్నిస్తామని డిపో మేనేజర్ వి .శ్రావణ్ కుమార్ తెలిపారు.

# యేసుక్రీస్తును అనుసరించి జీవించాలి

### -ఐఎంఐ సెక్రటరీ అంకరి కుమార్



**మంథని టౌన్ డిసెంబర్ 20 (నినాదం న్యూస్ ):** యేసుక్రీస్తు బోధనలను అంద రూ ఆచరించ దగినవని, ఆయనను అనుసరించి జీవిం చాలని ఇంటర్నేషనల్ మిష న్స్ ఇండియా ప్రధాన కార్య దర్శి అంకరి కుమార్ అన్నారు. శుక్రవారం మంథని మునిసి పాలిటీ పరిధిలోని శ్రీరామ్ నగర్ సీయోను ప్రార్ధన మందిరంలో క్రిస్మస్ కేక్ కట్ చేసి క్యారల్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్య గర్భంలో ఏసుక్రీస్తు జన్మించి తన పవిత్రతను చాటుకున్నాడని, నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే క్రీస్తు బోధనలు అందరూ ఆచరించ దగినవన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు, అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీయోను ప్రార్ధన మందిరం స్థానిక పాస్టర్ అజ్మీరా దయరాజు, పాస్టర్లు దూడ మహేష్, మంథని మార్క్, గద్దల రాజేష్, సంఘ పెద్దలు ఎం కే జోసెఫ్, మంథని ప్రసాద్,చింతకుంట్ల ప్రేమ్ కుమార్, అందె రమేష్, ఈర్ల సదానందం, రామగిరి కుమార్, కామని మల్లారెడ్డి, ఉప్పలపాటి జాన్, సౌళ్ళ స్వామి, కన్నూరి రాజేశం, సుమంత్ రాజ్ పాల్గొన్నారు.

# మహిళా సంఘాల పని తీరు మెరుగుపర్చాలి

- 3 నెలలో మహిళా సంఘాల గ్రేడింగ్ పెంచేందుకు చర్యలు
- ఎన్.పి.ఏ తగ్గించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు
- స్వశక్తి మహిళా సంఘాల బ్యాంకు లింకేజీ రుణాల లక్ష్యం చేరుకోవాలి
- స్వశక్తి మహిళా సంఘాల పై సంబంధిత అధికారులతో రివ్యూ సమావేశం
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** జిల్లాలో ఉన్న మహిళా సంఘాల పనితీరు మెరుగుపరిచేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వశక్తి మహిళా సంఘాల పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష మాట్లాడుతూ,పెద్దపల్లి జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి 9102 మహిళా సంఘాలకు సుమారు 478 కోట్ల రుణాల మంజూరు చేయడం లక్ష్యం కాగా,ఇప్పటి వరకు 3898 సంఘాలకు 322 కోట్ల 68 లక్షలు మంజూరు చేయడం జరిగిందని, నిర్దేశిత లక్ష్యంలో 67.51% రుణాలు మంజూరు చేసామని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న లక్ష్యంలో పెండింగ్ బ్యాంకు లింకేజీ రుణాలను మార్చి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.పెద్దపల్లి జిల్లాలో ఉన్న ఎన్.పి.ఏ లను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్.పి.ఏ లు అధికంగా ఉన్న సీ.సీ.లు ప్రత్యేక శ్రద్ధ వహించి నెల రోజులలో వాటిని తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాల గ్రేడింగ్ 3 నెలల కాలంలో పెంచేందుకు చర్యలు తీసుకోవాలని,గ్రేడింగ్ ఈ ఉన్న స్వశక్తి మహిళా సంఘాల పై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని బి,లేదా ఏ గ్రేడింగ్ వచ్చే విధంగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలోని మహిళా సంఘాలలో నూతనంగా మహిళలను జాయిన్ చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. స్త్రీ నిధి రుణాల రికవరీ పై అధికారులు దృష్టి సారించాలన్నారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద గ్రౌండ్ చేసిన యూనిట్లు లాభదాయకంగా నడిచేలా వారికి అవసరమైన సహాయ సహకారాలు అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, అడిషనల్ డి.ఆర్.డి.ఓ.రవికుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ పిఎసిఎస్ సేవలు అభినందనీయం



**సుల్తానాబాద్, డిసెంబర్ 20(నినాదం న్యూస్):** నాబార్డ్ ప్రతినిధుల బృందం,సిజిఎంబి ఉదయ్ కు మార్ లు సుల్తానాబాద్ ప్రాథమిక వ్యవసాయ స హ కార సంఘాన్ని శుక్రవారం సందర్శించి,సంఘ సేవలను అభినందించారు.ఈ సందర్భంగా ఆయ న మాట్లా డుతూ పిఎసిఎస్ పరిధిలోని రైతు లకు వివిధ రకాల రుణాలు ఇవ్వడమే కాకుండా,వివిధ రకాల వ్యాపా రాలు చేయడం హర్షించదగ్గ విష యమని పేర్కొన్నారు. సహకార సంఘానికి నాబా ర్డ్ వారిసహాయ సహకారాలుఎల్లవేళలాఅందిస్తా మన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షుడు శ్రీగిరి శ్రీనివాస్,నాబార్డ్ ఎం జి ఎం జయప్రకాష్, నా బార్డ్ డీడీఎం దిలీప్ కుమార్,కేడిసిసిబిసిఎఓ స త్యనారాయణరావు, జనరల్ మేనేజర్ రియాజ్, అసిస్టెంట్ రిజిస్టర్ వెంకటేశ్వర్లు,సూపర్వైజర్లు సా గిరెడ్డి, సీఈవో బి. సంతోష్,తోపాటు డైరెక్టర్లు సు రేష్ రెడ్డి,లచ్చయ్య సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంగ్ల ఉపాధ్యాయునికి ఉత్తమ ప్రశంసా పత్ర పురస్కారం



**సుల్తానాబాద్, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** ఆంగ్ల ఉపాధ్యాయునికి ఉత్తమ ప్రశంసాపత్ర పుర స్కార అవార్డు దక్కింది. పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీ రాంపూర్ మండలంలోని మంగపేట గ్రామానికి చెం దిన ఒల్లాల శ్రీనివాస్ సుల్తానాబాద్ మండలం లో ని సాంబయ్య పల్లి లోని మైనారిటీ గురుకుల పా ఠశాల, కళాశాలలో ఆంగ్ల ఉపాధ్యాయినిగా బోధి స్తున్న డాక్టర్ఒల్లాలశ్రీనివాస్ కుపాండిచ్చేరి రాష్ట్రం లోని పాండిచ్చేరి ఇన్సిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సె స్ పిమ్స్ వారు ప్రతిసంవత్సరం ప్రదానం చేసె డాక్ట ర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ఉత్తమ ఉపా ధ్యాయ పురస్కారం ప్రశంసాపత్రం 2024 సంవ త్సరానికి గాను పాండిచ్చేరి లో జరిగిన అంతర్జాతీ య సెమినార్ లో ప్రదానం చేసారు. ఒల్లాల శ్రీని వాస్ ఆంగ్లభాషను సులభంగా భోదిస్తూ విద్యార్థు ల్లో ఆంగ్లభాష నైపుణ్యాన్ని పెంపొదిస్తూ,విద్యార్థు లకు ఆంగ్లభాషాపట్ల ఆసక్తిని రేకిత్తిస్తున్నారు. గ తంలో శ్రీనివాస్ అనేక అంతర్జాతీయ జాతీయ పు రస్కారాలు పొందారు. అంతర్జాతీయ జాతీయ సెమినార్ల లో ఇరవైకి పైగా పరిశోధన పత్రసమర్ప ణాలు చేస్తూ ఆంగ్లభాషాలో అనేకా వర్కషాపుల ను నిర్వహిస్తూ రిసోర్స్ పర్సనుగా పనిచేస్తున్నా రు. ఈ సందర్భంగా శ్రీనివాసును మైనారిటీ గు రుకుల పాఠశాల సమన్వయకర్త ఆర్ ఎల్ సి సు రేష్ ,పాఠశాల ప్రిన్సిపాల్ మహేష్, ఉపాధ్యాయ బృందం అభినందించి శు భాకాంక్షలు తెలిపారు .

# ఆపదలో అండగా నిలిచిన సుల్తానాబాద్ జిజేసి బాల్య మిత్రుల ట్రస్ట్

- పేద యువతి వివాహానికి ఆర్థికసాయం,నూతన వస్త్రాలు అందజేత



**సుల్తానాబాద్, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** నిరుపేద యువతి వివాహానికి సుల్తానాబాద్ ప్రభు త్వ జూనియర్ కళాశాల బాల్యమిత్రుల ట్రస్ట్ ఆ ధ్వర్యంలో ఆర్థిక సహాయం, నూతన వస్త్రాలు అం దజేసి మానవత్వాన్ని నిరూపించుకున్నారు. పెద్ద పల్లి జిల్లాఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రా మానికి చెందిన నిరుపేద యువతి వైష్ణవి ఆర్థిక పరిస్థితి లేక రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితి, తల్లి కూలి పనిచేస్తూ జీవనం కొన సాగిస్తున్నారు. తండ్రిని కోల్పోయిన అమ్మాయి వివాహానికి ఆర్థిక సాయం అందించాలని సోషల్ మీడియా ద్వారా తెలుసు కున్న సుల్తానాబాద్ జిజేసి బాల్య మిత్రు ల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించాలని సంకల్పంతో వైష్ణవి వివాహంనకు హాజరై25వేలు, నూత న వస్త్రాలను వధూవరులకు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. గత కొన్ని సంవత్సరాల నుండి బాల్య మిత్రుల ట్రస్ట్ నిరుపేద కుటుంబాల చదువుల కు,పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం తో పాటు రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఎన్నో సేవా కార్యక్రమాలు ఈ బాల్య మిత్రుల ట్రస్ట్ అ ధ్యక్షులు రిటైర్డ్ డిసిపి ఉప్పు తిరుపతి,అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మారెడ్డి, రామ్మూర్తి ట్రెజరర్ సుధా కర్ ల సభ్యులు ద్వారా నిర్వహిస్తున్నారు, నిరుపే ద యువతి వివాహానికి ఆర్థిక సహాయంతో పాటు నూతన వస్త్రాలు అందించిన వారిలో బాలకిషన్ ప్రసాద్, రామస్వామి జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు

# అక్రమ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):.** ఈ సంవత్సరంలో జూన్ నెల నుంచి ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ నిషేధించిన గుట్కాలను అక్రమంగా విక్రయిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి గుట్కాలను సీజ్ చేసినట్లు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లావ్యాప్తంగా జూన్ నెల నుంచి ఇప్పటివరకు అక్రమంగా గుట్కాలు అమ్ముతున్న వారిపై 44 కేసులలో 59 మందిని అరెస్టు చేయడం జరిగిందని, రికవరీ చేసిన గుట్కా విలువ రూ . 38,38,152 లు ఉంటుందని తెలిపారు. అదేవిధంగా పిడిఎస్ బియ్యం, ఇసుక, గుట్కా, గంజాయి లాంటి వాటితో అక్రమ వ్యాపారాలు చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని, జిల్లాలో అక్రమ వ్యాపారాలను నిరోధించడానికి పోలీసు శాఖ పటిష్టంగా పని చేస్తున్నదన్నారు. సరిహద్దు వెంట చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పంపిణీ బియ్యమును అక్రమ వ్యాపారం చేయడం, ఇసుక అక్రమ రవాణా, గుట్కా వ్యాపారం, గంజాయి రవాణా వినియోగం, జూదం లాంటివి అలవాటుగా నేరాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అక్రమ రవాణాకు సహకరిస్తే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయన్నారు.

# గొర్ల మంద పై వీధి కుక్కల దాడి



**ధర్మారం డిసెంబర్ 20 (నినాదం న్యూస్) :** మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన బద్దం సుధాకర్ రెడ్డి గొర్ల మందలపై పట్టపగలు వీధి కుక్కల దాడి చేసిన సంఘటన చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం గొర్ల మందను యధావిధిగా మేతకు ఆరు బైటికి తీసుకు వెళ్లిన తర్వాత చిన్న 12 పిల్లలను ఒక గూటిలో ఉంచి వెళ్లారు, ఈ క్రమంలో పట్టపగలు ఎవరు లేని సమయంలో వీధి కుక్కలు దాడి చేసి విచక్షణ రహితంగా పిల్లలను కొరికి చంపివేశాయని, దాదాపు లక్ష 50 వేల వరకు నష్టం జరిగిందని బాధితుడు బద్దం సుధాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

# పోలీసుల అదుపులో ఆటో యూనియన్ నాయకులు

### -కేసు నమోదు చేసిన వీణవంక ఎస్సై



**జమ్మికుంట, డిసెంబర్ 20.(నినాదం న్యూస్):** వీణవంక మండల కేంద్రానికి చెందిన ఆటో కార్మికుల మద్దతుగా శుక్రవారం చలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న ఆటో యూనియన్ చెందిన ఆరుగురు సభ్యులను ఉదయం ఏడు గంటలకు ముందస్తుగా అరెస్టు చేసి, వారిపై సుమోటో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తోట తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. చల్లూరు గ్రామానికి చెందిన ఊటూరి కిరణ్, కోర్కల్ గ్రామం చెందిన ఈరవేణి శ్రీనివాస్ లు ఎలాంటి అనుమతులు లేకుండా మానేరు తీరం నుండి అక్రమంగా ఇసుక ట్రాక్టర్లు తరలిస్తుంటే , పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి , ఇరువురి పై కేసు నమోదు చేశారు. గురువారం రాత్రి అతివేగంగా కారును అరుణ్ కుమార్ అజాగ్రత్తగా నడుపుతూ,బైకును ఢీకొట్టడంతో పరమేశ్వర్ కు తీవ్ర గాయాలయ్యాయని, చుక్క స్వరూప దరఖాస్తు ఇవ్వగా, కేసు నమోదు చేయడం జరిగిందని వీణవంక ఎస్సై తోట తిరుపతి తెలిపారు.

# హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేయాలి



**చింతపల్లి ,డిసెంబర్ 20 ( నినాదం న్యూస్) :** హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అయ్యప్ప మాలదా రుడు గురుస్వామి ఇదుకుల భరత్ స్వామి అన్నారు. మండలంలోని వి. టి. నగర్.వాసి పోల లక్ష్మి అశోక్ దంపతుల గృహములో శుక్రవారం అయ్యప్ప పూజ, శరణు ఘోష కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రూపాయి ఖర్చు లేకుండా, పూలు ,పుష్పం, ఎలాంటి ఆర్భాటం , ఖర్చు లేకుండా ,ప్రతి ఇంట్లో స్వాములు అందరూ వచ్చి శరణు ఘోష చెప్పి వెళ్లిపోతారని, దీన్ని ఆయా గ్రామాల ప్రజలు, అయ్యప్ప భక్తులు వినియోగించు కోవాలని కోరారు. ఈ శరణు ఘోష కార్యక్రమంలో మల్లోజు .గణేష్, కోటి ,శివ ,శ్రీకాంత్ ,రాజేష్, పాలకూర్ల కృష్ణ, మౌనిక ,చింటూ, వినీత్, శేఖర్ స్వామి , కన్నె స్వాములు, వివిధ గ్రామాల స్వాములు. పాల్గొన్నారు.

# టీచర్స్‌కు మినిమం టైమ్ స్కేల్ ఉద్యోగ భద్రతను కల్పించాలి

- ప్రభుత్వం స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి
- ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు ఆరోగ్య బీమా ఐదు లక్షల సౌకర్యం కల్పించాలి
- పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్, డిసెంబర్ 20(నినాదం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ సంఘం ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో పాల్గొని తమ పూర్తి మద్దతును ప్రకటించిన పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ లను వెంటనే మినిమం టైమ్ స్కేల్ ఉద్యోగ భద్రతను కల్పించాలి సర్వీసులను క్రమబద్ధీకరించాలి ప్రతి నెల ఒకటవ తేదీన గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించేలా కృషి చేస్తానని అన్నారు. మహిళ లకు వేతనం వేతనంతో కూడిన 120 రోజుల ప్రసూతి సెలవులను వర్తింపచేయాలి ప్రమాదాల బారిన పడి ప్రణాళిక కోల్పోయిన సిఆర్టి లకు 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలి సిఆర్టి లకు పిఎఫ్ సౌకర్యాన్ని కల్పించాలి,61 సంవత్సరాలు నిండిన 20 లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ను అందించాలి కోరారు అందరికీ హెల్త్ కార్డు సౌకర్యాల్ని అందించేలా కృషి చేయాలని కోరారు. మహిళా లకు పిల్లల సంరక్షణ కోసం వేతనంతో కూడిన చైల్డ్ కేర్ లీవ్స్ ఇప్పిచేలా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమం అనంతరం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష అభియాన్ నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో పాల్గొని వారికి మద్దతు తెలిపారు.తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కై 11రోజు నిరవధిక సమ్మె చేస్తున్న తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులను కలిసి తన పూర్తి మద్దతును తెలిపిన ధర్నాలో పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు పాల్గొన్నారు.

# మార్చి నాటికి మున్సిపల్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- సుల్తానాబాద్ మున్సిపాలిటీ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**సుల్తానాబాద్, డిసెంబర్ 20 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మున్సిపల్ లో చేపట్టి న అభివృద్ధి పనులను మార్చి నాటి కి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సుల్తానాబాద్ మున్సిపాలిటీ పని తీరు పై సం బంధిత అధికారులతో నిర్వహించిన రివ్యూ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, మున్సిపాలిటీలో రోడ్ల పై చెత్త లేకుండా పా రిశుధ్య చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. పట్టణంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, రోడ్లపై చెత్త ప్లాస్టిక్ ఉం డ కుండా చూడాలని అన్నారు. సుల్తానాబాద్ ప ట్టణాలలోటి. యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద మంజూరై న రోడ్లు, డ్రైయిన్, ఇతర అభివృద్ధి పనులను మా ర్చి నాటికి పూర్తి చేయాలని ,రోడ్డు విస్తరణ మొద లగు అభివృద్ధి పనులకు ఆటంకంగాఉన్న విద్యు త్ స్తంభాలను, విద్యుత్ శాఖ అధికారులతో సమ న్వయం చేసుకుంటూ తొలగించాలని అధికారుల కు సూచించారు. ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ పూర్తి స్థాయిలో వసూలు చేయాలని ,మున్సిపాలిటీ ల లో పని చేసే సిబ్బందికి జీతాల చెల్లింపు ఆలస్యం కాకుండా చూడాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ పెం డింగ్ దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించా లని అన్నారు. సుల్తానాబాద్ లోని డివైడర్ లలో మొక్కల పెంపకానికి చర్యలు తీసుకోవాలని కలె క్టర్ తెలిపారు.సుల్తానాబాద్పట్టణానికి డంప్ యా ర్డ్ ఏర్పాటుకు అనుకూలమైన స్థలాన్ని తహసిల్దా ర్ తో ఎంపిక చేయాలని కలెక్టర్ అధికారులకు తె లిపారు.ఈ సమావేశంలో సుల్తానాబాద్ ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మేనేజర్ అలీము ద్దీన్,టిపిఓ తిరుపతమ్మ, రాజు,తదితరులు పాల్గొ న్నారు.

# గౌతమ్ నగర్ డివిజన్లో నీటి ఎద్దడిని నివారించాలని జలమండలి ఎండికి ఎమ్మెల్యే, కార్పొరేటర్ వినతి



**అల్వాల్, డిసెంబర్ 20 (నినాదం న్యూస్) :** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నెలకొన్న మంచినీటి ఎద్దడి నివారించాలని కోరుతూ ఖైరతాబాద్ జలమండలి ఎండి అశోక్ రెడ్డిని మల్కాజ్గిరి శాసనసభ్యులు మరి రాజశేఖర్ రెడ్డి, గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవులు శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్, జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్, న్యూ వెంకటేశ్వర నగర్, బిహారి బస్తి తదితర ప్రాంతాలలో మహేంద్ర హిల్స్ రిజర్వాయర్ నుండి 2 నీటిని రోజు విడిచి రోజు సరఫరా చేయాలని కోరారు. సానుకూలంగా స్పందిం చిన జలమండలి ఎండి అశోక్ రెడ్డి నీటి సరఫరా మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రామ్ యాదవ్ పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం సీఎం సహాయ నిధి

- లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన, చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జ్ పామేన భీమ్ భరత్





**చేవెళ్ల డిసెంబర్ 20 (నినాదంన్యూస్):** నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి అని చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ పేర్కొన్నారు. శుక్రవారం చేవెళ్ల నియోజకవర్గం లోని శంకర్ పల్లీ ,నవాబ్ పెట్, చేవెళ్ల, షాబాద్ మండలాల లబ్ధిదారులకు సీఎం సహాయక నిధి చెక్కులను ఆయన నివాసంలో పంపిణీ చేశారు.చేవెళ్ల, షాబాద్ మండలాలకు 4 లక్షల 4 వేల రూపాయలు, నవపేట్ 4 లక్షల 22 వేల 500 రూపాయలు, శంకర్పల్లి 5 లక్షల 22 రెండు వేల 500 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని,వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్విని యోగం చేసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గౌరవనీయులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారి ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకున్న వారికి లబ్ధిదారులకు చెక్కులు మంజూరయ్యాయని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమం,ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్యంకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ గారు,మండల అధ్యక్షులు జనార్దన్ రెడ్డి , మాణయ్య , మండలాల సీనియర్ నాయకులు , వర్కింగ్ ప్రెసిడెంట్ లు, యూత్ కాంగ్రెస్ నాయకులు పెంట రెడ్డి , ప్రసాద్ , బర్ల యాదయ్య , సుభాస్ , బుచ్చాన్న , బద్దం కృష్ణ రెడ్డి , వెంకట్ రెడ్డి , ప్రశాంత్ , ఇంద్ర రెడ్డి , శ్రీకాంత్ ముదిరాజ్ , సంజయ్ , నసీరుద్దీన్ , అశ్రజ్ , చేవెళ్ళ రాములు , సత్యనారాయణ , శేఖర్ ఆర్కతల , శ్రీనివాస్ రెడ్డి , నర్సింలు , గోపులరం సురేందర్ , చైర్మన్లు , ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,మాజీ సర్పంచ్ లు , మాజీ ఎంపీటీసీ లు , సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు......

# ముడిమ్యాలలో వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

- పీఏసీఎస్ చైర్మన్ గొనె ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ
- అయ్యప్ప నమస్మారణతో ప్రాంగాణమంతా భక్తిమయం





**చేవెళ్ల డిసెంబర్ 20 (నినాదం న్యూస్) :** ముడిమ్యాల గ్రామంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవమును అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో కన్నుల పండుగగా నిర్వహించారు. శు క్రవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలోని ముడుమాల గ్రామంలో ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడి పూజకి అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అయ్యప్పను భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములతో కలిసి పడి ముట్టించారు. మహా పడిపూజ కార్యక్రమానికి జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్, చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ పాల్గొని స్వామి వారి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. స్వామిని స్మరిస్తూ అయ్యప్ప భక్తులు భజన, కీర్తనలతో పాటలు పాడారు. స్వామి 18 మెట్లను పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి అయ్య ప్ప, గణపతి, కుమార స్వామి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేశారు.స్వామియే శరణం అయ్యప్ప శరణం.. శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో ముడిమ్యాల గ్రామం మారుమోగింది. అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. పూజ అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులు స్వీకరించారు. అనంతరం గురు స్వామి ఉమాశంకర్ మాట్లాడుతూ.. హరిహర సుతుడు అయ్యప్ప స్వామిని మండల కాలం పూజించటం ద్వారా సుఖసంతోషాలు కలుగుతాయని, శరణం అంటూ ఆశ్రయించిన వారిని వెన్నంటే ఉండి కాపాడే దైవం అయ్యప్ప స్వామి అని అన్నారు.సందర్భంగా గోనె ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామాలలో ప్రజలు ఆధ్యాత్మికతను అలవాటు చేసుకోవాలన్నారు. అయ్యప్ప స్వామి కరుణ కృప కటాక్షాలు గ్రామ ప్రజలపై ఉండాలని అయ్యప్ప స్వామిని ప్రార్థించానన్నారు. అనంతరం భక్తులకు గోనె ప్రతాప్ రెడ్డి దంపతులు అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అయ్యప్ప పడి పూజకి పెద్దఎత్తున స్వాములు, భక్తులు వచ్చి కార్యక్రమంలో పాలు పంచుకున్నందుకు వారికి గోనె ప్రతాపరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అయ్యప్ప స్వాములకు బిక్ష కార్యక్రమం,తాంబూలం ఇచ్చి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, డిసిసి మాజీ అధ్యక్షుడు పడాల వెంకటస్వామి, సర్దార్ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, చేవెళ్ల తాజా మాజీ సర్పంచ్ శైలజ ఆగి రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు సమత వెంకట్ రెడ్డి, మధుసూదన్ గుప్తా, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మానయ్య, నరేందర్, పిఎసిఎస్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, బిఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు వంగ శ్రీధర్ రెడ్డి, విగ్నేష్ గౌడ్, లొంక శ్రీనివాస్ గౌడ్, కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శేరి శ్రీనివాస్, జంగారెడ్డి, మహేందర్ ముదిరాజ్, ప్రశాంత్ గురు స్వాములు పాండు, మల్లేష్, రవి, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## పుష్ప-2కు ఆ రెండు సినిమాలే టార్గెట్

- ఇప్పటి వరకు రూ.1508 కోట్ల గ్రాస్ దాటిన పుష్ప-2



భారీ అంచనాల మధ్య విడుదలై ఎప్పటిలాగే సౌత్‌తోపాటు నార్త్ఇండియన్ ప్రేక్షకులను ఫిదా చేస్తున్నాడు పుష్పరాజ్. ఐకాన్ అల్లు అర్జున్ సీక్వెల్ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ డిసెంబర్ 5న వరల్డ్‌వైడ్‌గా థియేటర్లలోకి వచ్చి రికార్డు వసూళ్లతో ట్రెండింగ్ టాపిక్‌గా నిలుస్తోంది. తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదలై న పుష్ప 2 ది రూల్ ఓపెనింగ్ డేనే జవాన్, ఆర్‌ఆర్‌ఆర్ రికార్డును బద్దలు కొట్టిందని తెలిసిందే. తాజా కలెక్షన్ల రిపోర్ట్‌తో పుష్పరాజ్ మేనియా ఎలా ఉందో అర్థమవుతోంది. పుష్పరాజ్ ఏ మాత్రం తగ్గేదేలే అంటున్నారు. 15 రోజుల్లోనే రూ.1508 కోట్లు వసూళ్లు రాబట్టి అత్యధిక వేగంగా ఈ మార్క్ చేరుకున్న చిత్రంగా అరుదైన ఫీట్ నమోదు చేసింది. ఇప్పటివరకు ఆల్ టైమ్ హయ్యెస్ట్ గ్రాస్ ఇండియన్ మూవీస్ అమీర్ ఖాన్ దంగల్ (రూ.2070. 30 కోట్లు), బాహుబలి.. ది కంక్లూజన్ (రూ.1786.06 కోట్లు) పేర్లతో ఉన్న రికార్డ్‌ను పుష్ప 2 ది రూల్ అధిగమించడం ఖాయమని తాజా కలెక్షన్లు చెప్పకనే చెబుతున్నాయి. పుష్ప 2 మరికొన్ని రోజుల్లోనే ఈ ఫీట్ చేరుకుంటుందనడంలో ఎలాంటి సందేహం లేదంటున్నారు ట్రేడ్ విశ్లేషకులు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కించిన ఈ చిత్రం కన్నడ సోయగం రష్మిక మందన్నా మరోసారి శ్రీవల్లిగా ఇంప్రెస్ చేసింది. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషించారు.

## ఇవెంట్‌లో సందడి చేసిన అభిషేక్.. ఐశ్వర్య



బాలీవుడ్ స్టార్ సెలబ్రిటీ కపుల్స్‌లో టాప్‌లో ఉంటారు అభిషేక్ బచ్చన్-ఐశ్వర్యారాయ్. సిల్వర్ స్క్రీన్‌పై పలు సినిమాల్లో మెరిసిన ఈ ఇద్దరు లవ్ మ్యారేజ్ చేసుకున్నారని తెలిసిందే. వీరి కూతురు ఆరాధ్య. అయితే ఐష్-అభిషేక్ విడిపోతున్నారంటూ సోషల్ మీడియాలో కొన్నాళ్లుగా పుకార్లు షికారు చేస్తున్నాయని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇటీవల జరిగిన అనంత్ అంబానీ వెడ్డింగ్ ఈవెంట్‌కు ఐశ్వర్యారాయ్ తన కూతురుతో కలిసి సింగిల్‌గా హాజరవడంతో.. ఐష్ అత్తవారింట్లో మనస్పర్థలు రావడం కారణంగా తన భర్త అభిషేక్ బచ్చన్ ఇంటి నుంచి బయటకు వచ్చి విడిగా ఉంటోందంటూ వార్తలు హల్ చల్ చేశాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే అభిషేక్ బచ్చన్ ఓ ఇంట ర్వ్యూలో తన వెడ్డింగ్ రింగ్‌ను చూపిస్తూ.. క్షమించండి.. నేనిప్పటికీ పెళ్లి చేసుకునే ఉన్నా.. అంటూ రిప్లై ఇచ్చి విడాకుల రూమర్లకు చెక్ పెట్టేశాడు. అయితే ఆరాధ్య ముంబై ధీరూభాయ్ అంబానీ స్కూల్‌లో చదువుతుండగా.. తాజాగా ఈ స్కూల్ వార్షికోత్సవంలో బీటౌన్ సెలబ్రిటీలు సందడి చేశా రు. ఈ గ్యాంగ్‌లో అభిషేక్ బచ్చన్-ఐశ్వర్యారాయ్ కలిసి కనిపించారు. ఈ స్టార్ కపుల్ హాయిగా నవ్వుతూ కనిపించారు. అమితాబ్ బచ్చన్ కూడా ఈవెంట్‌లో సందడి చేశారు. మొత్తానికి ఐష్-అభి షేక్ కలిసి కనిపించి తమపై వస్తున్న పుకార్లకు ఫుల్‌స్టాప్ పెట్టేశారు. ఇద్దరి మధ్య ఎలాంటి విభేదా లు లేవని వైవాహిక జీవితాన్ని సాఫీగా కొనసాగిస్తున్నారని తాజా ఫొటోలు క్లారిటీ ఇచ్చేస్తున్నాయి.

## నటి పావని కరణంకు ట్రోలింగ్ సెగ



పుష్ప 2’ సినిమాలో అల్లు అర్జున్ పాత్ర స్వభావాన్ని మార్చి సినిమాలో బిగ్ ట్విస్ట్ తెప్పించిన నటి పావని కరణం. అజయ్ కూతురిగా పుష్పరాజ్ ని చిన్నాయన అంటూ పిలుస్తూ కావేరి పాత్రలో అలరించిన ఆమెకు ప్రస్తుతం ట్రోలింగ్ సెగ తగులుతుంది. సినిమాలో ఆమెపై చేయేస్తేనే ప్రాణాలు తీసిన పుష్పరాజ్ రియల్ లైఫ్‌లో అయితే రాలేదు కదా! ఇంతకీ ఏం జరిగిందంటే.. మంచి థియేటర్ యాక్టింగ్ బ్యాక్ గ్రౌండ్ ఉన్న పావనిని చూసి సుక్కు ఇంప్రెస్స్ అయ్యి ఆమెకు పుష్ప ఫ్రాంచైజీ లో చోటు కల్పించాడు. అంతకు ముందు ఆమె తిరువీర్ ‘పరేషాన్’ మూవీలో ఫిమేల్ లీడ్‌గా కనిపిచింది. ప్రస్తుతం కావేరిగా ఫేమస్ అయినా ‘సమోసా తింటవా శిరీషా’ ఐకానిక్ డైలాగ్ తో అందరికి పరిచయమే. అయితే ‘పుష్ప 2’తో గ్రాండ్ సక్సెస్ అందుకున్న ఆమె వరుస పోస్టులతో సుకుమార్‌కి, అల్లు అర్జున్‌కి కృతజ్ఞతలు చెప్పుకుంది. ఒకటి, రెండు పోస్ట్‌లు వరకు ఓపిక పట్టిన నెటిజన్లు ఆ పోస్టులు కాస్త 4, 5 కావడంతో చిరాకు పడుతున్నారు. దీంతో ఆమె పోస్టుల క్రింద ఇక ఆపేయ్ చిరాకు వేస్తుంది అని కామెంట్ చేస్తున్నారు. కావేరి పాత్రను పార్ట్ 1లోనే లేపేసి ఉంటే మాకు ఈ నస తప్పేది అంటూ కామెంట్ చేస్తున్నారు.

## సూపర్ స్టైలిష్‌గా సోహైల్‌ఖాన్



### ఎన్‌కెఆర్ 21లో పాత్ర ఏంటోమరీ..?

బింబిసార తర్వాత నందమూరి కల్యాణ్‌రామ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా ప్రాజెక్ట్21. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్నాడు. మేకర్స్ ఇప్పటికే 21 అనౌన్స్ మెంట్ పోస్టర్ లాంచ్ చేశారని తెలిసిందే. ఇందులో పిడికిలి బిగించి ఉన్న కల్యాణ్ రామ్ చేతిపై రక్తపు మరకలు చూడొచ్చు. ఈ మూవీలో బాలీవుడ్ యాక్టర్ సోహైల్‌ఖాన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. తాజాగా మేకర్స్ సోహైల్‌ఖాన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. లుక్ ఒకటి విడుదల చేశారు. ఈ చిత్రంతో సోహైల్ ఖాన్ టాలీవుడ్‌కు పరిచయమవుతున్నాడు. సూపర్ స్టైలిష్‌గా కనిపిస్తుండగా.. ఇంతకీ ఎలాంటి పాత్రలో కనిపిస్తాడనేది సస్పెన్స్ నెలకొంది. ఈ మూవీలో సయీ మంజ్రేకర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. విజయశాంతి ఐపీఎస్ ఆఫీసర్‌గా నటిస్తుండగా.. శ్రీకాంత్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్ బ్యానర్‌లో అశోక్ వర్ధన్ ముప్ప, సునిల్ బలుసు, ఎన్టీఆర్ ఆర్ట్స్‌తో కలిసి సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.అశోక క్రియేషన్స్ బ్యానర్‌లో వస్తోన్న రెండో సినిమా ఇది. ఈ చిత్రంలో క్లైమాక్స్ ఎపిసోడ్ కోసం మేకర్స్ ఏకంగా రూ.8 కోట్లు ఖర్చు పెట్టారని ఇన్‌సైడ్ టాక్. బ్రహ్మ కడలి టీం వేసిన సెట్ డిజైన్‌లో ఫైట్ మాస్టర్ రామకృష్ణ నేతృత్వంలో కల్యాణ్ రామ్‌తోపాటు సుమారు 1000 మంది ఆర్టిస్టులపై వచ్చే ఈ క్లైమాక్స్ ఎపిసోడ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సాగనుందట.

## ప్రైవేసీ ఇవ్వండి : విజయ్‌దేవరకొండ



రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ గురించి ఎప్పుడు ఎదో ఒక వార్త ట్రెండ్ అవుతూనే ఉంటుంది. ప్రస్తుతం విజయ్ డేటింగ్ లైఫ్ గురించి అనేక వార్తలు ప్రచారమవుతున్న నేపథ్యంలో ఆయన మరోసారి క్లారిటీ ఇచ్చాడు. తన పర్సనల్ విషయాలు గురించి వెల్లడించేందుకు సరైన టైమ్ చూసుకొనే వాస్తవాలు మాట్లాడుతా అన్నారు. ఇంకా ఏం చెప్పారంటే.. రీసెంట్‌గా జరిగిన ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ... “నేను ప్రజల ముందున్న వ్యక్తినే. నాకు సంబంధించిన విషయాలు అందరికి తెలుసుకోవాలనే ఆసక్తి సహజమే. కానీ, నా జీవితంలో ఓ ప్రత్యేక సమయం వచ్చినప్పుడు మాత్రమే వాటిని పంచుకుంటాను పబ్లిక్ ఫిగర్‌గా ఉండటం వల్ల చాలా వార్తలు వస్తాయి. వాటిని నేను సాధారణంగానే స్వీకరిస్తాను. అవి నా దృష్టిలో కేవలం వార్తలుగానే ఉంటాయి. అపారమైన ప్రేమ ఉంటే, దాని వెంట బాధ కూడా తప్పదు. ప్రేమించడం అంటే బాధను కూడా పంచుకోవడం. తగిన సందర్భంలో, సరైన కారణంతోనే విషయాలను పంచుకుంటా” అని ఆయన క్లారిటీ ఇచ్చేశాడు. ప్రస్తుతం విజయ్.. డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి, రవి కిరణ్ కోలా, రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో ఓ మూడు సినిమాలు చేయనున్నాడు. ఇక 14 కథ విషయానికొస్తే.. రాయలసీమ నేపథ్యంలో సాగే పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కనుంది. ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన కాన్సెప్ట్ పోస్టర్ ఆసక్తి కలిగిస్తోంది. బీటలు వారిన పంట పొలాల్లో రాతిపై చెక్కిన వీరుడి విగ్రహం ఉంది. దాని మీద ‘ది లెజెండ్ ఆఫ్ ది కర్స్డ్ ల్యాండ్’ అని రాసి ఉంది. ఆయన జీవిత కాలం 1854 నుంచి 1878గా పేర్కొన్నారు. 19వ సెంచరీ నేపథ్యంతో 1854 నుంచి 1978 మధ్య కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా ఈ సినిమాను రూపొందిస్తున్నారు.

## ‘ముఫాసా’ ది లయన్ కింగ్’ సరికొత్త రికార్డు



సోషల్ మీడియా ట్రెండ్స్‌లో మహేష్ బాబు ఫ్యాన్స్ అందరి హీరోల అభిమానుల కంటే ముందుంటారు. అలాగే టికెట్స్ బుకింగ్స్, కలెక్షన్స్ విషయంలోను కొత్త హిస్టరీలను ఎప్పటికప్పుడు కొత్తగా సృష్టిస్తూనే ఉంటారు. ప్రస్తుతం మహేష్ సినిమా ఏది రిలీజ్ లేకపోయినప్పటికీ బాబు ఫ్యాన్స్ సరికొత్త రికార్డ్ సృష్టించారు. ఇంతకీ ఏం జరిగిందంటే.. ప్రముఖ హాలీవుడ్ నిర్మాణసంస్థ డిస్నీ తెరకెక్కించిన ‘ముఫాసా’ ది లయన్ కింగ్’ నేడు ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ అయ్యింది. ఇంగ్లీష్ వెర్షన్ కి ఆరోన్ స్టోన్, కెల్విన్ హ్యారిసన్ జూనియర్ తదితరులువాయిస్ అందించగా హిందీలో షారుఖ్ ఖాన్ తన గాత్రాన్ని అందించారు. ఇక తెలు గులో మహేష్ బాబు, సత్యదేవ్, బ్రహ్మానందం, అలీ తదితరులు వాయిస్ అందించిన విషయం తెలిసిందే. అయితే హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సుదర్శన్ థియేటర్ లో ఈ మూవీ ఉదయం 8 గంటల షో హౌస్ ఫుల్ అయ్యింది. అయితే ఈ సినిమాకి ఇండియాలోని అన్ని థియేటర్ల కన్న ముందే ఫుల్ కావడం విశేషం. ఇది కంప్లీట్‌గా మహేష్ బాబు ఫ్యాన్స్ డామినేషన్. కేవలం వాయిస్‌కే కటౌట్లు పెట్టి, హౌస్ ఫుల్స్‌తో రికార్డులు నెలకొల్ప తున్న మ్యాడ్‌నెస్ ఆయన అభిమాను లకు మాత్రమే సొంతం. మరోవైపు మహేష్, రాజమౌళి సినిమా జనవరి ద్వితీయార్థంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి షూటింగ్ మొదలుపెడతారు. ఇప్పటికే ఏర్పాటు జరుగుతున్నాయి. అయితే రాజమౌళి స్క్రిప్ట్ విషయంలో ఇంకాస్త సమయం తీసుకోబోతున్నా రని, ఏప్రిల్ వరకూ షూటింగ్ మొదలు కాదని అనుకున్నారు. అయితే జనవరిలోనే ఈ సినిమా ప్రారంభానికి శ్రీకారం చుట్టడం అభిమానులకు కాస్త ఆశ్చర్యంగా ఉంది.